ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
7-6-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 127 పేజీలు : 10+4 వెల : 6.50

తెలంగాణలో టిడిపికి పూర్వవైభవం: చంద్రబాబు
రేషన్ డీలర్ల సమ్మె విరమణ 7లో

# ధరణి లేకుంటే ఆగమే

## రైతుబంధు, రైతు బీమా పథకాలు రావు

ఏ ఒక్క నాయకుడు రైతు గురించి ఆలోచించడం లేదు

రైతు భూమిని బదలాయించే హక్కు సిఎంకు కూడా లేదు

ఆగస్టు నాటికి 'పాలమూరు' నీళ్లందిస్తాం..

నాగర్‌కర్నూల్ బహిరంగ సభలో సిఎం కెసిఆర్

అట్టహాసంగా నూతన కలెక్టరేట్, ఎస్పీ, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

పాల్గొన్న మంత్రులు మహమూద్ అలీ, నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్



మంగళవారం నాగర్‌కర్నూల్‌లో జరిగిన సభలో నాగలితో సిఎం కెసిఆర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్6, ప్రభాతవార్త:** ఇటీవల జడ్చర్ల లో జరిగిన కాంగ్రెస్ సభలో ఓ నేత మాట్లాడుతూ ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలిపేస్తాం అంటున్నారని ధరణి లేకపోతే మళ్లీ అన్నదాతలు ఆగం అయితారని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం లో నూతన కలెక్టరేట్ కార్యాలయం, ఎస్పీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభం అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. నేడు రైతు భూమిని బదలాయింపు చేసే హక్కు కేవలం ఒక్క రైతుకు మాత్రమే ఇచ్చామని, ఏ అధికారికి ఆఖరుకు సీఎంకు కూడా ఆ అధికారం లేదన్నారు. రైతుబంధు, రైతుబీమాతో సహా, ధాన్యం కొనుగోలు డబ్బులు కూడా ఎలాంటి మధ్యవర్తి లేకుండా రైతుల ఖాతాల్లో పడుతున్నాయంటే ధరణి వల్లే అన్నారు. ధరణి తీసేస్తే మళ్లీ పాత పద్ధతిలో తిప్పలు తప్పవన్నారు. రోజుల తరబడి కార్యాలయాల వద్ద పడిగాపులు కాస్తూ, లంచాలు ముట్టచెబుతూ నానా అవస్థలు పడే రోజులు మళ్లీ తెచ్చుకుందామా..ధరణితో దర్జాగా ఉందామా అని ప్రశ్నించారు. నాడు వీఆర్ఏ వ్యవస్థ నుంచి గిర్దావర్ వరకు మామూళ్లు అందజేసి రోజులు తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగినా పనులు కాకపోయేదన్నారు. ధరణిని బంగాళాఖాతంలో పడేయం కాదు..కాంగ్రెస్ నేతలను బంగాళాఖాతంలో పడేయాలని ప్రజలకు పిలుపుని చ్చారు. వలసలతో అల్లాడిన పాలమూరు నేడు ≫2



మంగళవారం పరామరిబోలో రాష్ట్రపతి ముర్ముకు సురినామ్ అత్యున్నత పురస్కారం అందజేస్తున్న అధ్యక్షుడు చంద్రికాపెర్సాద్

# సురినామ్ అత్యున్నత పురస్కారం అందుకున్న ముర్ము

'గ్రాండ్ ఆర్డర్ ఆఫ్ ది చైన్ ఆఫ్ ది ఎల్లో స్టార్'ను రాష్ట్రపతి ద్రౌపదికి ప్రదానం చేసిన సురినామ్ అధ్యక్షుడు చంద్రికాపెర్సాద్

**పరామరిబో,జూన్ 6:** మూడురోజులపర్యటనకుగాను సూరినామ్ దేశంలో ఉన్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆదేశ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించారు. ఆదేశ అత్యుతన్న పురస్కారం 'గ్రాండ్ ఆర్డర్ ఆఫ్‌ది చెయిన్‌ఆఫ్‌ది ఎల్లో స్టార్' పురస్కాంర ప్రకటించారు. రాష్టపతి ముర్ము ఈ అవార్డు తనకు లభించడం తనకు లభించిన గొప్ప గౌరవమని, సురినేమ్ ప్రజలకు తన కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం కేవలం నాకు మాత్రమే కాదని భారత్‌లోని 140 కోట్ల ప్రజలకు లభించిన గౌరవమని ఆమె అన్నారు. భారతీయ సునినామీలకు ఈ అవార్డును అంకితంచేస్తున్నట్లు తెలిపారు. రెండుదేశాలమధ్య ఉన్నతస్థాయి సంబంధాలు నెలకొల్పేందుకు ఈవర్గం పౌరులు విశేష కృషి చేసారన్నారు. సురినేమ్ దేశానికి భారత్ ఓవర్సీస్ సిటిజెన్‌షిప్ ఆఫ్ ఇండియా అర్హత ≫2



# తెలంగాణలో నియంత పాలన

## మోడీ నాయకత్వంలో బలమైన ఆర్థికశక్తిగా భారత్

కేంద్రం రైతులకు యేటా రూ.18250 సాయం

ఆమనగల్లులో బిజెపి కార్యాలయం ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**ఆమనగల్లు, జూన్ 6, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో భారతదేశం బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగిందని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గంగపురం కిషన్‌రెడ్డి అన్నారు. 9ఏళ్ళ మోడీ పాలనలో ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు, సంస్కరణల మార్పులు, కఠిన నిర్ణయాలతో దేశాభివృద్ధికి తోడ్పాటునందించారని ఆయన కొనియాడారు. ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్, రామజన్మభూమి స్థల వివాదం వంటి వాటికి శాశ్వత పరిష్కారం చూపినట్లు ఆయన వివరించారు. దశాబ్దాల కాలంగా వేదిస్తున్న అనేక సమస్యలకు పరిష్కారం చూపిన ఘనత మోడీకి దక్కుతుందన్నారు. జాతీయ ఓబీసీ కమీషన్ మాజీ సభ్యుడు, బీజేపీ సీనియర్ నేత తల్లోజు ఆచారితో కలిసి ఆమనగల్లు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన బీజేపీ కార్యాలయాన్ని మంత్రి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడారు. మోడీ పారదర్శక పాలన, విజన్ 2047 నినాదంతో దేశం అభివృద్ధి వేగంగా పురోగమిస్తోందన్నారు. మోడీ పాలనకు ఆకర్షితులవుతున్న అనేక దేశాలు భారతదేశంకు బాసటగా నిలుస్తున్నాయని కొని యాడారు. దేశంలో ఉగ్రవాద చర్యలు కట్టడికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతిని చ్చిందని దేశ ప్రజల భద్రతకు కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని, అన్ని ప్రాంతాల ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారన్నారు. పాకిస్తాన్ దేశంకు ప్రపంచ దేశాల నుండి ఆర్థిక వనరులు రాకుండా చేసి దాయాది దేశాన్ని ఏకాకిగా మార్చినట్లు ఆయన వివరించారు. దేశాభివృద్ధి కోసం రహదారులు ఎంతో దోహదపడుతాయని మోడీ నాయకత్వంలో దేశంలో వేల కిలో మీటర్ల గ్రామీణ, జాతీయ రహదారులు అభివృద్ధి చెందాయన్నారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తుందని ఏటా ఎకరాకు 6వేల నగదుతోపాటు డీఏపి, యూరియా ఎరువులను రూ. 12250 సబ్సిడీ అందిస్తుందని, మొత్తంగా రైతుకు కేంద్రం ద్వారా ఏటా రూ.18250 లబ్ది చేకూరుతుందని కిషన్‌రెడ్డి తెలిపారు. ఇంటింటికి శుద్ధి జలాలను కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరగడంలేదని మంత్రి ఆరోపించారు. ≫2



**ఒడిశా రైలు దుర్ఘటన:**

# రంగంలోకి సిబిఐ

**భువనేశ్వర్, జూన్ 6:** యావత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిన ఒడిశా రైలు దుర్ఘటనపై కేంద్ర దర్యాప్తు సంస్థ విచారణ మొదలు పెట్టింది. మంగళవారం ఉదయం 10 మంది సిబిఐ అధికారుల బృందం బాలాసోర్‌లోని ప్రమాదస్థలికి చేరుకుంది. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి ఘటనకు గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించింది. రాష్ట్ర పోలీసులు సేకరించిన సాక్ష్యాలు, వాంగ్మూలాలను సిబిఐ పరిశీలించింది. రైలు దుర్ఘటనపై ఒడిశా పోలీసులు ఇప్పటికే కేసునమోదు చేశారు. నిర్లక్ష్యంతో ప్రాణాలకు హాని కలిగించడం, మరణాలకు కారణమవ్వడం వంటి అభియోగాలతో ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. కాగా ఈ ఘటనలో కుట్ర కోణం ఉందన్న ≫2

# పరిశ్రమల రంగంలో పరిగెడుతున్న తెలంగాణ

రూ.150 కోట్ల టాయ్ పార్కుకు మంత్రి కెటిఆర్ శంకుస్థాపన



మంగళవారరం చౌటుప్పల్ దండు మల్కాపురం ఇండస్ట్రియల్ పార్కులో తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలిస్తున్న మంత్రి కెటిఆర్

**చౌటుప్పల్, జూన్ 6 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో భారత దేశం గర్వపడే విధంగా పరిశ్రమల రంగం పరుగెడుతుందని రాష్ట్ర ఐటి, మున్సిపల్ అడ్మినిస్ట్రేటీవ్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పారిశ్రామిక ప్రగతి ఉత్సవ కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్కులో రూ. 150 కోట్లతో 106 ఎకరాల్లో నిర్మించే టాయ్ పార్కుకు ఆయన శంఖుస్థాపన చేశారు. అనంతరం స్కిల్ డెవలప్మఎంట్ సెంటర్, కామన్ ఫెసిలిటీ సెంటర్, ఇండస్ట్రీయల్ ఏరియా లోకల్ అథార్టీ సెంటర్లకు, 51 నూతన పరిశ్రమలకు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. పారిశ్రామిక వాడలో రూపొందించిన ఉత్పత్తుల ఎగ్జిబిసన్ స్టాల్స్‌ను మంత్రి కేటిఆర్ తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకుంటున్న ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సిఎం కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం 10వ సంవత్సవంలో అడుగు పెడుతున్న తరుణంలో పరిశ్రమలు, విద్యా, వైద్యం, తాగునీరు, సాగునీరు, పర్యావరణం, పచ్చదనం, ≫2

# నైరుతి మరింత జాప్యం

15 తర్వాతే తెలంగాణలోకి రుతుపవనాలు

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** దేశంలోకి నైరుతి రుతుపవనాల రాక మరింత జాప్యం కానుంది. వాతావరణ మార్పుల కారణంగా జూన్ మొదటి వారం అయినా రుతుపవనాలు ఇంత వరకూ కేరళను తాక లేదు. అండమాన్ సమీపంలోనే సముద్రంపై నిలకడగా నిలిచిపోయాయి. అండమాన్ నికోబార్ దీవులను దాటి ప్రస్తుతం బంగాళాఖాతంలో కొంత మేర ముందుకు వచ్చిన నైరుతి రుతుపవాలు అక్కడే ఆగిపోయాయి. అరేబియా సముద్రంలో లక్షల దీవులను తాకిన అవి ముందుకు జరగడం లేదు. గత సంవత్సరం జూన్ 1వ తేదీన కేరళను తాకి వర్షాలు మొదలైనా ఈ ఏడాది ఆ తేదీకి కనీసం శ్రీలంకను కూడా దాటలేదని చెబుతుననఖనరు. ఎల్‌నినో ప్రభావం కారణంగా నైరుతి రుతుపవనాల రాక ఆలస్యం అవుతోందని భారత వాతావరణ శాఖ స్పష్టం చేసింది. మరో మూడు రోజుల తర్వాతే కేరళ తీరాన్ని నైరుతి రుతుపవనాలు తాకే అవకాశం ఉందని అంచనా వేసింది. దీంతో తెలంగాణలోకి ఈ నెల 15వ తేదీ తర్వాతే నైరుతి పలుకరించనుందని, అప్పటి వరకూ వర్షాలుపడే అవకాశాలు కన్పించడంలేదని వాతావరణ శాఖవెల్లడించింది.కాగా రుతుపవనాల ≫2



మంగళవారం హైదరాబాద్ ఎగ్జిబిషన్‌గ్రౌండ్‌లో చేపప్రసాదం ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి తలసాని

# 9,10న చేపప్రసాదం

ఏర్పాట్లను సమీక్షించిన మంత్రి తలసాని

**హైదరాబాద్, జూన్ 6,ప్రభాతవార్త:** మృగశిర కార్తె సందర్భంగా ఈనెల 9,10తేదీల్లో నాంపల్లి ఎగ్జిబిషన్‌గ్రౌండ్‌లో బత్తిన సోదరులు ఆస్తమా రోగులకు ఉచిత చేప ప్రసాదం పం పిణీ చేయడం జరుగుతుందని పశుసంవర్థక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. మంగళ వారం నాంపల్లి ఎగ్జిబిషన్‌గ్రౌండ్స్‌లో చేపప్రసా దం పంపిణీ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారు లతో సమీక్షించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుంచి ఆస్తమా రోగులు చేప ప్రసాదం తీసుకునేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివస్తారని తదనుగుణంగా ఆయా శాఖల ఏర్పాట్లు చేయాలన్నారు. కరోనా మూలంగా 3సంవత్సరాలు చేప ప్రసాదం పంపిణీ చేయలేదు కనుక వివిధ రాష్ట్రాలతో పాటు ఏపీ, తమిళనాడు, మహారాష్ట్ర,మధ్య ప్రదేశ్,కర్ణాటక,ఒడిశా,ఢిల్లీ తదితర ప్రాంతాల నుంచి ఎక్కువ సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉందని తెలిపారు.బుధవారం నాటికి చాలామంది ఎగ్జిబిషన్‌గ్రౌండ్‌కు చేరుకునే అవకాశం ఉందని ,వారికి ఫుడ్,వాటర్ పంపిణీకి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. చేప మందు కోసం 2లక్షల చేపపిల్లలను రెడీగా ఉంచినట్లు తెలిపారు. అవసరమైతే మరిన్ని చేపపిల్లలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. దివ్యాంగులకు ,వృద్దులకు ,మహిళలకు ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిహెచ్‌ఎంసి,వాటర్‌వర్క్ ,హెల్త్, రెవెన్యూ, మత్స్య,విద్యుత్ తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

'విత్తన సంస్థ ఇచ్చిన జీలుగ విత్తనాలు నకిలీ కాదు' 3లో

# దొరికిన 'కాపీ దొంగలు'

జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో స్మార్ట్ ఫోన్ ద్వారా మాస్ కాపీయింగ్

చెవిలో ఇయర్ ఫోన్‌లు అమర్చుకుని వాట్సాప్ ద్వారా సమాధానాలు

**చివరి నిమిషంలో పట్టుబడ్డ నలుగురు కుర్రాళ్లు**



**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరో కీలకమైన పరీక్షలో మాస్ కాపీయింగ్ జరిగిన ఉదంతమిది. ఇప్పటికే పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి)లో విద్యుత్ విభాగం ఈడీ రమేష్ తనకు అనుచరులుగా వున్న కొందరు యువకుల చేత డిఎఓ, ఏఈఈ, ఎఓ పరీక్షలకు ఇదే తరహాలో మాస్ కాపీయింగ్ చేయించిన ఉదం తం ఇంకా మరువక ముందే ఆదివారం నాడు (ఈ నెల 4వ తేదీ) ఇంజనీరింగ్ విద్యలో దేశ వ్యాప్తంగా ప్రవేశాలు పొందేందుకు వున్న జాయింట్ ఎంట్రన్స్, ఎగ్జామినేషన్స్ (జేఈఈ) అడ్వాన్స్‌డ్‌లో నలుగురు కుర్రాళ్లు స్మార్ట్ ఫోన్ వాడి బ్లూ ట్రూత్ సహాయంతో కాపీయింగ్ చేశారు. ఇందులో చదువులో, తెలివిలో చురుకైన కడప జిల్లాకు చెందిన చింతపల్లి చైతన్య కృష్ణ మిగతా ముగ్గురు కుర్రాళ్లకు సహాయం చేయడం విశేషం. అయితే వీరి పథకం చివరి నిమిషంలో బెడిసికొట్టి అందరు దొరికిపోయారు. హైదరాబాద్‌తో పాటు శివార్లలోని రాచకొండ పరిధిలో వెలుగు చూసిన ఈ ఘటన వివరాలు ఇలావున్నాయి. మాదాపూర్‌లోని ఓ కార్పొరేట్ కాలేజి హాస్టల్‌లో వుంటూ చదువుకుంటున్న నలుగురు విద్యార్థులు ఎల్‌బి నగర్, మల్లాపూర్, మౌలాలి, సికింద్రాబాద్ కేంద్రాలలో ఈ నెల నాలుగవ తేదీన జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష రాశారు. అయితే పరీక్షకు ముందే నలుగురు కుర్రాళ్లు తెలివిగా వ్యవహరించారు. పరీక్షా కేంద్రం నిర్వాహకులకు తెలి యకుండా స్మార్ట్ ఫోన్‌లను తమ వెంట తీసుకుపోయారు. ఇదే సమయంలో ఎవరికి అనుమానం రాకుండా చెవిలో బ్లూ ట్రూత్‌కు సంబంధించిన ఇయర్ ఫోన్‌లు పెట్టుకున్నారు. ఇదే సమయంలో నలుగురు కలిసి ఒక వాట్సాప్ గ్రూప్ తయారు చేసుకున్నారు. అనంతరం నలుగురు కలిసి తమ తమ పరీక్ష కేంద్రాలకు వెళ్లారు. ఈనలుగురిలో సికింద్రాబాద్ మోండా మార్కెట్ లోని ఎన్‌విఐటి కేంద్రంలో పరీక్ష రాసిన చింతపల్లి చైతన్య కృష్ణ అందరికంటే తెలివైన వాడు కావడం గమనార్హం. మిగతా ముగ్గురు యావరేజ్ విద్యార్థులుగా తేలింది. ఇక పరీక్ష మొదలుకాగానే మోండా మార్కెట్ కేంద్రంలో పరీక్ష రాసిన చింతపల్లి చైతన్య కృష్ణ గణితం, రసాయన శాస్త్రం అంశాలలో వచ్చిన ప్రశ్నలకు ≫2

## వారం - వర్జ్యం

**7-6-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తె రోహిణి
చవితి రా.01-18; ఉత్తరాషాఢ రా.12-30
వర్జ్యం ఉ.09-31 ల 11-00
తిరిగి వర్జ్యం తె.04-13 ల
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. సమస్యలు తీరి ప్రశాంతత లభిస్తుంది.

**వృషభం:** రుణాలు తీరుస్తారు. ముఖ్యమైన పనులు పూర్తవుతాయి.

**మిథునం:** వృత్తి రంగాల్లో వున్నవారికి సామాన్య ధన లాభం.

**కర్కాటకం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉద్యోగులకు ఉన్నతాధికారం లభిస్తుంది.

**సింహం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**కన్య:** అనుకున్న పనులు పూర్తి చేస్తారు. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**తుల:** ప్రయాణం లాభిస్తుంది. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం లభిస్తుంది. ఉద్యోగులకు బాగుంటుంది.

**ధనస్సు:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**మకరం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి. ధన యోగం.

**కుంభం:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. ధార్మిక చింతన అలవడుతుంది.

**మీనం:** విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



# రెండ్రోజులు ఘటనా స్థలిలోనే..

### దగ్గరుండి పనులను పర్యవేక్షించిన రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్

**భువనేశ్వర్, జూన్6:** ఒడిశాలోనే బహనాగా వద్ద రైలు ప్రమాదం శుక్రవారం రాత్రి జరుగగా శనివారం ఉదయమే ఘటనాస్థలికి చేరుకున్న రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఆదివారం రాత్రి రైళ్లు పునరుద్ధరించే వరకు అక్కడి నుంచి కదల్లేదు. ప్రమాదం తర్వాత ప్రతి పనినీ ఆయన దగ్గరుండి పర్యవేక్షిస్తూ, అధికారులకు సూచనలు ఇస్తూనే ఉన్నారు. ప్రమాదం తర్వాత 51 గంటల్లో రైలు మళ్లీ పట్టాలపై పరుగులు తీసేవరకు అక్కడే గడిపారు. దెబ్బతిన్న బోగీల తొలగింపు, ట్రాక్‌ల పునరుద్ధరణ, చిన్నాభిన్నమైన ఎలక్ట్రిక్ సిగ్నల్ వ్యవస్థకు మరమ్మతులన్ని ఆయన దగ్గరుండి పర్యవేక్షించారు. రెండురోజులపాటు కునుకైనా తీయకుండా కేంద్ర మంత్రినన్న హోదా పక్కనపెట్టి కార్మికుల్లో ఒకడిలా కలిసిపోయారు. ఘటనాస్థలానికి వచ్చిన ప్రధాని మోడీ, ఒడిశా, పశ్చిమబెంగాల్ సిఎంలు నవీన్‌పట్నాయక్, మమతాబెనర్జీలకు ప్రమాదం గురించి మంత్రి వైష్ణవ్ వివరించారు. సిఎం మమతా ఆయన ముందే విమర్శలు చేసినా నిగ్రహాన్ని కోల్పోలేదు. సహచర కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆయనకు తోడుగా నిలిచారు. బాలేశ్వర్, భద్రక్ ఆసుపత్రుల్లో చేరిన క్షతగాత్రుల వద్దకు వెళ్లి ధైర్యం చెప్పారు. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ వైష్ణవ్ స్వస్థలం. సివిల్స్‌లో టాపర్‌గా నిలిచి ఒడిశా కేడర్ ఐఎఎస్ అధికారిగా కొన్నాళ్లు పనిచేశారు. కేంద్రంలోనూ కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఒడిశా సిఎం నవీన్ సహకారంతో రాష్ట్రం నుంచి బిజెపి అభ్యర్థిగా రాజ్యసభకు ఎన్నికై మోడీ కేబినెట్‌లో రైల్వే మంత్రిగా బాధ్యతలు చూస్తున్నారు.

# తెలంగాణలో నియంత పాలన

పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ నియంత పాలన సాగిస్తున్నారని, ప్రజాస్వామ్యానికి భిన్నంగా రాష్ట్రంలో పాలన కొనసాగుతోందని, కల్వకుంట్ల కుటుంబం తప్ప రాష్ట్రంలో ఏఒక్క వర్గానికి చెందిన ప్రజలు బాగుపడినట్లు లేదని ఘాటుగా విమర్శించారు. రానున్న రోజులలో తెలంగాణ ప్రజలు కుటుంబ, అవినీతి, దుర్మార్గపు దోపిడి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ నుండి నాగర్‌కర్నూల్ జిల్లా హాజీపూర్ వరకు హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిని నాలుగు వరుసల రహదారిగా విస్తరించేందుకు రూ. 1750 కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు. కల్వకుర్తి నుండి నంద్యాల వరకు జాతీయ రహదారిని నిర్మిస్తున్నామని, సోమశిల కృష్ణానదిపై నిర్మించే బ్రిడ్జిని ఒక వేయి కోట్లతో పర్యాటక రంగానికి తలమానికంగా నిలిచేలా అత్యాధునికంగా నిర్మించబోతున్నట్లు ఆయన వెళ్ళడించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బొక్క నర్సింహ్మారెడ్డి, అందెల శ్రీరాములుయాదవ్, కండె హరిప్రసాద్, కాసుల వెంకటేశ్, రాంపాల్‌నాయక్, భీమనపల్లి దుర్గయ్య, గోరటి నర్సింహ్మా, చెక్కాల లక్ష్మణ్, శ్రీకాంత్‌సింగ్, మేడిశెట్టి శ్రీధర్, కండెసాయి తదితరులు ఉన్నారు.

# పరిగెడుతున్న తెలంగాణ

సంక్షేమాభివృద్ధి రంగాల్లో తెలంగాణ రాష్ట్రం భారత దేశంలోనే అగ్ర భాగాన నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర సమ్మిళిత, సమీకృత, సమతుల్యత అభివృద్ధి జరగుతుందని, తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ప్రత్యేకంగా అవిష్కరించబడిందన్నారు. 75 వసంతాలు ఏ రాష్ట్రంలో కూడా జరుగని ఆసక్తికరమైన పనులు తెలంగాణ రాష్ట్రంలో నేడు సిఎం కేసిఆర్ నాయకత్వంలో పురుడుపోసుకుని సమర్ధవంతంగా సాగుతున్నాయన్నారు. సెంటర్ ఫర్ సైన్స్ సంస్థ కొన్ని ప్రాతిపధికలపై తెలంగాణ రాష్ట్రం అగ్రభాగాన నిలిచిందని తన నివేధికల్లో పేర్కొందన్నారు. బిజినెస్ ర్యాంకింగ్‌లో పరిశ్రమలకు సంబంధించిన సత్వర అనుమతులు ఇస్తున్నామని తెలిపారు. టిఎస్ ఐపాస్ విధాదం ద్వారా మొదటి రోజే పరిశ్రమలకు సంబంధించిన పనులు మొదలు పెట్టవచ్చని, స్వీయ ధృవీకరణ ద్వారా అనుమతిస్తామని తెలిపారు. 15 రోజుల్లో అనుమతులు ఇవ్వకపోతే 16వ రోజు నుంచి రోజుకు రూ.వెయ్యి చొప్పున జరిమానా విధించుకోవడం జరుగుతుందన్నారు. అమెరికాలో కూడా ఇలాంటి పాలసీ లేదని, అమెరికన్ పారిశ్రామి కవత్తేలు తనతో అన్నట్లు మంత్రి కేటిఆర్ తెలిపారు. ప్రపంచంలోనే అత్యుత్తమ పారిశ్రామిక విధానాన్ని పాటిస్తున్నామన్నారు. దేశం గర్వపడే విధంగా అఖండ విజయం తెలంగాణ సాధించిందన్నారు. మునుగోడు, చౌటుప్పల్ పరిసర ప్రాంతల స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు దండుమల్కాపురం పరిశ్రామిక పార్కులోఏర్పాటు చేసిన స్కిల్ బిల్డింగ్ సెంటర్‌లోయువతకు నైపుణ్య శిక్షణ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ప్రభుత్వ విప్‌గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

**అన్ని రంగాలలో తెలంగాణ అగ్రస్థానం**

**భువనగిరి, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి నాయకత్వంలో పరిశ్రమల రంగం పరిగెడుతున్నదని, భారతదేశం గర్వపడే విధంగా తెలంగాణ రాష్ట్రం అఖండ విజయాలు సాధిస్తున్నదని రాష్ట్ర ఐటీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్, అర్బన్ డెవెలప్‌మెంట్ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. తెలంగాణ రాష్ట్రం అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా మంగళవారం నాడు పారిశ్రామిక ప్రగతి ఉత్సవ కార్యక్రమం దండు మల్కాపురం గ్రీన్ ఇండస్ట్రీయర్ పార్కులో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దండు మల్కాపురం గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో 150 కోట్లతో 106 ఎకరాలలో నిర్మించే టాయ్ పార్కుకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం స్కిల్ డెవెలప్‌మెంట్ సెంటర్, కామన్ ఫెసిలిటీ సెంటర్, ఇండస్ట్రీయన్ ఏరియా లోకల్ అధారిటీ సెంటర్లకు, 51 నూతన పరిశ్రమలను ప్రారంభోత్సవం చేశారు.

# త్వరలో తెలంగాణకు ప్రధాని రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్6:** తెలంగాణ రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిజెపి అగ్రనేతలు వరుస పర్యటనలు చేయనున్నారు. ప్రధాని మోడీ పాలనకు 9 ఏళ్లు పూర్తియిన నేపథ్యంలో చేపట్టిన మహాజన సంపర్క్ అభియాన్ ద్వారా తెలంగాణలో విస్తృతంగా ప్రజల చెంతకు పార్టీని చేర్చేందుకు రాష్ట్ర బిజెపి నాయకత్వం ప్రణాళికను ఖరారు చేసింది. ఈ క్రమంలో ఈ నెల 15వ తేదిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రానికి వస్తున్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. ఇక ఈనెల 25వ తేదిన నాగర్ కర్నూల్‌లో నిర్వహించే సభలో బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా రానున్నారు. కాగా, త్వరలోనే ప్రధాని మోడీ కూడా తెలంగాణలో పర్యటించనున్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఈనెలలో మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో నిర్వహించే రోడ్ షోలో మోడీ పాల్గొననున్నారు.

# దొరికిన 'కాపీ దొంగలు'

చకచక సమాధానాలు రాయడంతో పాటు వీటిని తన స్మార్ట్ ఫోన్ ద్వారా స్క్రీన్ షాట్ తీసి తన సహచరులు ముగ్గరికి వాట్సాప్ చేశాడు. ఇక ఎల్‌బి నగర్, మల్లాపూర్, మౌలాలిలోని మూడు కేంద్రాలలో పరీక్ష రాస్తున్న మిగతా ముగ్గురు విద్యార్థులు తమ వద్ద వున్న స్మార్ట్ ఫోన్‌ల ద్వారా ఈ సమాధానాల ను కాపీ చేసుకుని చక చకా రాయసాగారు. ఈ క్రమంలో మౌలాలిలోని పరీక్షా కేంద్రంలో పరీక్ష రాస్తున్న విద్యార్థి కదలికలు అనుమానంగా వుండడంతో ఇన్విజిలేటర్ ఆ విద్యార్థిని విచారించి సోదా చేయగా జేబులో స్మార్ట్ ఫోన్ వుండడం కనిపించింది. నిబంధనల ప్రకారం పరీక్షా కేంద్రాలకు వీటిని తీసుకురాకుడదు. అయితే ఆ విద్యార్థి స్మార్ట్ ఫోన్ తేవడంతో పాటు అందులో వున్న వాట్సాప్ గ్రూప్‌లో వచ్చిన సమాధానాలను యధాతథంగా రాయడం ఇన్విజిలేటర్‌ను షాక్‌కు గురిచేసింది. దీంతో ఇన్వి జిలేటర్ ఆ విద్యార్థిని గట్టిగా నిలదీసే సరికి బండారం రట్టయ్యింది. దీంతో ఆ పరీక్షా కేంద్రం అధికారులు దీనిపై హైదరాబాద్ ఐఐటి అధికారులకు సమాచారం అంది ంచారు. దీనిపై వెంటనే రంగంలో దిగిన ఐఐటి అధికారులు సికింద్రాబాద్‌లోని మార్కెడ్ వద్ద గల పరీక్షా కేంద్రంలో పరీక్ష రాస్తున్న చింతపల్లి చైతన్య కృష్ణను తనిఖీ చే యాలని అక్కడి అధికారులను కోరడంతో పాటు మల్లాపూర్, ఎల్‌బి నగర్‌లోని కేంద్రాలలో పరీక్ష రాస్తున్న మరో ఇద్దరు విద్యార్థులను కూడా తనిఖీ చేయాలని ఆదేశిం చారు. దీంతో మార్కెడ్ వద్ద గల పరీక్షా కేంద్రంలో పరీక్ష రాస్తున్న విద్యార్థితో పాటు మల్లాపూర్, ఎల్‌బి నగర్‌లోని కేంద్రాలలో పరీక్ష రాస్తున్న ఇద్దరు విద్యార్థులను కూ డా ఆయా పరీక్షా కేంద్రాల నిర్వాహకులు తనిఖీ చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకుని సోదా చేయగా వారి వద్ద కూడా స్మార్ట్ ఫోన్‌లు లభించాయి. వీరిపై ఆయా ప్రాం తాలలో పోలీసులు కేసులు నమోదు చేశారు. కాగా ఈ గోల్‌మాల్‌లో సూత్రధారి అయిన మార్కెడ్ వద్ద గల పరీక్షా కేంద్రంలో పరీక్ష రాస్తున్న విద్యార్థి చింతపల్లి చైతన్య కృష్ణ కడప జిల్లాకు చెందిన వాడుగా తేలింది. ఇతనికి పదవ తరగతిలో నూటికి నూరు మార్కులు రాగా ఇంటర్‌లో వెయ్యికి 940 మార్కులు వచ్చాయి. కాగా హైద రాబాద్‌లో జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష నిర్వహణ బాధ్యతలను హైదరాబాద్ ఐఐటి కేంద్రం ఓ ప్రైవేటు సంస్థకు అప్పగించింది. అయితే పరీక్ష కేంద్రాల నిర్వాహకులు వి ద్యార్థులను సరిగ్గా తనిఖీ చేయక పోవడంతో ఏక కాలంలో నలుగురు విద్యార్థులు స్మార్ట్ ఫోన్‌లతో పరీక్షా కేంద్రాలకు వెళ్లడంతో పాటు కాపీలు కూడా కొట్టగలిగారు. ఈ వ్యవహారంలో నలుగురు విద్యార్థులను అరెస్టు చేసిన పోలీసులు వారిపై కేసులు నమోదు చేశారు.



నాగర్‌కర్నూల్‌లో జరిగిన సిఎం కెసిఆర్ బహిరంగ సభకు హాజరైన ప్రజానీకం

# ధరణి లేకుంటే ఆగమే

పచ్చని పైట కప్పుకొన్నట్లు ఎటూ చూసినా దుందుభీ నది పొడవునా చెక్ డ్యాంలల్లో జలకళ సంతరించుకున్నదన్నారు. వలసపోయిన పాలమూరుకే ఒడిశా, జార్ఖండ్ నుంచి వలస కూలీలు వస్తున్నారని పేర్కొన్నారు. బొంబాయి బస్సులు బంద్ అయ్యాయని, గంజి కేంద్రాలు వెలసిన ప్రాంతంలో నేడు ప్రతి పల్లెకు పంట కొనుగోలు కేంద్రాలు వచ్చాయన్నారు. 80 టీఎంసీల సామర్థ్యం ఉన్న రిజర్వాయర్లతో నిర్మితమవుతున్న పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయితే పాలమూరు బంగారు తునక లా మారుతుందని..ఆగస్టు నాటికి వట్టెం, కర్వెన రిజర్వాయర్లకు నీరందిస్తామని ఈ ప్రాంతం మొత్తాన్ని సస్యశ్యామలం చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు. కాకతీయ రెడ్డి రాజులు 75వేలకు పైగా చెరువులు, కుంటలు తవ్విస్తే సీమాంధ్ర పాలకులు వాటిని మాయం చేశారన్నారు. తెలంగాన వచ్చాక మిషన్ కాకతీయతో చెరువులను పునరుద్ధరించి నీళ్లను నింపామన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకుంటే నాగర్‌కర్నూల్ జిల్లాగా ఏర్పడేదే కాదని, కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలు వచ్చేవా ప్రజలు ఆలోచించాలన్నారు. గతంలో పాలమూరు జిల్లాలో చాలా వెనకబాటు తనం, వలసలు, కరువుతో జిల్లా అల్లాడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు జిల్లా ప్రజల గోసను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి ఇక్కడి నుంచి పోటీ చేస్తా అని ప్రొఫెసర్ జయశంకర్‌సార్‌ను అడిగానని, రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా పోటీ చేసినా ప్రజలు ఆదరిస్తారని చెప్పారని గుర్తుచేశారు. తాను పాలమూరు ఎంపీగా ఉండే తెలంగాణ సాధించడం చరిత్ర అని అది గొప్ప అనుభూతి అన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక ఐదు జిల్లాలకు ఐదు మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసుకున్నామని, గతంలో ఉన్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఒక్క మెడికల్ కళాశాల కూడా తేలేదన్నారు. భీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాలను పూర్తి చేశామని, అచ్చంపేటలోని ఉమామహేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.2వేల 300 కోట్లు కేటాయించామన్నారు. 20లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. గతంలో ఆంధ్రా నాయకులు తెలంగాణ ఏర్పడితే రాష్ట్రంలో చిమ్మచీకట్లు ఉంటాయన్నారు..కానీ నేడు ఆంధ్రాలో చీకట్లు ఉన్నాయని తెలంగాణ నిరంతరంగా వెలుగులతో విరాజిల్లుతుందన్నారు. ఈ రాష్ట్రాన్ని ఆగం పట్టించినోళ్లే మళ్లీ వేషం మార్చుకొని వస్తున్నారని ప్రజలు ఆగం కావొద్దన్నారు. తొమ్మిదేండ్లలో కరోనా, నోట్ల రద్దుతో రెండున్నరేండ్లు ఇబ్బందులు పడినా అతి తక్కువ కాలంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించామన్నారు. తెలంగాణ నేడు అన్ని రంగాల్లో నెంబర్ వన్‌గా ఉందన్నారు. తలసరి ఆదాయం, తలసరి విద్యుత్ వినియోగం, సంక్షేమానికే రూ.50వేల కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం దేశంలో తెలంగాణ ఒక్కటే ఉందన్నారు.

త్వరలోనే గృహలక్ష్మి పేరుతో ఇల్లు లేని పేదలు జాగా ఉంటే ఇల్లు నిర్మించుకోవడానికి రూ.3లక్షల పథకం తీసుకొస్తామని నియోజకవర్గానికి 3వేల మందికి అందజేస్తామన్నారు. పాలమూరు జిల్లాలోని నియోజకవర్గాలకు మాత్రం 4వేల చొప్పున కేటాయిస్తామని హామీ ఇచ్చారు. బీసీ కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి రూ.లక్ష ఆర్థికసాయం అందించే కార్యక్రమాన్ని నెలలో ప్రారంభిస్తామన్నారు. నేడు తెలంగాణ పథకాలు, తెలంగాణ మోడల్ కావాలని దేశం మొత్త కోరుకుంటున్నదని, మీ ఆశీర్వాదంతోనే దేశ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించనున్నట్లు తెలిపారు.

అంతకముందు సభాధ్యక్షత వహించిన ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం మొత్తం దేశం విస్తరించాలన్నారు. అందరికీ సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందాలంటూ దేశానికి నాయకుడు అవసరం అది కేసీఆర్ వల్లే సాధ్యమన్నారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడు, విప్ గువ్వల బాలరాజు, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ప్రసంగించారు. కరువు పారద్రోలేందుకు పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకం తీసుకొచ్చారని తెలిపారు. 2014 తర్వాత వలసలు వాపస్ వచ్చాయన్నారు. బీమా, సంగంబండ, జూరాల, కల్వకుర్తి, తుమ్మిళ్ల, గట్టు ఎత్తిపోతల పథకాలు ప్రారంభించుకొని లక్షల ఎకరాలకు సాగునీరు పారించామన్నారు. సీఎంకు పాలమూరు ప్రజలు రుణపడి ఉన్నారని పేర్కొన్నారు. కాళేశ్వరం మాదిరిగా పాలమూరు ఎత్తిపోతల పథకం పూర్తి 12లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. నాగర్‌కర్నూల్ జెడ్పీ చైర్‌పర్సన్ శాంతికుమారి మాట్లాడుతూ తాగునీటి గోస తీర్చి, మహిళల సంక్షేమానికి పెద్ద ఎత్తున పథకాలు అమలు చేస్తున్న కేసీఆర్ సార్‌కు ధన్యవాదాలు అన్నారు. సభలో మంత్రులు మహెమూద్ అలీ, ప్రశాంత్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేలు డా. సి లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వ ర్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్లు, కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పురస్కారం అందుకున్న ముర్ము

నిబంధనలను సడలించిందని, ఒసిఐ కార్డును నాల్గవ తరం నుంచి ఆరోతరం వరకూ కార్డును పొందేవిధంగా పొడిగించిందని రాష్ట్రపతి అన్నారు. సురినేమ్ అధ్యక్షుడు చంద్రికాపర్సాద్ సంతోఃని కలిసి చర్చలు జరిపారు. రెండువైపులా ప్రతినిధిబృందం చర్చలు కూడా నడిచాయి. భారత్ సురినేమ్ దేశాలమధ్య భావసారూప్యత ఎక్కువ ఉందని, ఈదేశ పర్యటన తాను స్వస్థలంలో ఉన్నట్లుగా ఉందని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఈసందర్బంగా సురినేమ్‌ప్రధాని చంద్రప్రసాద్ మాట్లాడుతూ భారత సంస్కృతి సాంప్రదాయాలే ఉన్న సురినేమ్‌లో రాష్ట్రపతి పర్యటనను వేడుకగా నిర్వహించుకుంటున్నామన్నారు. రెండుదేశాల మధ్య ఒకే తరహా సంస్కృతి సాంప్రదాయా లుండటమే ఇందుకు కారణమని చెప్పారు.

# రంగంలోకి సిబిఐ

ఆరోప ణలు వ్యక్తమైన విషయం విదితమే. రైళ్ల సురక్షితంగా నడవడంలో అత్యంత కీలకమైన ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ వ్యవస్థ'లో మార్పులు చేయడం వల్లే ఈ దుర్ఘటన చోటు చేసుకున్నట్లు రైల్వే శాఖ ప్రాథమిక నివేదికలో వెల్లడించింది. అయితే ఇది ఉద్దేశపూర్వకమేనా? ప్రమాదం వెనుక కుట్ర ఏమైనా ఉందా? అనే ప్రశ్నలు తలెత్తాయి. విధ్వంసక చర్యకు పాల్పడేందుకే కొందరు వ్యక్తులు ఇంటర్‌లాకింగ్ వ్యవస్థలో మార్పు చేసి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. ఎవరో వ్యవస్థలో జోక్యం చేసుకోనిదే మెయిన్‌లైన్‌కు ఖాయం చేసిన రూటును లాప్ లైనుకు మార్చడం సాధ్యం కాదని రైల్వే అధికారి ఒకరు తేల్చి చెప్పారు. అందుకే సిబిఐ దర్యాప్తునకు సిఫార్సు చేసినట్లు పేర్కొన్నారు. ఈ దుర్ఘటనలో మృతి చెందిన వారి సంఖ్య 278కి పెరిగినట్లు ఒడిశా ప్రభుత్వం వెల్లడించింది. ఇందులో సగానికి పైగా మృతదేహాలను గుర్తించి వారి కుటుంబాలకు అప్పగించగా, ఇంకా 101 మృతదేహాలు ఎవరి వనేది తెలియరాలేదు. ఈ మృతదేహాలను గుర్తించేందుకు వారి బంధువులెవరూ రావట్లేదు. దీంతో మృతదేహాలను భద్రప రచడం అధికారులకు, ఆసుపత్రి వర్గాలకు సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో మృతదేహాలను గుర్తించేందుకు ఒడిశా ప్రభుత్వంతో కలిసి భారతీయ రైల్వే ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మృతుల ఫొటోలను ప్రత్యేక వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. ఆ వెబ్‌సైట్‌ల ద్వారా తమ వారి ఆచూకీ గుర్తించవచ్చని భారతీయ రైల్వే ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

# మరింత జాప్యం

ఆలస్యంతో దేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ సంవత్సరం వానాకాలంలో వర్షపాతం 5 శాతం వరకూ తగ్గే అవవకాశాలు కన్పిస్తున్నా యని వాతావరణ శాఖ వెల్లడించింది. రుతుప వనాల మదగమనానికి ఎల్‌నినో ప్రభావం ఉండొచ్చని అంచనా వేస్తోంది. పసిఫిక్ మహా సముద్రంలోని పెరు, ఈక్వెడార్‌ల సముద్ర జలాలు సాధారనం కన్నా 7 డిగ్రీలు అదనంగా వేడెక్కి వీచే గాలుల్లో ఒత్తిడి అత్యధికమైందని తెలిపింది. దీని ప్రభావం భారత్ సమీప సముద్ర జలాలపైనా పడుతోందని పేర్కొంది. గత మూడు సంవత్సరాలుగా భారత దేశంలోకి రుతుపవనాలు నిర్ణీత తేదీల్లో జూన్ తొలి వారంలోనే దేశంలోకి ప్రవేశిస్తున్నాయి. సాధారణంగా జూన్ మొదటి వారంలో రుతుపవనాలు విస్తరణతో తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు పడుతుంటాయి. అయితే ఈ ఏడాది రెండు రాష్ట్రాల్లో ఎండలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. తెలంగాణలోని పలు జిల్లాల్లోనూ వర్షాల పరిస్థితి ఈ ఏడాది సమస్యాత్మకం అయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. తెలంగాణలో జూన్ మొదటి వారంలో ఇలా వడగాలులు వీయడం అత్యంత అరుదని వాతావరణ విభాగం అధికారులు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది వానాకాలం ఒకింత జాప్యం అయ్యే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయని అంచనా వేసింది.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:06/06/23

DAY - SINGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 259195
2nd Prize Rs.7000/- 17117
3rd Prize Rs.3500/-
06058 18144 26338 29540 43625
46306 54259 59867 77106 97288
4th Prize Rs.200/-
0016 0194 1547 2564 5195 5927 6496
6626 7695 7949
5th Prize Rs.100/-
1392 1826 2778 5881 6030 6429 6843
7400 8786 9201
6th Prize Rs.50/-
0029 1876 2772 4414 6367 7738 9001
0064 1883 3033 4461 6406 7853 9021
0115 1917 3148 4822 6460 7974 9273
0272 1935 3266 5090 6467 7994 9364
0434 2055 3283 5166 6516 8108 9718
0483 2078 3311 5308 6654 8171 9791
0671 2214 3435 5580 6709 8252 9833
1215 2222 3599 5607 7019 8267 9836
1277 2245 3642 5671 7034 8288 9848
1432 2287 3648 5752 7056 8320 9937
1473 2318 3749 5754 7186 8388
1523 2341 3772 5936 7334 8489
1636 2533 3942 6128 7382 8703
1744 2622 3953 6174 7562 8743
1782 2651 4256 6213 7609 8773

DAY - KUIL SERIES Dr No:190
1st Prize Rs.100000/- 279567
2nd Prize Rs.7000/- 12507
3rd Prize Rs.3500/-
03095 05348 13649 25004 30224
50005 57724 61465 86484 98198
4th Prize Rs.200/-
0188 0191 0939 1739 2113 3712 4966
6212 6524 9031
5th Prize Rs.100/-
0134 1143 2359 2450 2988 4378 4474
5080 6019 6070
6th Prize Rs.50/-
0048 2000 3562 4817 6386 7523 9174
0182 2342 3673 4831 6478 7737 9209
0226 2437 3742 4852 6553 7828 9249
0251 2448 3977 5109 6608 7922 9259
0462 2456 4108 5210 6698 7992 9264
0745 2527 4124 5312 7011 8047 9563
0762 2722 4192 5365 7013 8086 9600
1118 2763 4210 5440 7018 8173 9690
1198 2791 4256 5560 7069 8347 9800
1359 2792 4278 5610 7097 8455 9912
1381 3175 4375 5671 7102 8584
1464 3224 4449 5775 7143 8745
1530 3251 4484 5811 7224 8817
1752 3469 4498 6020 7245 8898
1999 3540 4549 6044 7471 8982

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:06/06/23

DAY - ROSA SERIES Dr No:190
1st Prize Rs.100000/- 697548
2nd Prize Rs.7000/- 30752
3rd Prize Rs.3500/-
03070 07368 22302 31747 32836
60447 62246 70653 73354 92568
4th Prize Rs.200/-
0478 3338 5130 5336 5393 5731 8021
8270 8291 9289
5th Prize Rs.100/-
0629 3501 3571 4142 4806 6186 6613
7722 8332 8560
6th Prize Rs.50/-
0094 1603 3063 4123 5266 7225 8948
0152 1718 3077 4131 5637 7306 8961
0188 1752 3225 4229 5968 7577 9336
0215 2274 3234 4246 5969 7623 9442
0262 2276 3259 4300 6045 7893 9570
0319 2330 3282 4340 6222 7896 9600
0387 2413 3469 4567 6238 7929 9635
0621 2453 3814 4596 6618 7947 9651
0788 2622 3825 4710 6622 7999 9809
0846 2708 3845 4847 6828 8541 9980
1046 2758 3897 5031 6860 8634
1103 2811 3923 5061 6956 8799
1354 2987 3993 5092 7196 8818
1361 3018 3994 5170 7203 8841
1375 3021 4018 5181 7214 8919

DAY - DEAR SERIES Dr No:190
1st Prize Rs.100000/- 788411
2nd Prize Rs.7000/- 02153
3rd Prize Rs.3500/-
20664 26836 34285 43414 57809
62727 70734 72245 86133 92746
4th Prize Rs.200/-
2123 2175 2773 3033 4161 4988 7340
7520 7810 7875
5th Prize Rs.100/-
0982 2428 2616 2766 4606 6402 7501
7571 7913 8564
6th Prize Rs.50/-
0030 1408 2539 3890 6021 7841 9636
0210 1452 2585 4003 6025 7898 9642
0245 1699 2593 4147 6107 8296 9706
0344 1755 2803 4248 6248 8360 9717
0570 1801 2833 4280 6349 8409 9778
0598 1869 2876 4413 6573 8559 9930
0603 1911 2898 4466 6613 8569 9962
0689 2107 2927 4471 6651 8585 9979
0752 2190 3125 4670 6668 8633 9994
0785 2191 3324 4919 7061 8683 9996
0804 2257 3404 5010 7165 8990
0870 2374 3524 5093 7223 9109
0970 2500 3653 5227 7506 9386
1093 2503 3690 5359 7662 9511
1191 2521 3884 5759 7791 9607

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:06/06/23

DAY - THANGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 359182
2nd Prize Rs.7000/- 90456
3rd Prize Rs.3500/-
11159 13631 30931 33521 56060
75698 77774 77835 92508 93357
4th Prize Rs.200/-
0266 1048 2768 3305 6796 7759 7830
7983 9248 9943
5th Prize Rs.100/-
0798 3289 4159 4920 5773 6216 6218
6419 8903 9114
6th Prize Rs.50/-
0178 1497 2805 4246 5691 7065 8892
0215 1519 2885 4422 5693 7129 9075
0277 1597 2970 4443 5708 7202 9103
0286 1673 3002 4738 5761 7308 9265
0322 1952 3010 4757 6285 7442 9626
0335 1990 3251 4832 6387 7445 9654
0487 1999 3257 5051 6440 7453 9735
0714 2119 3312 5252 6470 7527 9852
0849 2149 3391 5301 6563 7741 9907
0964 2187 3490 5392 6590 8273 9995
0979 2198 3786 5397 6832 8576
1019 2213 3866 5399 6849 8589
1110 2224 4040 5485 6887 8690
1214 2647 4190 5581 6951 8709
1349 2665 4193 5587 6974 8746

DAY - VAIRAM SERIES Dr No:49
1st Prize Rs.50000/- 175826
2nd Prize Rs.7000/- 39741
3rd Prize Rs.3500/-
04000 12332 28463 33538 40420
48146 54393 55729 95719 96830
4th Prize Rs.200/-
0350 1042 1938 4508 4753 5076 6181
6561 7269 9200
5th Prize Rs.100/-
2781 3045 4455 4607 5179 5364 6674
6973 7730 7742
6th Prize Rs.50/-
0094 1937 2946 5079 6149 7088 8919
0106 1939 3294 5143 6154 7259 8934
0189 2000 3403 5189 6169 7328 8946
0304 2084 3521 5393 6217 7359 9090
0400 2113 3671 5470 6242 7539 9181
0447 2175 3794 5493 6322 7626 9241
0768 2321 3854 5695 6386 7709 9602
0898 2385 3996 5709 6469 7934 9679
0983 2406 4061 5748 6474 7981 9737
1443 2468 4509 5841 6642 8003 9838
1579 2607 4544 5846 6800 8234
1594 2619 4557 5924 6805 8298
1743 2623 4576 5931 6999 8472
1889 2719 4651 5993 7043 8674
1933 2735 4939 6111 7047 8682

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:06/06/23

DAY - NALLANERAM SERIES Dr No:190
1st Prize Rs.50000/- 431411
2nd Prize Rs.7000/- 91370
3rd Prize Rs.3500/-
03045 04303 18518 27948 28150
56984 61156 64723 74927 92976
4th Prize Rs.200/-
0713 2087 2560 2802 4203 4952 6575
7947 8227 9611
5th Prize Rs.100/-
0069 1249 4973 5159 5668 6145 7361
7667 7687 8038
6th Prize Rs.50/-
0071 1018 2426 3689 6429 7491 8979
0120 1051 2444 3731 6466 7496 9069
0123 1306 2731 3866 6470 7810 9138
0175 1330 2762 4181 6567 7878 9341
0239 1386 2808 4349 6594 7907 9356
0242 1450 2834 4387 6597 7945 9363
0244 1522 2874 4407 6701 8011 9448
0266 1598 2974 4448 6745 8059 9569
0283 1636 3069 4985 6779 8157 9698
0485 1671 3100 5422 6944 8221 9744
0603 1775 3322 5528 7091 8328
0664 1794 3364 5733 7156 8395
0791 1915 3410 5750 7175 8567
0949 2229 3416 5816 7437 8623
1017 2376 3466 6077 7444 8942

DAY - MANI SERIES Dr No:49
1st Prize Rs.50000/- 985137
2nd Prize Rs.7000/- 72222
3rd Prize Rs.3500/-
09580 43941 67185 68124 73146
75414 83068 87843 91599 98521
4th Prize Rs.200/-
1946 2647 3491 4465 4874 6259 7533
7832 8427 9803
5th Prize Rs.100/-
2115 3152 3159 4314 5106 6304 6921
6962 7254 9497
6th Prize Rs.50/-
0024 1738 3568 4830 6629 7932 8907
0098 1940 3610 5186 6658 7967 8909
0117 1993 3728 5212 6751 7996 9056
0204 2028 3933 5415 6836 8083 9283
0205 2053 3946 5435 6953 8186 9312
0254 2195 3954 5624 7016 8202 9376
0296 2284 4160 5627 7122 8242 9475
0538 2308 4217 5813 7285 8248 9566
0541 2481 4254 6035 7409 8292 9660
0753 2773 4419 6240 7473 8296 9784
0954 2791 4515 6287 7585 8604
0999 3154 4564 6337 7606 8667
1232 3256 4604 6370 7758 8730
1243 3262 4794 6460 7810 8785
1575 3333 4827 6504 7824 8819

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:06/06/23

DAY - KUMARAN SERIES Dr No:190
1st Prize Rs.50000/- 873373
2nd Prize Rs.7000/- 65168
3rd Prize Rs.3500/-
00800 17364 41946 44992 47050
51305 52502 53759 53781 89740
4th Prize Rs.200/-
1196 1269 1717 2258 3280 5005 5723
6862 8884 8933
5th Prize Rs.100/-
1072 3223 4424 4501 5738 6251 6347
6462 9135 9250
6th Prize Rs.50/-
0013 1318 2645 4802 6377 7692 9007
0331 1471 2903 4994 6521 7737 9009
0351 1491 3014 5079 6806 7948 9206
0407 1492 3072 5117 6979 7964 9288
0412 1703 3264 5286 7089 8077 9444
0586 1819 3267 5455 7215 8184 9526
0597 1942 3306 5513 7222 8186 9625
0670 2006 3353 5558 7249 8240 9643
0775 2045 3470 5651 7272 8448 9733
0874 2088 3697 5741 7290 8527 9983
0963 2094 3844 5826 7340 8543
0990 2102 4215 5996 7402 8663
1056 2143 4230 6032 7470 8664
1189 2364 4414 6206 7595 8823
1254 2589 4709 6255 7597 8958

DAY - VISHNU SERIES Dr No:190
1st Prize Rs.50000/- 737212
2nd Prize Rs.7000/- 35440
3rd Prize Rs.3500/-
03208 09147 18012 33260 40440
44070 46160 49933 59948 60806
4th Prize Rs.200/-
0091 0687 1251 1710 1898 3158 4138
4149 4605 5820
5th Prize Rs.100/-
0338 0513 1603 2079 2253 4193 5144
6468 8939 9259
6th Prize Rs.50/-
0211 2002 3261 4089 5656 8041 9532
0314 2044 3270 4168 5789 8083 9541
0444 2060 3272 4441 6210 8129 9573
0542 2145 3377 4675 6296 8147 9658
0593 2195 3425 4709 6442 8177 9742
0646 2433 3429 4790 6937 8206 9751
0919 2828 3492 4874 6962 8291 9801
0968 2833 3503 4954 6988 8689 9824
1436 2850 3632 5312 7348 8779 9915
1437 3014 3717 5531 7427 8971 9961
1474 3193 3720 5551 7664 9025
1609 3198 3848 5569 7741 9319
1745 3228 3885 5572 7813 9415
1786 3233 3954 5577 7898 9455
1967 3258 3966 5617 8040 9514

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:06/06/23

SWARNALAXMI SERIES Dr No:190
1st Prize Rs.50000/- 258818
2nd Prize Rs.7000/- 71135
3rd Prize Rs.3500/-
14104 25214 36303 47636 58402
69502 69739 71981 82822 93602
4th Prize Rs.200/-
1469 1775 2032 3502 3732 4633 5031
5191 6563 8942
5th Prize Rs.100/-
1022 1370 1708 2242 3293 3853 7796
7918 9485 9844
6th Prize Rs.50/-
0170 1108 1984 3906 5779 7655 8985
0249 1148 2047 4040 6408 7720 8993
0264 1152 2060 4128 6530 7877 9346
0274 1156 2141 4508 6533 8121 9549
0451 1305 2609 4618 6554 8150 9564
0524 1324 3265 4902 6610 8301 9587
0559 1351 3304 5043 6692 8314 9693
0676 1467 3323 5276 6700 8414 9734
0689 1495 3549 5379 6737 8597 9763
0743 1539 3597 5381 7334 8603 9983
0783 1653 3669 5385 7356 8687
0891 1666 3671 5426 7571 8697
0970 1758 3679 5478 7630 8736
1059 1808 3720 5536 7631 8763
1099 1820 3886 5766 7637 8968

DAY - LION SERIES Dr No:49
1st Prize Rs.50000/- 357154
2nd Prize Rs.7000/- 92472
3rd Prize Rs.3500/-
13347 13970 24676 24879 35604
46206 57531 68490 79796 81769
4th Prize Rs.200/-
0111 1048 2498 2623 2855 2862 3928
4829 6472 6904
5th Prize Rs.100/-
0058 0376 2378 2630 5852 6128 6345
6388 6462 9889
6th Prize Rs.50/-
0102 1853 3095 4252 5966 8259 9652
0187 1972 3156 4254 5973 8362 9657
0259 2054 3227 4271 6387 8387 9667
0267 2191 3252 4390 6629 8456 9688
0319 2312 3375 4645 6658 8522 9739
0388 2365 3425 4735 6814 8571 9808
0549 2411 3503 5073 6958 8725 9818
1239 2432 3516 5075 7394 8754 9824
1254 2693 3536 5143 7604 8894 9920
1349 2892 3680 5196 7744 8949 9964
1367 2896 3878 5415 7807 8976
1377 2902 3906 5456 7955 9280
1436 2905 3966 5617 7980 9295
1608 2930 4018 5762 8025 9405
1720 3073 4221 5763 8164 9549

# తెలంగాణలో బిజెపి ఒంటరిగానే పోటీ

## పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**ఆమనగల్లు, జూన్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే బరిలో దిగుతుందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకె అరుణ అన్నారు. కేంద్రమంత్రి అమిత్‌షాను టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు కలుసుకోవడంపై రాష్ట్రంలో బిజెపి, టీడీపీల మధ్య పొత్తు అంటూ ఊహగానాలు చక్కర్లు కొడుతున్నాయని, తెలంగాణలో బలంగా ఉన్న బీజేపీకి ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవలసిన అవసరం లేదని ఆమె వివరించారు. ఇద్దరు నేతల కలయిక ఆంధ్ర రాజకీయాలకు సంబంధించినదిగా ఆమె అభివర్ణించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చీకటి ఒప్పందంలో పనిచేస్తున్నాయని ఆమె ఆరోపించారు. ఆమనగల్లులో మంగళవారం జరిగిన బీజేపీ విజయ సంకల్పసభలో బీజేపీ నేతలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వరయ్య, తల్లోజు ఆచారి, పత్యకుమార్, బంగారు శృతి, సుధాకర్‌రావులతో కలిసి ఆమె పాల్గొని ప్రసంగించారు. అరుణ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు విసిగెత్తిపోయారని, ప్రత్యామ్నాయంగా తెలంగాణలో ప్రజలు బీజేపీని ఎంచుకున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నియంత పాలన సాగిస్తున్నారని, పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం తప్ప ఏఒక్కరూ బాగుపడలేదన్నారు. మోడీ నాయకత్వంలో దేశం బలమైన శక్తిగా అవతరించిందని, ప్రపంచ దేశాలు సైతం మోడీ పాలన, నాయకత్వాన్ని కీర్తిస్తున్నాయన్నారు. వచ్చే ఎన్నికలకు పార్టీ అన్ని విధాలుగా సంసిద్ధంగా ఉందని డీకె అరుణ పేర్కొన్నారు.

### కెసిఆర్‌ను గద్దె దింపడమే లక్ష్యం: ఎమ్మెల్యే ఈటల రాజేందర్

అహంకారంతో విర్రవీగుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గద్దె దించేవరకు అన్ని వర్గాల ప్రజలు పోరాడాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే బీజేపీ నేత ఈటల రాజేందర్ అన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్ల నెత్తినెక్కాయని కోట్ల విలువైన భూములను కొల్లగొడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయంగా మారిందని ఈటల ధ్వజమెత్తారు.

### వచ్చే ఎన్నికలలో బిజెపిదే విజయం: ఆచారి

రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం సాగిస్తున్న నియంతృత్వ పాలనకు ప్రజలు చరమగీతం పాడే సమయం వచ్చిందని జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యుడు, రాష్ట్ర సీనియర్ నేత తల్లోజు ఆచారి అన్నారు. వచ్చే ఎన్నికలకు బీజేపీ అన్ని విధాలుగా సంసిద్ధంగా తయారై అధికారమే లక్ష్యంగా కృషి చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ 90సీట్లకు పైగా స్థానాలను కైవసం చేసుకుని అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు బొక్క నర్సింహ్మారెడ్డి, అందెల శ్రీరాములుయాదవ్, కండె హరిప్రసాద్, కోట్ల వెంకటేశ్, రాంపాల్‌నాయక్, భీమనపల్లి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



విజయసంకల్ప సభలో మాట్లాడుతున్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

మాజీమంత్రి వివేకా హత్య కేసు..

## భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై ముగిసిన వాదనలు.. 9న తీర్పు

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా వున్న భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై నాంపల్లి సిబిఐ కోర్టులో మంగ ళవారం నాడు వాదనలు ముగిశాయి. భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై సోమవారం నాడు వాదనలు మొదలవడం తెలిసిందే. సిబిఐ తరపున వాదనలు వినిపించిన ఆ విభాగం న్యాయవాది బెయిల్‌ను వ్యతిరేకించగా భాస్కర్ రెడ్డి తరపున వాదించిన డిఫెన్స్ లాయర్ దీనిని తోసిపుచ్చారు. ఇదే సమయంలో ఇదే కేసులో వివేకానంద రెడ్డి తనయ డాక్టర్ సునీతా రెడ్డి దాఖలు చేసిన ఇంప్లీడ్ పిటిషన్‌ను కూడా సిబిఐ కోర్టు అనుమతించింది. అయితే దీనిపై లిఃత పూర్వకమైన వాదనలు సమర్పించాలని సిబిఐ కోర్టు సునితారెడ్డి తరపు న్యాయ వాదిని ఆదే శించింది. అనం తరం భాస్క ర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 9న తీర్పును వెలువరిస్తామని, అదే రోజు దీనిపై తదుపరి విచారణ వుంటుందని కోర్టు పేర్కొంది.

# విద్యుత్ రంగంలో సవాళ్లకు చెక్

## జెన్‌కో, ట్రాన్స్‌కో సిఎండి ప్రభాకర్‌రావు

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** తెలంగాణలో విద్యుత్ రంగం ఎదుర్కొంటున్న పలు సవాళ్లకు చెక్ పెట్టామని ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి డి ప్రభాకర్‌రావు అన్నారు. హైదరాబాద్ మింట్ కాంపౌండ్‌లోని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) ప్రధాన కార్యాలయంలో ఆ సంస్థ సిఎండి జి రఘుమారెడ్డి నేతృత్వంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రభాకర్‌రావు మాట్లాడుతూ అతి తక్కువ కాలంలో విద్యుత్ రంగంలో ఎదుర్కొంటున్న వివిధ సవాళ్లను విశ్లేషించి వాటిని అధిక మించామన్నారు. ఇందువల్లే అన్ని రంగాల వారికి నిరంతరం విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదేళ్లలో 97,321 కోట్ల రూపాయల వ్యయంతో తెలంగాణలో విద్యుత్ సరఫరా, పంపిణీ రంగాలను బలోపేతం చేసినట్లు తెలిపారు. ఇంతటి విజయం వెనుక ప్రతీ విద్యుత్ ఉద్యోగి కృషి, పట్టుదల ఉన్నాయని పేర్కొన్నారు.

### నిర్ణీత సమయంలో సమస్యలకు పరిష్కారం: ఎస్పీడిసిఎల్ సిఎండి రఘుమారెడ్డి

విద్యుత్ వినియోగదారులకు సంబంధించిన సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) సిఎండి జి రఘుమారెడ్డి ఆదేశించారు. ఉమ్మడి రాష్ట్ర హయంలో నిత్యం కోతలతో ఉండే తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు, రాష్ట్రం ఏర్పడిన తదుపరి నిరంతర విద్యుత్ సరఫరా చేసే స్థాయికి ఎదిగాయన్నారు. గత తొమ్మిదేళ్లలో సంస్థ పరిధిలో పంపిణీ వ్యవస్థను మెరుగుపర్చడం కోసం 14,063 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. నిరంతర విద్యుత్ సరఫరా వల్ల పలు ప్రసిద్ధ సంస్థలకు తెలంగాణ కేరాఫ్ అడ్రసుగా మారిందని వెల్లడించారు. అన్ని రంగాల వారికి నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్పీడీసీఎల్ డైరక్టర్లు టి శ్రీనివాస్, జె శ్రీనివాస్‌రెడ్డి, కె రాములు, జి పర్వతం, సిహెచ్ మదన్ మోహన్‌రావు, ఎస్ స్వామిరెడ్డి, పి నరసింహారావు, జి గోపాల్, సీజీఎంలు, ఎమ్మెల్యే నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 72.41 లక్షల మందికి విద్యుత్ సబ్సిడీ

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త :** తెలంగాణలో వివిధ వర్గాల వారికి విద్యుత్ పంపిణీ సంస్థలు సబ్సిడీ సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 72 లక్షల 41 వేల 014 మంది విద్యుత్ సబ్సిడీ ప్రయోజనాన్ని పొందుతున్నారు. వీరిలో 39 లక్షల 77 వేల 227 మంది దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోను, 32 లక్షల 56 వేల 678 మంది ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోను విద్యుత్ సబ్సిడీ పొందుతున్న లబ్దిదారులు ఉన్నారు. రాష్ట్రంలో 27 లక్షల 48 వేల 598 మంది వ్యవసాయ విద్యుత్ సబ్సిడీని పొందుతున్నారు.

# సైక్లోన్ బైపర్ జోయ్ తుఫానుగా మారనున్న అల్పపీడనం

## వివిధ రాష్ట్రాల్లో భారీ వర్షాలకు అవకాశం

## తెలంగాణలో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** ఆగ్నేయ అరేబియా సముద్రంలో ఏర్పడిన ఆవర్తనం అల్పపీడనంగా మారింది. మంగళవారం ఉదయం అల్పపీడనంగా మారి ఉత్తరం వైపునకు వెళ్లి తూర్పు, మధ్య అరేబియా సముద్రం, ఆగ్నేయం దిశగా కదులుతూ రానున్న 12 గంటల్లో తుపానుగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) వెల్లడించింది. దీనికి సైక్లోన్ బైపర్ జోయ్‌గా పేరు పెట్టారు. దీని ప్రభావంతో ఈ నెల 10వ తేదీ వరకూ కేరళ, కర్నాటక, మణిపుర్, అరుణాచల్ ప్రదేశ్‌తో సహా పలు రాష్ట్రాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది. వచ్చే ఐదు రోజుల్లో కేరళ, లక్షద్వీప్, దక్షిణ కర్నాటకలలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

ఈ నెల 7,10 తేదీల్లో అండమాన్, నికోబార్ దీవులలో, ఈ నెల 10వ తేదీ వరకూ కేరళ, 9, 10 తేదీలలో దక్షిణ కర్నాటకలో భారీ వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. వచ్చే ఐదు రోజుల్లో బీహార్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వేడి గాలులు కొనసాగుతాయని వాతావరణ శాఖ తెలియచేసింది.

### తెలంగాణలో ఈదురు గాలుల బీభత్సం

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షం, ఈదురు గాలులు భీబత్సాన్ని సృష్టించాయి. మంగళవారం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. అకస్మాత్తుగా భారీ గాలులు వీయడంతో చెట్లు విరిగి పడటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీనికి తోడు కరెంటు స్తంభాలు విరిగిపడి విద్యుత్ సరఫరా నిలిచింది. జగిత్యాల జిల్లాలో ఈదురు గాలులు, వర్షానికి కోరుట్ల, మెట్‌పల్లి జాతీయ రహదారిపై భారీ వృక్షాలు కూలిపోయాయి. రోడ్లకు అడ్డంగా చెట్లు పడటంతో పలు వాహనదారుల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. వేరే దారి లేక దాని నుండి ఏదోవిధంగా బయటపడదామని పలువురు ప్రయత్నాలు చేయడంతో ట్రాఫిక్ జామ్ అయింది. భీమారం మండలం వెంకట్రావుపేట్ గ్రామంలో అకాల వర్షం ఆందోళనలకు గురి చేసింది. ఈదురు గాలులకు రైతు వేదికలపై కప్పు కూడా లేచిపడ్డాయి.

# 2023-24విద్యా సంవత్సరం షెడ్యూలు ఖరారు

## 12 నుంచే విద్యాసంవత్సరం ప్రారంభం

## దసరా, సంక్రాంతి, క్రిస్మస్ సెలవుల వివరాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 6:** పాఠశాల విద్యా తరగతుల ప్రారంభానికి కంటే... ఈ ఏడాది విద్యా సంవత్సరం షెడ్యూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసింది. 2023-24 పాఠశాల విద్యా సంవత్సరం షెడ్యూల్‌ను తెలంగాణ ప్రాథమిక విద్యాశాఖ ఖరారు చేసింది. ముందుగా ప్రకటించినట్లుగా జూన్ 12 నుంచి విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. అలాగే వచ్చే ఏడాది 2024 ఏప్రిల్ 24 చివరి పని దినంగా ప్రకటించింది. ఏప్రిల్ 24 నుంచి జూన్ 11వ తేదీ వరకూ వేసవి సెలవులుగా కాగా, 2023-24 ఏడాదిలో మొత్తం 229 పనిదినాలు ఉండనున్నాయి. 2024 జనవరి 10వ తేదీలోపు పదో తరగతి సిలబస్ పూర్తి చేయాల్సి ఉంటుందని విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ తెలిపారు. 2024 మార్చిలో పదో తరగతి పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. పాఠశాలల్లో ప్రతిరోజూ విద్యార్థులకు ఐదు నిమిషాల పాటు యోగ,ధ్యాన్యం తరగుతులు ఉంటాయన్నారు. అక్టోబర్ 14 నుంచి 25 వరకు దసరా సెలవులు, జనవరి 12 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులు, డిసెంబర్ 22 నుంచి 26 తేదీ వరకు క్రిస్మస్ సెలవులు ఉంటాయని ప్రకటించారు. ఒకటి నుంచి తొమ్మిది తరగతుల వారికి ఏప్రిల్ 8 నుంచి 18 వరకు ఎస్ఏ 2 పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# మానవ అక్రమ రవాణా నివారణలో రాష్ట్రానిది అగ్రస్థానం

## డిజిపి అంజనీకుమార్

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** మానవ అక్రమ రవాణ నివారణలో తెలంగాణ పోలీసు విభాగం దేశంలోనే మొదటి స్థానంలో వుందని డిజిపి అంజనీ కుమార్ తెలిపారు. ఈ విషయంలో రాష్ట్ర పోలీసు విభాగం కఠినంగా వ్యవహరిస్తుందని ఆయన చెప్పారు. నగర శివార్లలోని హిమాయత్‌సాగర్‌లో గల రాష్ట్ర పోలీసు అకాడమి లో మహిళా భద్రతా విభాగం, బచ్‌పన్ బచావో ఆందోళన్ సహా మరో ఐదు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం నాడు మానవ అక్రమ రవాణా, బాధితులకు పునరావాసంపై రాష్ట్ర స్థాయి సదస్సు జరిగింది. ఈ సదస్సుకు డిజిపి అంజనీ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రప ంచంలో మూడవ అతిపెద్ద వ్యవస్థీకృత నేరంగా మారిన మానవ అక్రమ రవాణపై దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాయని తెలిపా రు. తెలంగాణ రాష్ట్రం ఈ విషయంలో ముందంజలో వుండడంతో పాటు ఈ తరహా నేరాలకు పాల్పడే వారిని ఎక్కడికక్కడ అరెస్టు చేస్తూ అగ్రస్థానంలో వుందని తెలిపారు. మానవ అక్రమ రవాణా, బాలల అక్రమ రవాణా అనేది సమాజానికి అతిపెద్ద ముప్పుగా వుందని, ఈ విషయంలో పోలీసులకు స్వచ్ఛంద సంస్థల సహకారం అవసరమని ఆయన అన్నారు. ఈ తరహా నేరాల నివారణకు వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని పోలీసులకు డిజిపి సూచించారు. మానవ అక్రమ రవాణాను నివారించేందుకు జరిగే అన్ని కార్యక్రమాలకు మహిళా భద్రత విభాగం నోడల్ ఏజెన్సీగా పనిచేస్తుందని డిజిపి తెలిపారు. మహిళా భద్రత విభాగం అదనపు డిజిపి శిఖా గోయల్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లు వున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. మానవ అక్రమ రవాణా నిరోధించేందుకు తెలంగాణ పోలీసులు అమోఘమైన ఫలితాలను సాధించడం ఇందుకు ఉదాహరణగా ఆమె అభివర్ణించారు. ఈ క్రమంలోనే గడచిన రె ండేళ్లలో 738 కేసులు నమోదు చేసి 1961 మంది నిందితులను అరెస్టు చేశామని ఆమె తెలిపారు. ఇదే సమయంలో 110 మంది నిందితులపై పిడి అమలు చేసి జైలుకు పంపామని ఆమె వెల్లడించారు. తప్పిపోయిన పిల్లలను గుర్తించేందుకు యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం అధికారులు ఆయా ప్రాంతాల పోలీసులకు తమ వంతు చేయూతనందిస్తున్నారని ఆమె చెప్పారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో తప్పిపోయిన పిల్లలను గుర్తించే క్రమంలో 96 శాతం ఫలితాలు సాధించడం జరిగిందని, దే శంలోనే ఇది అత్యుతమని శిఖా గోయల్ తెలిపారు. పోలీసు అకాడమి డైరక్టర్ సందీప్ శాండిల్యా మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా నిరోధించడానికి సంబంధించిన చట్టాలు కఠినంగా వున్నాయని తెలిపారు. ఈ చట్టాలు ఏ విధంగా వున్నాయనేది ఆయన వివరించారు. వీటిని పగడ్బందీగా అమలు చేస్తే నేరగాళ్ల భరతం పట్టవచ్చని ఆయన తెలిపారు. సిఐడి చీఫ్ మహేష్ భగవత్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో మానవ అవయవాల వ్యాపారం అనే కొత్త పోకడ మొదలయ్యిందని తెలి పారు. ఈ క్రమంలో ఈ తరహా నేరాలను నివారించడంతోపాటు బాధితులను రక్షించేందుకు వున్న చట్టాలను ఆయన వివరించారు. ఈ సమావేశంలో ఎన్‌డిఆర్ ఎఫ్ విశ్రాంత డిజి డాక్టర్ నాయర్, మహిళా భద్రతా విభాగం డిసిపి పద్మ, అదనపు డిసిపి పగడాల అశోక్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు జరిగిన కార్యక్రమంలో మానవ అక్రమరవాణా నివారణపై పోస్టర్‌ను, బుక్‌లెట్‌ను డిజిపి అంజనీకుమార్ ఆవిష్కరించారు.


తెలంగాణ ప్రభుత్వం
ఫారం-VII
(Declaration) రూఢీ ప్రకటన

జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం (భూసేకరణ) నాగర్‌కర్నూల్ జిల్లా
భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

సంఖ్య: G2/755/22 తేది: 02.05.2023.
గెజిట్ నెం.59/2023

నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలములోని ఖానాపూర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.0.19 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరీ కెనాల్-10 ఎమ్.జి.ఆర్-1 నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ.లు. 0.19గు. భూమి డిస్ట్రిబ్యూటరీ కెనాల్-10 ఎమ్.జి.ఆర్-1 నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకుగాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము : ఖానాపూర్ మండలం : బిజినపల్లి జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర.సం. | సర్వే నెం./ఎస్.డి.నెం. | పట్టా/ఇనాం etc. | భూవర్గీకరణ మెట్ట/అసైన్డ్/తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణములు వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 322 | పట్టా | మెట్ట | 0.19 | కె.చెన్నమ్మ భర్త: నర్సింహ్మా (0.09) కె.కుర్మయ్య తండ్రి: పుల్లయ్య (0.10) | 314 | VB | 313 | 321 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తం | ఎ.0.19గుం | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.
భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.
పైన చూపిన భూమి భూసేకరణ చేయు భూముల ఒక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.
సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడంగానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూ.సే), (FAC) యం.జి.ఎల్.ఐ.యస్.పి. నాగర్‌కర్నూల్ | సం/- అదనపు కలెక్టరు నాగర్‌కర్నూల్ | సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR.RO.NO: 298/LA/PP/Advt/Pub/2023-24



తెలంగాణ ప్రభుత్వం
ఫారం-VII
(Declaration) రూఢీ ప్రకటన

జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం (భూసేకరణ) నాగర్‌కర్నూల్ జిల్లా
భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

సంఖ్య: G2/756/22 తేది: 09.05.2023.
గెజిట్ నెం.54/2023

నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండలములోని ఐతోల్ గ్రామము పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.0.23 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరీ కెనాల్-29 నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ.లు 0.23 గుం॥ భూమి డిస్ట్రిబ్యూటరీ కెనాల్ -29 నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకుగాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము : ఐతోల్ మండలం : తాడూర్ జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర.సం. | సర్వే నెం./ఎస్.డి.నెం. | పట్టా/ఇనాం etc. | భూవర్గీకరణ మెట్ట/అసైన్డ్/తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణములు వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 269 | పట్టా | మెట్ట | 0.23 | పురం జగదీశ్వర్‌రెడ్డి తండ్రి:బలరాంరెడ్డి(0.23) | 266 | 270 | 249 | 270 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తం | ఎ.0.23గుం | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.
భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.
పైన చూపిన భూమి భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.
సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడంగానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూ.సే), (FAC) యం.జి.ఎల్.ఐ.యస్.పి. నాగర్‌కర్నూల్ | సం/- అదనపు కలెక్టరు నాగర్‌కర్నూల్ | సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR.RO.NO: 285/LA/PP/Advt/Pub/2023-24



తెలంగాణ ప్రభుత్వం
ఫారం-VII
(Declaration) రూఢీ ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా గజిట్ ఎక్స్‌ట్రార్డినరి పబ్లిషడ్ ఆథారిటి
భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

G2/1309/2022 తేది: 09.05.2023.
గెజిట్ నెం.62/2023

నాగర్‌కర్నూల్ జిల్లా తెల్కపల్లి మండలములోని కార్వంగ గ్రామము వద్ద ప్యాకేజి నెం.29 డిస్ట్రిబ్యూటరీ 26 యొక్క మైనర్ 21 ఆర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.2.05 గుంటలు/సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరీ 26 యొక్క మైనర్ 21 ఆర్ నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.సి నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ.లు. 2.05 గుం. భూమి డిస్ట్రిబ్యూటరి 26 యొక్క మైనర్ 21 ఆర్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

గ్రామము : కార్వంగ మండలం : తెల్కపల్లి జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర.సం. | సర్వే నెం./ఎస్.డి.నెం. | పట్టా/ఇనాం etc. | భూవర్గీకరణ మెట్ట/అసైన్డ్/తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణములు వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 122 | పట్టా | మెట్ట | 1.08 | బాల్ నారాయణ తండ్రి:బాల్‌రాం(0.03) సుల్తాన్ తండ్రి: బాల్‌నారాయణ (0.10) మామిళ్ల మహేష్ తండ్రి:శంకరయ్య(0.10) చేంచే రాములు తండ్రి: మల్లయ్య (0.10) వరలక్ష్మి భర్త: శంకర్ (0.09) చంద్రయ్య తండ్రి: బాలయ్య (0.06) | VB | 121 | 123 | 119 | లేవు | లేవు | పైప్ లైన్ | 5 |
| 2 | 121 | పట్టా | మెట్ట | 0.31 | కించె పర్వతాలు తండ్రి:బాలయ్య (0.16) కించె లక్ష్మయ్య తండ్రి: లింగయ్య(0.15) | 122 | 126 | 124 | 120 | లేవు | లేవు | పైప్ లైన్ | 1 |
| 3 | 126 | పట్టా | మెట్ట | 0.06 | కించె లక్ష్మయ్య తండ్రి:లింగయ్య(0.05) కించె బీరయ్య తండ్రి: బాలయ్య (0.01) | 121 | 127 | 125 | 100 | లేవు | లేవు | పైప్ లైన్ | 1 |
| | | | మొత్తం | 2.05 | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.
భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.
పైన చూపిన భూమి భూసేకరణ చేయు భూముల ఒక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.
సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడంగానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూ.సే), (FAC) యం.జి.ఎల్.ఐ.యస్.పి. నాగర్‌కర్నూల్ | సం/- అదనపు కలెక్టరు నాగర్‌కర్నూల్ | సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR.RO.NO: 294/LA/PP/Advt/Pub/2023-24



తెలంగాణ ప్రభుత్వం
ఫారం-VII
(Declaration) రూఢీ ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా గజిట్ ఎక్స్‌ట్రార్డినరి పబ్లిషడ్ ఆథారిటి
భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

G2/1374/2022 తేది: 09.05.2023.
గెజిట్ నెం.61/2023

నాగర్‌కర్నూల్ జిల్లా తెల్కపల్లి మండలములోని నడిగడ్డ గ్రామము వద్ద ప్యాకేజి నెం. 30 డిస్ట్రిబ్యూటరి 26 యొక్క మైనర్ 24 ఆర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.3.23 గుంటలు/సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరీ 26 యొక్క మైనర్ 24 ఆర్ నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ) ఎం.జి.ఎల్.ఐ.ఎస్.పి. నాగర్‌కర్నూల్‌గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ.లు. 3.23 గు॥ భూమి డిస్ట్రిబ్యూటరీ 26 యొక్క మైనర్ 24 ఆర్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకుగాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం కలవు.

గ్రామము : నడిగడ్డ మండలం : తెల్కపల్లి జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర.సం. | సర్వే నెం./ఎస్.డి.నెం. | పట్టా/ఇనాం etc. | భూవర్గీకరణ మెట్ట/అసైన్డ్/తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణములు వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 9 | పట్టా | మెట్ట | 0.31 | సురేందర్‌రెడ్డి తండ్రి: పుల్లారెడ్డి (0.31) | 7 | 14 | 10 | 8 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 14 | పట్టా | మెట్ట | 0.25 | ఈశ్వరయ్య తండ్రి: బసవయ్య (0.25) | 9 | 336 | 13 | 15 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 15 | పట్టా | మెట్ట | 0.34 | మధుసూదన్‌రెడ్డి తండ్రి:జంగారెడ్డి (0.08) కె.నవీన్ కుమార్‌రెడ్డి తండ్రి:జైపాల్‌రెడ్డి కె.జయపాల్‌రెడ్డి తండ్రి: రాఘవరెడ్డి కె.శ్రీనివాస్ రెడ్డి తండ్రి: జంగారెడ్డి పి.సాయిలు తండ్రి: నారాయణ | 8 | 333 | 14 | 16 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 333 | పట్టా | మెట్ట | 0.05 | సురేందర్‌రెడ్డి తండ్రి: పుల్లారెడ్డి (0.05) | 15 | 335 | 336 | 17 | లేవు | లేవు | పైప్ లైన్ | 1 |
| 5 | 336 | పట్టా | మెట్ట | 1.05 | సురేందర్‌రెడ్డి తండ్రి: పుల్లారెడ్డి (0.09) పత్తి కాశన్న తండ్రి:సాయిలు (0.10) చిన్నయ్య తండ్రి: ఈదన్న (0.11) వామన్‌గౌడ తండ్రి: బాల్ లింగం (0.15) | 14 | 335 | 337 | 333 | లేవు | లేవు | పైప్ లైన్ | 3 |
| 6 | రోడ్డు | | | 0.03 | రోడ్డు | 15 | 335 | 336 | 16 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తం | 3.23 | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.
భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.
పైన చూపిన భూమి భూసేకరణ చేయు భూముల ఒక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.
సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడంగానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూ.సే), (FAC) యం.జి.ఎల్.ఐ.యస్.పి. నాగర్‌కర్నూల్ | సం/- అదనపు కలెక్టరు నాగర్‌కర్నూల్ | సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR.RO.NO: 292/LA/PP/Advt/Pub/2023-24



తెలంగాణ ప్రభుత్వం
ఫారం-VII
(Declaration) రూఢీ ప్రకటన

జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం (భూసేకరణ) నాగర్‌కర్నూల్ జిల్లా
భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

G2/1296/2022 తేది: 09.05.2023.
గెజిట్ నెం.47/2023

నాగర్‌కర్నూల్ జిల్లా వంగూర్ మండలములోని వంగూర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.1.26 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరీ కెనాల్-82 (MJR-7/MIR-5) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ.లు. 1.26 గుం.భూమి డిస్ట్రిబ్యూటరీ కెనాల్-82 (MJR-7/MIR-5) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకుగాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము : వంగూర్ మండలం : వంగూర్ జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర.సం. | సర్వే నెం./ఎస్.డి.నెం. | పట్టా/ఇనాం etc. | భూవర్గీకరణ మెట్ట/అసైన్డ్/తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణములు వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 134 | పట్టా | మెట్ట | 0.02 | గేండ్ల రామస్వామి తండ్రి: బాల్‌రాం(0.02) నారమోని కృష్ణమ్మ భర్త: చంద్రయ్య చొల్లేటి మంజుల భర్త: లక్ష్మణాచారి సంపటి సుధాకర్‌రెడ్డి తండ్రి: రామలింగారెడ్డి సంపటి జంగారెడ్డి తండ్రి: రామలింగారెడ్డి | 106 | 135 | 104 | 133 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 104 | పట్టా | మెట్ట | 0.33 | ప్రభుత్వ భూమి | 103 | 158 | 94 | 105 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 95 | పట్టా | మెట్ట | 0.10 | రోడ్డు | 96 | 94 | 92 | 103 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 91 | పట్టా | మెట్ట | 0.19 | ప్రభుత్వ భూమి | 54 | 84 | 85 | 93 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 85 | పట్టా | మెట్ట | 0.02 | రోడ్డు | 91 | 86 | 89 | 84 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తం | ఎ.1.26గుం | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.
భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.
పైన చూపిన భూమి భూసేకరణ చేయు భూముల ఒక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.
సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడంగానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూ.సే), (FAC) యం.జి.ఎల్.ఐ.యస్.పి. నాగర్‌కర్నూల్ | సం/- అదనపు కలెక్టరు నాగర్‌కర్నూల్ | సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR.RO.NO: 305/LA/PP/Advt/Pub/2023-24



తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూసేకరణ) విభాగం
జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
ఫారం-7
(చూడుము సబ్ రూల్ 1 రూల్ - 25, సెక్షన్-19(1) చట్టము-30/2013)
రూఢీ ప్రకటన

ప్రత్యేక ఉప కలెక్టర్, (భూ.సే) ఎస్.ఆర్.ఎల్.ఐ.పి ఆర్.సి.నెం:.B/76/2022 తేది: 11.05.2023
జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెంగారి ఉత్తర్వులు: G/1855/2022 తేది: 16.05.2023
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజపత్రము నెం: B3/22/2023 తేది: 23.05.2023

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పట్వారిగూడెం మండలం, దమ్మపేట గ్రామ పరిధిలో, ఈ దిగువ షెడ్యూల్‌లులో నిర్దిష్టపరిచిన సుమారు ఎ.10-06½ గుంటలు లేదా తక్కువగ విస్తీర్ణం గల భూమి ప్రజా ప్రయోజనములకై అనగా సీతారామా ఎత్తిపోతల ప్రాజెక్ట్‌లో భాగంగా గొల్లగూడెం డిస్ట్రిబ్యూటరీ కెనల్ వద్ద కి.మి. 21.125 నుండి కి.మి. 22.627 వరకు పట్వారిగూడెం గ్రామము వద్ద నిర్మాణం నిమిత్తం కొరకు జిల్లా కలెక్టరు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారి ద్వారా భూసేకరణ చట్టం 30/2013 ప్రకారం సేకరించుటకు నిర్ణయించినారు.
పైన తెలిపిన సీతారామా ఎత్తిపోతల ప్రాజెక్ట్ కొరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, పట్వారిగూడెం గ్రామంలో కొలతలు వేసిన సుమారు ఎ.10-06½ గుంటలు లేదా ఎక్కువ/తక్కువ కలిగిన భూమిని తీసుకొనబడినవారి యొక్క వివరములు ఈ క్రింద సుదహరించబడినవి.

షెడ్యూల్

గ్రామము : పట్వారిగూడెం మండలము : దమ్మపేట జిల్లా : భద్రాద్రి కొత్తగూడెం

| క్ర.సం. | సర్వే నెం. (సబ్ డివిజన్ ప్రకారం) | సర్వే నెం. (పహాణి ప్రకారం) | భూమి యాజమాన్యం | భూమి యొక్క రకం (మెట్ట/తరి) | ఎంజాయిమెంట సర్వే విస్తీర్ణం | ఆసక్తి గల వ్యక్తి పేర్లు మరియు చిరునామా: పట్టాదారు పేరు | అనుభవదారు పేరు | చెట్లు మరియు కట్టడములు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 416 /2 | 416 | పట్టా భూమి | మెట్ట | 0.18 | జూపల్లి శారదాదేవి భర్త : రాంబాబు | జూపల్లి ప్రసాద్‌బాబు తండ్రి:దానుబాబు | పామాయి ల్-27 |
| 2 | 417 /2 | 417 | పట్టా భూమి | మెట్ట | 1.28 | జూపల్లి శారదాదేవి భర్త : రాంబాబు | జూపల్లి ప్రసాద్‌బాబు తండ్రి:దానుబాబు | పామాయి ల్-67 |
| 3 | 420 /2 | 420 | పట్టా భూమి | మెట్ట | 1.34 ½ | కిసారి రమేష్ తండ్రి: రామజోగి | కిసారి రమేష్ తండ్రి: రామజోగి | టేకుమొక్క -60 |
| 4 | 421 /2 | 421 | పట్టా భూమి | మెట్ట | 0.20 ½ | సున్నం రాజులు తండ్రి: పోతప్ప | కుర్సం రాములు తండ్రి: గట్టప్ప | లేవు |
| 5 | 421 /2 | 421 | పట్టా భూమి | మెట్ట | | | కుర్సం మారప్ప తండ్రి: పోతప్ప | లేవు |
| 6 | 421 /2 | 421 | పట్టా భూమి | మెట్ట | | | కుర్సం నాగేంద్రబాబు తండ్రి: రాములు | లేవు |
| 7 | 421 /2 | 421 | పట్టా భూమి | మెట్ట | 0.15 ½ | సున్నం రాజులు తండ్రి: పోతప్ప | సున్నం రమేష్ తండ్రి: రాజులు | లేవు |
| 8 | 422 /2 | 422 ఎ/2 | పట్టా భూమి | మెట్ట | 2.38 | కుర్సం రాములు తండ్రి: గట్టప్ప | కుర్సం రాములు తండ్రి: గట్టప్ప | కరెంట్ మీటర్-1 |
| 9 | 422 /2 | 422 ఎ | పట్టా భూమి | మెట్ట | | కుర్సం మారప్ప తండ్రి: పోతప్ప | కుర్సం మారప్ప తండ్రి: పోతప్ప | లేవు |
| 10 | 422 /2 | 422 /ఇ | పట్టా భూమి | మెట్ట | | కుర్సం రాములు తండ్రి: బొజ్జి | కుర్సం నాగేంద్రబాబు తండ్రి: రాములు | లేవు |
| 11 | 423 /2 | 423 | పట్టా భూమి | మెట్ట | 0.20 ½ | బుగ్గం వెంకటేష్ తండ్రి : | బుగ్గం రాజులు తండ్రి: మల్లప్ప | ట్రాన్స్ ఫార్మర్ & బోర్-1 |
| 12 | 423 /3 | 423 | పట్టా భూమి | మెట్ట | 0.06 | బుగ్గం వెంకటేష్ తండ్రి: | బుగ్గం బుచ్చమ్మ భర్త : బోడప్ప | లేవు |
| 13 | 426 /1/2 | 426 ఎ | పట్టా భూమి | మెట్ట | 1.25 ½ | కారం వీరలక్ష్మి భర్త : రాజులు | కారం దాసు తండ్రి: ముత్యాలు | టేకుమొక్క -40 |
| | | | మొత్తం విస్తీర్ణం | | 10-06½ | | | |

భూసేకరణ చట్టము నెం. 30/2013లో సెక్షన్-15 అనుసరించి భూసేకరణపై ఆసక్తి గల వ్యక్తులు దాఖలు చేసిన అభ్యంతరములు/ఆక్షేపణలు విచారించిన మీదట ఈ ప్రకటన జారీ ఏయడమైనది. పై భూసేకరణలో పునరావాస కుటుంబములు లేవు.
రూల్-25 యొక్క ఫారం-7 (సెకండ్-సబ్-రూల్ (1) మరియు చట్టం-30/2013లోని సెక్షన్-19(1) మరియు భూసేకరణ, పునరావాసం మరియు పునరావాసం చట్టం, 2013లో బదిలీ (చట్టం నెం. 30/2013).
బొగ్గు గనులు, ఇనుప ఖనిజ, సున్నపురాయి లేక ఇతర ఖనిజ సంపదకలిగిన భూమిని లేదా కొంత భాగముగల భూమి త్రవ్వబడిన లేదా తొలగించబడిన లేదా ప్రాజెక్టు నిర్మాణము కొరకు ఉపయోగించుచున్న భూమిని భూసేకరణ చేయరాదు. ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ) సీతారామా ఎత్తిపోతల ప్రాజెక్ట్, పాల్వంచ వారి కార్యాలయంలో భూసేకరణకు సంబంధించిన భూముల ప్లానును కార్యాలయము పని చేయు దినములలో తనిఖీ చేసుకొనవచ్చును.

సం/- బి.శివాజీ ప్రత్యేక ఉపకలెక్టర్ (భూసే) (అభా), సీతారామా ఎత్తిపోతల ప్రాజెక్ట్, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా | సం/- కె.వెంకటేశ్వర్లు అదనపు కలెక్టర్ (రెవిన్యూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా | సం/- అనుదీప్ దూరిశెట్టి కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

DIPR NO: 310/LA/PP/Advt/Pub/2023-24

వార్త

మనిషి తన చిత్తంలోని ప్రవృత్తులను నియంత్రించుకొని, తన వశంలో ఉంచుకోవడమే యోగం.

-పతంజలి

# చట్టం చుట్టమైతే అరాచకమే!

కుల, మత,వర్గ,లింగ విభేదాల్లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు మన పెద్దలు.ఎంతో వ్యయప్రయాసాలకు ఓర్చిసుదీర్ఘ చర్చలు, అధ్యయనాల అనంతరం రూపొందించిన మన రాజ్యాంగాన్ని నిష్పక్షపాతంగా అమలుచేస్తారనిఆశించారు. కానీ దురదృష్టవశాత్తు వాటిని త్రికరణశుద్ధిగా అమలు చేయాల్సిన కొందరు అధికారులు,రాజకీయనేతలు ఒత్తిడికి లొంగో, దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటారని ఆనాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారేమో. ఫలితంగా వందలాది మంది కరుడుగట్టిన నేరస్తులు,ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వైట్ కాలర్ నేరస్తులు మద్యం సేవించి పగలురాత్రి అనకుండా రోడ్లపైకి వచ్చి ఇష్టానుసారంగా వాహనాలను నడుపుతూ అమాయకులను బలి తీసుకుంటున్న కిరాతకులు ఎందరో శిక్షలనుండి తప్పించుకోగలుగుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తుజరిపి పటిష్టంగా రికార్డులు తయారుచేసి తిరుగులేని సాక్ష్యాలతో న్యాయస్థానాల్లో నేరాలను రుజువుచేయడంలో ఘోరంగా విఫలమవుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినతర్వాత కొంతమేరకుశిక్షల శాతం పెరిగినా ఇంకా ఆశించిన స్థాయిలో నేరస్తులకు శిక్షలు పడడంలేదు. ఎందరో కరుడుగట్టిన నేరస్తులు సైతం స్వేచ్ఛగా బయటకు రాగలుగుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావంవల్ల దర్యాప్తు సక్రమంగా నడవకపోతే మరికొన్ని సందర్భాల్లో కొందరు అధికారులు కేసులు వీగిపోయేలా రికార్డులు తయారు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇంకొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలుపడి కోర్టులముందు నేరాన్నిరుజువు చేసేందుకు సర్వం సిద్ధం చేసినప్పుడు పాలకులే ఏకంగా కేసులను ఉపసంహరిస్తున్నారు.న్యాయస్థానాల వరకుపోకుండా మోకాలొడ్డుతున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఇలాంటి ప్రభుత్వ చర్యలు సమర్థవంతంగా దర్యాప్తుచేసే అధికారుల్లో నిస్పృహ పెంచుతున్నది. దీనికితోడు ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలు కాలానుగుణంగా సవరించాలనే పోలీసు అధికారులవాదన కూడా సమంజసమే. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత చట్టాలకు ఎన్నోసవరణలు చేశాం, చేసుకుంటూనే ఉన్నాం. కానీ ఐపిసి,సిఆర్‌పిసి చట్టాల విషయంలో సమగ్రంగా అధ్యయనం చేసి నేటి పరిస్థితులకు అనుగుణంగా తీర్చిదిద్దలేకపోతున్నారు. అప్పుడప్పుడు సమీక్షలు,చర్యలు జరుగుతూనే ఉన్నాయి. అయితే ఉన్న చట్టాలను, నిబంధనలను ఏ మేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారన్నదే ప్రశ్న. ధనిక, పేద అని తేడాలేకుండా ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరించ గలుగుతున్నారనేదే ముఖ్యం. ఏ అండలేని నిరుపేదలు పోలీసుస్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆర్థిక, అంగ,రాజకీయ బలం ఉంటే ఎలాంటి నేరాల నుంచి అయినా తప్పించుకోవచ్చనే నమ్మకం రానురాను పెరిగిపోతుండడం దురదృష్టకరం.అందుకే పట్టపగలు వందలాది మంది ప్రజలు చూస్తుండగా హత్యలు చేయడానికి వెనుకాడడంలేదు. దేశవ్యాప్తంగా ఇలాంటి నేరాలకు అదుపు లేకుండాపోతున్నది.మరోకపక్క మాదకద్రవ్యాల వ్యాపారం ఊహించని విధంగా విస్తరించిపోతున్నది. ఈ మాదకద్రవ్యాల వినియోగంలో ముఖ్యంగా యువతలో నేరస్వభావం పెరిగిపోతున్నది. హత్యలకు,అత్యాచారాలకు అంతే లేకుండాపోతున్నది. అసలు ఆ మత్తులోవారు ఏంచేస్తున్నారో వారికే తెలియడం లేదు. అలాని ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. కేసులు పెడుతున్నారు.అరెస్టులు చేస్తున్నారు. జైళ్లకు పంపుతున్నారు. ఇవి ఆగడం లేదు. జైళ్లకు వెళ్లినవారు తిరిగి వచ్చి రెట్టింపు స్థాయిలో అదే వ్యాపారం చేస్తున్నారు. కోట్లాది రూపాయల విలువ చేసే ఈ మాదకద్రవ్యాలు, గంజాయి పట్టుబడుతున్నదంటే ఏస్థాయిలో జరుగుతున్నదో అర్థంచేసుకోవచ్చు.ఇక గంజాయి సాగు యేడాదియేడాదికి విస్తరించిపోతున్నది.అసలు గంజాయి సాగుచేయకూడదనే విషయం తమకు తెలియదని,ఈ ఒక్కసారి తాముచేసిన గంజాయి పంటను ధ్వంసం చేయవద్దని ఎక్సైజ్ అధికారులపై గిరిజనులు తిరగబడుతున్న సంఘటనలు విస్మయం కలిగిస్తున్నాయి. ఆ అమాయకగిరిజనులు పాత్రధారులే. వారి వెనుక ఉన్న సూత్రధారులను బయటకు లాగలేకపోతున్నారు.చట్టంలో ఉన్న లోపాలే ఉపయోగ పడుతున్నాయనే వాదనను కొట్టివేయలేం.ఇక దేశంలో అనేక భోగస్ ఫైనాన్స్ కంపెనీలు, చిట్‌ఫండ్‌లుపెట్టి కోట్లాది రూపాయలు అమాయకుల కష్టార్జితాన్ని కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలంపాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయంచేసేవారు లేక బాధితులవేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు కూడాఉన్నాయి. దేశవ్యాప్తంగా గతపదేళ్లలో ఎన్నివేలకోట్లరూపాయలు ఫైనాన్స్ కంపెనీలు ప్రజలను మోసంచేసి దోచుకున్నాయో లెక్కకు అందదు.ఇందులో రికవరీమాట ఎలాఉన్నా నిందితుల్లో పదిశాతంమందిపై కూడా చర్యలుతీసుకున్న దాఖలాలు లేవు.ఇరవైఐదు లక్షలరూపాయల నుండి ఐదారు వందల కోట్లరూపాయలవరకు మోసంచేసిన ఫైనాన్స్ కంపెనీల యాజమాన్యాలపై చర్యలుతీసుకోవడంలో, నిందితులను పట్టుకొని న్యాయస్థానాలముందు నిలబెట్టి నేరాన్ని రుజువుచేసి బాధితులకు న్యాయం చేయడంలో విఫలమవుతున్నారు.నేరాలు పెరుగుతున్నా ఆస్థాయిలో నేరస్తులకు శిక్షలుపడడం లేదనే విషయం రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. నేరాలకు పాల్పడితే ఎంతటిపెద్దవారైనా శిక్షలనుంచి తప్పించుకోలేని పరిస్థితులను కల్పించాలి.అటు డబ్బుకానీ, ఇటు పలుకుబడికానీ, రాజకీయ అండకానీ తమను రక్షించలేవనే భయం కలిగిన నాడే నేరాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది.

వృద్ధులు యుద్ధం ప్రకటిస్తే, పోరాడేది, మరణించేది మాత్రం యువకులే.



హెర్బర్ట్ హూవర్

అణుయుద్ధంలో విజయం సాధించాలంటే ఒక్కటే మార్గం. అసలు యుద్ధమే ఆరంభం కాకుండా చూడాలి.



బ్రాడ్లీ ఓమర్ నెల్సన్

# ప్రజావాక్కు



## ఆర్‌టిసి పరిస్థితి ఆగమేనా?

తెలంగాణ రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ మనుగడ ప్రశ్నార్థకమేనా. పదేళ్ల సొంత రాష్ట్రంలో సంస్థకి ఒరిగింది ఏమిటి? ఆర్‌టిసి కార్మికుల పాత్ర లేనిదే తెలంగాణ కల సాకారం అయ్యేదా అంటే ఉద్యమంలో పాల్గొన్న గడ్డిపోసని అడిగినా నిజం నిప్పులా చెప్తుంది. ఆర్‌టిసి కార్మికుల సమ్మెతోనే కదా ప్రజాజీవనం స్తంభించింది, కేంద్రానికి కనువిప్పు కలిగింది. ఉద్యమం తారాస్థాయికి చేరుకుంది. మరి ప్రభుత్వానికి ఎందుకు కనువిప్పు కలగడం లేదు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇస్తాఅన్నమాట మర్చిపోయినట్టున్నారు అధికారులు. 2015లో ఇచ్చిన 44 శాతం ఫిట్మెంట్‌ను ఇంకెన్ని రోజులు సాకుగా చూపిస్తారు. నాలుగేళ్లకు ఒకసారి జరగాల్సిన వేతన సవరణ ఎందుకు అమల్లోకి రావట్లేదు. రెండు పిఆర్‌సిలు బాకీపడి ఉన్నాయి. వాటి కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న కార్మికులగోడుప్రభుత్వాలకు అర్థమయ్యేదెలా? యూనియన్లను నిర్వీర్యం చేసి వెల్ఫేర్ కమిటీల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేసిందన్నది వాస్తవమనే చెప్పాలి.

-శ్రీకాంత్ చెర్వుగట్టు, తిరుపతి

## బిజెపితో ప్యాకేజీ అనగలరా?

ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని తెలుగుదేశం పార్టీతో పొత్తుకు సిద్ధపడుతున్న జనసేనఅధినేత చంద్రబాబుకు అమ్ముడుపోయారని, ప్యాకేజీ స్టార్ అని వైకాపా నేతలు వెకిలి వ్యాఖ్యలు చేస్తున్నారు.మరి జనసేన ఇప్పటికే బిజెపితో కలిసి ప్రయాణం చేస్తున్నవైనం అందరికీతెలుసు. ఈ వైకాపా నేతలు పవన్‌కళ్యాణ్ బిజెపికి అమ్ముడుపోయాడని వ్యాఖ్యానించగలరా? ముఖ్యమంత్రి గారు తరచూ కేంద్రహోంమంత్రిగారిని కలవడం ఎందుకో ప్రజలకు తెలియదా? విపక్షాలు ఏకమైతే తమకు ఓటమి తప్పదన్న భయంతో వైకాపా దిగజారుడు విమర్శలకు తెరతీసింది. ప్రజాబలం లేనప్పుడు సర్దుబాట్లు తప్పవు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## మహా విషాదం మళ్లీ జరగరాదు

ఒడిశాలో మూడు రైళ్లు ఢీకొనడం పెను ప్రమాదంలో 275 మందిమృతి చెందడం, 900మంది గాయాలపాలవ్వడం తీవ్ర విషాదకరం. ఆధునిక సాంకేతికత అందుబాటులో ఉన్న పెద్ద వ్యవస్థలో ఇలాంటిఘోరం చోటు చేసుకోవడం అనూహ్యం. ఈ దశాబ్దకాలంలో జరిగిన రైలు ప్రమాదాల్లో ఇదే తీవ్రమైనది. ఈ దుర్ఘటన వెనుక మానవ తప్పిదమా, కుట్రఫలితమా అన్నది తేల్చడానికి ప్రభుత్వం ఎంక్వయిరీ వేసింది. కారణమేదైనా ఒక భద్రతా వైఫల్యం ఖరీదు 275 మంది ప్రాణాలు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## టోల్ పన్నుల పెంపు!

దేశంలో రోడ్లు నిర్మించినందుకు తిరిగి రావలసిన పెట్టుబడిని లాభంతో సహా రాబట్టుకోవడానికి టోల్ పన్నులను వసూలు చేసే విధానంలో భాగంగా వాహనాల నుండి టోల్ పన్ను వసూలు చేస్తున్నాయి. అయితే ఈ జులై నుండి దేశంలో అన్ని టోల్‌ప్లాజాలరుసుము 20శాతం పెంచాలన్న ప్రభుత్వ నిర్ణయం అసమంజసంగా వుంది. ఇందువలన అన్ని వాహన సర్వీసుల ధరలుపెరిగి పేద,మధ్య తరగతిప్రజలపై ఆర్థికభారం పడుతుంది. వాస్తవానికి రోడ్లు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సెస పేరుతో ప్రతిలీటర్ పెట్రోల్‌పైన రూ.5, ప్రతి లీటరు డీజిల్‌పైన రూ.2 అదనంగా వసూలు చేస్తున్నారు. మౌలిక వసతుల అభివృద్ధి సెస్ వసూలు చేసిన తర్వాత మరలా టోల్‌పన్ను వసూలు చేయడం ఏ విధంగా న్యాయమో అర్థంకావడం లేదు. ఎన్ని సంవత్సరాలు లాభంతో కూడిన పెట్టుబడిని టోల్ పన్ను ద్వారా తిరిగి వసూలు చేసుకోవాలి అన్న అంచనా వేసి టోల్ ఛార్జీలు నిర్ణయించాలి. నిర్దిష్ట కాలపరిమితి తర్వాత టోల్‌పన్ను వసూళ్లను నిలిపివేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఆదేశాలతో సరి?

ఇక నుంచి ప్రతి సంవత్సరం మూడు నెలలు భూసార పరీక్షలు నిర్వహించాలని ముఖ్యమంత్రిగారు మూడునెలల క్రితం ఆదేశించారు.అయినా రాష్ట్రంలో ఎక్కడా భూసార పరీక్షలు నిర్వహిస్తున్న దాఖలాలు లేవు. ఈభూసార పరీక్షలు గత ప్రభుత్వంలో యేటా క్రమంతప్పకుండా నిర్వహించేవారు. రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చేవారు. వాస్తవం చెప్పాలంటే గత నాలుగు సంవత్సరాల నుంచి నామమాత్రంగా కూడా భూసార పరీక్షలు నిర్వహించడం లేదు. సిబ్బందికొరత, ప్రయోగశాలల్లో సదుపాయాలు మృగ్యం.ఇవేమీ సమీక్షించకుండా ఊరికే ఆదేశాలు ఇస్తే ప్రయోజనం లేదు. అధికారులు ముఖ్యమంత్రి మెప్పు కోసం లెక్కలుచెప్పడంతప్పవాస్తవాలు భిన్నంగా ఉంటున్నాయి.

-జి.రామకృష్ణ, కృష్ణాజిల్లా

## ఎన్నికల వాడావిడి

రాష్ట్రంలో ఎన్నికలు ఇప్పుడే అన్నట్లుగా ఎన్నికల వేడి, వాతావరణం ఊపందుకుంటున్నాయి. రాష్ట్రరాజకీయ పార్టీ అధ్యక్షులు వారి వారి పార్టీలలో అభ్యర్థుల ఎంపిక కోసం వివిధ రకాలైన సర్వేలునిర్వహించడం జరుగుతుంది. రాబోయే ఎన్నికల కోసం పార్టీ తరపున అభ్యర్థి నిలబెట్టడం కోసం ప్రజల అభిప్రాయం కార్యకర్తల సూచనలు, సలహాలు, అభ్యర్థి సెలక్షన్ కోసం పార్టీ ముఖ్య నాయకులు అధిష్టానం ఆశీర్వాదం కోసం పేర్లుపంపడం జరుగుతుంది.

-ఈదునూరి మహేష్, వరంగల్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పోషకాహారలోపం వ్యాధులకు మూలం!

*పనికి ఆహార పథకంలో అవినీతి, పేదలకిచ్చే సబ్సిడీ ఆహారభద్రత కార్డుల్లో అవినీతి, ఆహార అవసరాలు తీర్చుట గురించి అవకాశం కల్పించినా రైస్‌మిల్లర్ల మాయాజాలం వెరసి అవినీతి ఎందెందు వెతికినా అందందు కలదన్నట్టు అవినీతి బీజాలు మహావృక్షాలై పాలకుల ప్రజా స్వాస్థ్యవ్యవస్థను వెక్కిరిస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఒక సమగ్ర విధానమంటూ లేకపోవడంతో వ్యవసాయాన్ని సమాధిచేసి, ఉన్న వ్యవసాయంలోవాణిజ్య పంటలను ప్రోత్సహించింది. ప్రపంచ వేదికల్లో గొప్పలకుపోయే మన పాలకుల ఏలికలు వాస్తవ పునాదులపై నిలబడి,మాటల్లోకాకుండా ఆచరణతో కూడిన ఆహారభద్రత పరిష్కారానికి పూనుకోవాలి. అదే జాతీయ ప్రయోజనాలకు, జాతి ప్రయోజనాలకు శ్రేయస్కారం.*



రామ కిష్టయ్య సంగనభట్ల

ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవాన్ని మొట్టమొదటి సారిగా 2019లో ఘనంగా జరుపుకున్నారు. 'ది ఫ్యూచర్ ఆఫ్ ఫుడ్ సెఫ్టీ' అనే నినాదంతో జెనీవాలో అడిస్ అబాబా కాన్ఫరెన్స్‌లో ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలంటూ పిలుపునిచ్చారు. ప్రజల్లో ఆహార భద్రతపై మరింత అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ యేడాది కూడా ఈ దినోత్సవాన్ని సరికొత్త థీమ్‌తో ఘనంగా నిర్వహించనున్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ సహకారంతో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తుంది. ఆహార భద్రత అనేది ప్రభుత్వాలు, ఉత్పత్తిదారులు, వినియోగదారులు మధ్య భాగస్వామ్య బాధ్యత. అంతేకాదు మనం తీసుకునే ఆహారం సురక్షితమైనదేనా అని నిర్ధారించడంలో రైతు నుంచి కూలివరకు ప్రతిఒక్కరి పాత్ర ఉంది. ఆహార భద్రత కోసం తగు చర్యలు తీసుకునేలా ప్రపంచ దేశాలను ప్రోత్సహించడం, ఆహార కొరత సమస్య ఉత్పన్నం కాకుండా చూడడం, ప్రజలు రకరకాల వ్యాధులను ఎదుర్కొనేలా వారికి పౌష్టికరమైన ఆహారం అందుబాటులో ఉండేలా చేయడం వంటివి తమ ప్రధాన ఎజెండాగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ పేర్కొంది. ఈ రోజుల్లో అన్నం విలువ కొంత మందికే తెలుస్తుంది. ఎందుకంటే అన్నం తినేవాడి కన్నా దానిని పండించే వారికే దాని విలువ తెలుస్తుంది. ఆహారం పారేయడానికి ఒక్క నిమిషంచాలు. కానీ ఆ ఆహారాన్ని పండించడానికి కనీసం మూడు నెలలు పడుతుంది. ఆ విషయం తెలియక చాలా మంది దానిని వృధా చేస్తారు. దీనికి సంబంధించే అంటే ఆహార భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈ రోజున ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం జరుపుకుంటారు. ఒకరు రోజంతా కష్టపడి కూలి పనులు చేసి డబ్బుసంపాదిస్తారు. ఇంకొకరు రోజంతా ఎసి గదుల్లో కంప్యూటర్ల ముందు కూర్చొని కుస్తీ పడతారు. ఎవరు ఎలా కష్టపడినా కడుపు నింపుకోవడానికి కోటి విద్యలు కూటి కొరకే అని మనపెద్దలు ఎప్పుడో చెప్పారు.ముందు కడుపు నిండాకే మనిషి మరో దాని గురించి ఆలోచిస్తున్నాడు. ప్రస్తుతం కనీస అవసరాల కిందకి చాలా వచ్చాయి. ఎన్ని ఆ జాబితాలో చేరినా మొదటిస్థానంలో ఆహారమే ఉంటుంది. ఎందుకంటే ఆహారం లేకుండా సృష్టిలో ఏ ప్రాణి జీవించలేదు కాబట్టి. కానీ ప్రస్తుత రోజుల్లో మనుషులు లక్షల రూపాయలు సంపాదిస్తున్నా కూడా కడుపు నిండా భోజనం చేయడం లేదు. బరువు పెరుగుతామనో, లావు అయిపోతామనో ఇలా కారణాలు చెబుతున్నారు. కొందరేమో తినడానికి తిండిలేక అవస్తలు పడుతున్నారు. ఈ రెండు కారణాల వల్ల పోషకాహార లోపాన్ని ఎదురుకుంటున్న వారు చాలా మంది ఉన్నారు. అలాగే వ్యాధులబారిన పడకుండా ఎలాంటి ఆహారం తినాలనే విషయాలపై అవగాహన అవసరం. ఆహారం కలుషితమయ్యేందుకు, తద్వారా అనారోగ్యం కలిగేందుకు బ్యాక్టీరియా, వైరస్, పరాన్నజీవులు కారణం. అధిక మోతాదులో వాడే రసాయనిక ఎరువులు, నిల్వ చేసేందుకు, రుచి కల్పించేందుకు ఉపయోగించే రసాయనాలు కూడా చేటు చేసేవే.



ఎలాంటి జబ్బుల బారినపడకుండా ఉండేందుకు అవసరమైన ఆహారం తీసుకోవాలి.పండ్లు, కూరగాయలు, పప్పుధాన్యాలతో పాటు గింజలు, విత్తనాలు, పల్లీలు, శనగలు, ఉలవలు, బొబ్బర్లు, జీడిపప్పు, బాదంపప్పు, వాల్‌నట్స్ వంటివి ప్రతిరోజూ తీసుకోవాలి. భారతీయులు రోజూ కనీసం 400 గ్రాముల కూరగాయలు, పండ్లు తీసుకోవాలని భారత పోషకాహార సంస్థ చెబుతోంది.రాగులు, జొన్నలు, వరి, గోధుమ వంటి ధాన్యాన్ని కూడా ఎక్కువగా తీసుకోవాలి. మరీ ప్రత్యేకంగా కొవ్వులు,చెక్కర, ఉప్పు, వాడకాన్ని చాలా తక్కువ వాడటం ఉత్తమం. 50 శాతం కేలరీలు అందిస్తున్న పంటలు ఎనిమిది రకాలు ఉన్నాయి.బార్లీ,బీన్స్, వేరుశనగ, మొక్కజొన్న, వరి, జొన్న ,గోధుమలు వీలైనంత ఎక్కువగా ఆహారంలో భాగంగా చేసుకోవాలి. బయట లభించే ఆహారాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఫాస్ట్‌ఫుడ్ అసలు తినకపోవడం చాలా మంచిది. చిన్నారులకు కనీసం 9 నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలి. పుట్టగానే డబ్బాపాలను అలవాటు చేస్తే అప్పటి నుంచే వారిలో పోషకాహారం లోపం తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారం తీసుకోవడంతోపాటు తగినంత వ్యాయామం చేయడం కూడా చాలా అవసరం. మన భూమి మీద మనిషి తినగలిగే మొక్కల జాతుల సంఖ్య దాదాపు 30వేలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 852 మిలియన్ల మంది దీర్ఘకాలంగా అతి పేదరికం కారణంగా ఆకలితో అలమటిస్తున్నారు. ఈ సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. అందుకు కారణాలు అనేకం. విపరీతమైన జనాభా పెరుగుదల, వాతావరణ మార్పు, ఆహార ధాన్యాలను జీవ ఇంధనాల కోసం ఉపయోగించడం, మౌలిక ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గించి లాభదాయకమైన వాణిజ్య పంటలవైపు మొగ్గు చూపడం. ఇలా ఎన్నోకారణాలు. వీటి పర్యవసానంగా ఆహార ధాన్యాల ధరలు అందుబాటులోకి లేనంతగా పెరగడం మరో సమస్య. ప్రపంచ జనాభాలో దాదాపు సగం పట్టణాలు, నగరాలలో జీవిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70శాతం కంటే ఎక్కువ మంది పల్లెల్లో నివసిస్తున్నారు. అయినా అనేక కారణాల వల్ల వ్యవసాయం కుంటుపడింది. ఆఫ్రికాలో కొన్ని దేశాలలో కరువు నిత్యం తాండవిస్తూనే ఉంది. ఆసియాలో దాదాపు 60 శాతం జనాభా పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. అదే ఆఫ్రికాలో ఆ శాతం 70 శాతం దాటింది. దాదాపు 22 దేశాలలో (వాటిలో 16 ఆఫ్రికాలోనే) పోషకాహార లోపం 35 శాతం దాటిందని తేలింది.భారతావనిలో విస్తారమైన కోట్లాది ఎకరాల భూములుండి, లక్షలాది ఎకరాల పంటభూములలో పప్పు ధాన్యాలు, తదితర ఆహారధాన్యాలతో విలసిల్లింది.ఆహార ధాన్యాల ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచిన మనదేశం స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, పాలకుల పేదరిక నిర్మూలనా పథకాలు, ఎన్నో పంచవర్షప్రణాళికలు ప్రవేశపెట్టినా ఈ ఏడు దశాబ్దాల్లో పేదరికం ఆకలి తీర్చలేదు. పేదలు దరిద్రులుగా, ధనికులు బిలియనీర్లు, ట్రిలియనర్లు కావడానికి ఉపయోగపడ్డాయి తప్ప సగటు మనిషి ఆకలి తీర్చడంలో విఫలమయ్యాయి. దేశస్థూల జాతీయాదాయం చూపించంకలు గుద్దుకుంటున్న పాలకులు జాతీయాదాయంతోపాటు జాతులకు ఆహార భద్రత కల్పించడంలోవిఫలమయ్యారు. దీనికి ఉదాహరణ పనికి ఆహార పథకంలో అవినీతి, పేదలకిచ్చే సబ్సిడీ ఆహారభద్రత కార్డుల్లో అవినీతి, ఆహార అవసరాలు తీర్చుట గురించి అవకాశం కల్పించినా రైస్‌మిల్లర్ల మాయాజాలం వెరసి అవినీతి ఎందెందు వెతికినా అందందు కలదన్నట్టు అవినీతి బీజాలు మహావృక్షాలై పాలకుల ప్రజా స్వాస్థ్యవ్యవస్థను వెక్కిరిస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఒక సమగ్ర విధానమంటూ లేకపోవడంతో వ్యవసాయాన్ని సమాధిచేసి, ఉన్న వ్యవసాయంలోవాణిజ్య పంటలను ప్రోత్సహించింది.ప్రపంచవేదికల్లో గొప్పలకుపోయే మన పాలకుల ఏలికలు వాస్తవ పునాదులపై నిలబడి,మాటల్లోకాకుండా ఆచరణతో కూడిన ఆహారభద్రత పరిష్కారానికి పూనుకోవాలి. అదే జాతీయ ప్రయోజనాలకు, జాతి ప్రయోజనాలకు శ్రేయస్కారం.●

# రైల్వేలో టెక్నాలజీ సరే.. భద్రత కూడా ముఖ్యమే

డి.రాంబాబు

రోడ్డు, రైలు, ఆకాశమార్గం ఈ మూడింటిలో ఏది సేఫ్ జర్నీ అంటే అందరూ రైలు ప్రయాణమే సురక్షితమని చెబుతారు. బొగ్గుతో నడిచే స్థాయి నుంచి బుల్లెట్ వేగంతో దూసుకుపోయే వేగంతో మన దేశ రైల్వేరంగం సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంది. టెక్నాలజీలో ఇతర దేశాలతోపాటు సమానంగా ఎదిగినా, ఇదే సమయంలో ప్రయాణికుల భద్రత (సేఫ్టీ)కి ఉన్న ప్రాధాన్యతపై ఇప్పుడు సర్వత్రా సందేహాలు, అనుమానాలు, ఆందోళనలు మొదలవుతున్నాయి. ఎందుకంటే జూన్ 2 శుక్రవారం సాయంత్రం ఒడిశాలో (బాలాసోర్)లో జరిగిన రైలు ప్రమాదం మనదేశ చరిత్రలోనే అత్యంత ప్రమాదకరమని, తీవ్ర విషాద సంఘటనని తెలుస్తోంది. చిన్న ప్రమాదం జరిగితేనే దాని వెనుక ఉన్న కోణాల గురించి ఆలోచనలు, అభిప్రాయాలు రేకెత్తుతాయి.కానీ ఒడిశా రైలు దుర్ఘటనలో మృతుల సంఖ్య 300పైనే ఉండటం కలవరపాటుకు గురిచేస్తోంది.సంఘటనపై రైల్వేశాఖ సమగ్ర దర్యాప్తుజరిపి నివేదికలు తప్పక అందచేస్తోంది. కానీ ఎవరూ తీర్చలేని, పూడ్చలేని భారీ ప్రమాదమనే చెప్పాలి. ఏదేమైనా ఒక చిన్న తప్పిదంవల్లే భారీ ప్రమాదం జరిగిందని చెప్పాలి. టెక్నాలజీ ఇంత అభివృద్ధి చెందిన తరుణంలో ఇటువంటి భారీ నష్టం సంభవించడం ఎవరికీ మింగుడుపడడం లేదు. కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ మెయిన్ లైన్‌లో సిగ్నల్ ఉండగా, లూప్‌లైన్‌లోకి దూసుకుపోయి ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొట్టింది. ఆ సమయంలో గూడ్స్ రైలు అక్కడ ఎందుకు ఉంది? గతంలో రైల్వేశాఖ చేసిన ప్రకటనకు ఈ ప్రమాదానికి పొంతనలేదనే చెప్పాలి. ఎందుకంటే ఒకే లైన్‌లో కొంత పరిధిలో పొరపాటును రెండు రైళ్లువస్తే వాటికవే ఆగిపోతాయని గతంలో రైల్వేశాఖా మంత్రి కూడా ప్రకటించారు. కానీ గూడ్స్



ట్రైన్ ఆగివున్న లూప్ లైన్‌లోకి అతివేగంగా వెళ్తున్న కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ఎందుకు వెళ్లింది? ఈ ప్రమాదంలో పక్క ట్రాక్‌పై కోరమండల్ రైలు భోగీలు పడినప్పుడు ఆ ట్రాక్‌పై వస్తున్న బెంగళూరు, హౌరా ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి గురికావడం వల్ల మరింత నష్టం చేకూరింది. కనీసం హౌరా ఎక్స్‌ప్రెస్ ట్రైన్ రాకుండా నిరోధించడంలో కూడా వ్యవస్థ విఫలమైందా? అనే సందేహాలు వినబడుతున్నాయి. రూ.వందల కోట్ల వ్యయంతో టెక్నాలజీని అభివృద్ధి చేస్తే ఈ ప్రమాదంలో కూడా మృతులు, గాయపడిన వారి సంఖ్య వందల్లోనే ఉండడం విచారకరం. ఏదేమైనా టెక్నాలజీకి ప్రాధాన్యత ఇచ్చినప్పుడు ప్రయాణీకుల భద్రతకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పాలి. రైలు ప్రయాణీకుల్లో మరింత ఆత్మస్థైర్యం పెరిగేలా, భవిష్యత్‌లో ఇటువంటి దురదృష్టకమైన సంఘటనలు జరగకుండా టెక్నాలజీని వినియోగించుకోవాలని విజ్ఞులు సూచిస్తున్నారు. ఒడిశా ప్రమాదం మానవ తప్పిదమా? కాదా అనేది విచారణలో తేలుతుంది. ఘటన జరిగిన 24 గంటల్లో ప్రధాని మోడీ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించడం వల్ల క్షతగాత్రులకు మరింత మేలైన వైద్యసేవలు జరుగుతాయనే చెప్పాలి. ఇందులో ప్రభుత్వాలు ఎంత పరిహారం బాధిత కుటుంబాలకు ఇచ్చినా పోయిన ప్రాణాలను వెలకట్ట లేం. కాకపోతే రైలు ప్రయాణం సురక్షితమే అనే నమ్మకాన్ని తీసుకువచ్చే టెక్నాలజీ వినియోగంలో ఉండాలన్నది ప్రయాణికుడి అభిప్రాయం. భారతదేశాన్నే కాదు యావత్ ప్రపంచాన్ని కూడా కదిలించిన ఈ సంఘటనలో గాయపడిన బాధితులను ఆదుకోవాలి. ఈ ప్రమాదానికి రాష్ట్ర ప్రభుత్వాలే కాదు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి చనిపోయిన వారందరికీ నష్టపరిహారం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలి. అదే విధంగా ప్రమాదంలో గాయపడిన వారందరికి వైద్యఖర్చులను ప్రభుత్వమే భరించి వారి కుటుంబాలకు భరోసా కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆయా రాష్ట్రాల మృతుల బాధితుల కుటుంబాలను ఆదుకోవాలి. ●

# రాజకీయాల్లో చేనేతవర్గాలకు చోటులేదా?



శిరందాసు నాగార్జున రావు

ఆంధ్రప్రదేశ్‌లో చేనేత వర్గాల ఐక్యతకు తోడు రాజకీయ మార్పుల నేపథ్యంలో ఆ వర్గాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. రాష్ట్రంలో ప్రస్తుతం మూడు లక్షల మంది ప్రత్యక్షంగా, 8 లక్షల మంది పరోక్షంగా చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. రాష్ట్రంలో పద్మశాలీయులతోపాటు 19 చేనేత కులాలకు చెందిన వారు 75 లక్షలకుపైగా ఉన్నారు. వ్యవసాయం తరువాత అతి ఎక్కువ మందికి ఉపాధి కల్పించేది చేనేత రంగం. అయినా వారికి చట్టసభలలో తగిన స్థానం కరువైంది. జనాభా ప్రాతిపదికన వారికి కనీసం 20 శాసన సభస్థానాలు దక్కాలి. రాష్ట్రంలోని 175 మంది శాసన సభ్యుల్లో చేనేత కులాల నుంచి ఒక్కరు కూడా లేరు. రాష్ట్రంలో ఉన్న రెండు ప్రధాన కులాలవారే పోటీపడడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. శతాబ్దాలుగా చేనేతకు, చేనేత కులాలకు ప్రసిద్ధి చెందిన మంగళగిరి శాసనసభా స్థానం నుంచి కూడా గత ఎన్నికల్లో ఆ రెండు కులాలవారే పోటీపడ్డారు. కర్నూలు నుంచి డాక్టర్ శింగరి సంజీవ్‌కుమార్ ఒక్కరే లోక్‌సభ సభ్యులుగా ఎన్నికయ్యారు. అంటే చేనేత వర్గాలకు ఎంత అన్యాయం జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. దానికి ప్రధాన కారణం చేనేత కులాల మధ్య ఐక్యత లేకపోవడం, నాయకత్వం లోపం. ఈ కులాల నుంచి ముఖ్యంగా చేనేత వృత్తికి చెందినవారు ఎమ్మెల్యేలుగా లేకపోవడంతో చేనేతపై అవగాహనలేని ఇతర కులాల వారు చేనేతశాఖా మంత్రులు అవుతున్నారు. అందువల్ల చేనేత రంగం అభివృద్ధి కుంటుపడుతోంది. చేనేత కులాల వారు, చేనేత కార్మికులు ఆర్థికంగా, వృత్తిపరంగా అభివృద్ధి చెందడానికి అవకాశం లేకుండాపోయింది. చేనేత ఉత్పత్తుల మార్కెటింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టేవారులేరు. వారి సమస్యలను ఇతర కులాలు, వృత్తులకు చెందిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల ద్వారా పరిష్కరించుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. వీరి సమస్యల పరిష్కారం పట్ల వారు ఆసక్తి చూపించే అవకాశాలు చాలా తక్కువ. చేనేత వృత్తికి సంబంధించిన నూలు, సిల్క్ రంగులు, రసాయనాలు ముడిసరుకులు వంటి వాటి ధరలు, చేనేత ఉత్పత్తులు, అమ్మకాలు ఎగుమతులు, పన్నులు సబ్సిడీలు, సౌకర్యాలు, వంటి సమస్యలు తెలుసుకోవడానికి వారికి సమయం ఉండదు. ఈకారణంగా కూడా చేనేత సమస్యలు రోజురోజుకు పేరుకుపోతున్నాయి. ఈ రంగం నుంచి రాజకీయంగా నాయకత్వం లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. అతి కొద్దిమంది మాత్రమే ఈ రంగం నుంచి రాజకీయంగా ఎదిగారు. రాజకీయ, అధికార భాగస్వామ్యం కోసం చేనేత వర్గాల బలం ఇంకా పెరగవలసి ఉంది. ఆ విషయాన్ని చేనేత కులాలు గుర్తించాయి. అందరినీ ఏకం చేసి ఒక్కతాటిపైకి తీసుకురావడానికి చేనేత సంఘాలు ప్రయత్నిస్తున్నాయి. రాష్ట్రంలో పద్మశాలి, దేవాంగ, జాండ్ర, పట్టుశాలి, సాలి, స్వకులశాలి, కురిమిసెట్టిశాలి, సేనాపతులు, కైకాల, కర్ణభక్తులు, తొగలశలీలు,



తొగుల వీరక్షత్రియ, కరికాల భక్తులు, సాధనాసూరులు, అచ్చుకట్లవాళ్లు, దూదేకుల , కైనాల, కుర్ని, ఖత్రి, నీలి, నీలకంఠి, కోష్ఠి, నక్కల, పట్కార్, కైకోలన్, సెంగుండం, సెంగుంతర్, సాలివన్, నెస్సి మొదలైన దాదాపు 19కులాల వారు ఉన్నారు. ఈ కులాల్లో అధిక కులాలు అత్యంత వెనుకబడిన కులాల జాబితాలో ఉన్నాయి. కొన్నికులాల వారి పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. రాజకీయ నాయకులు పెద్దగా వారిపట్ల దయచూపరు. కొంత మంది ఉన్నతాధికారులు వారి సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నిస్తుంటారు. చేనేత నేతలు ప్రగడ కోటయ్య, దామర్ల రమాకాంతరావు, కొండాలక్ష్మణ్ బాపూజీ, పుచ్చల సత్యనారాయణ, గోలి వీరాంజనేయులు వంట వారి తర్వాత ఈ రంగం కోసం పోరాడే నేతలు తగ్గిపోయారు. ఎపిలో ప్రస్తుతం ఉన్న నేతలలో కొందరికి చేనేత రంగంతో నేరుగా సంబంధం లేదు. ముఖ్యంగా చేనేత వృత్తి, కార్మికుల సమస్యల పట్ల అవగాహన కలిగిన, పోరాట సామర్థ్యం కలిగినవారు తక్కువ మంది ఉన్నారు. చేనేత వర్గాల తరపున బలంగా పోరాడే వారిసంఖ్య ఇంకా పెరగవలసి అవసరం ఉంది. చేనేత వర్గాల నుంచి ఒక్కరు కూడా ప్రజాప్రతినిధిగా గెలవకపోతే ఏ ప్రభుత్వంలో కూడా మంత్రి పదవి ఇచ్చే అవకాశం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా చేయగలిగింది ఏమీలేదు. చేనేత కులాల వారికి పరిస్థితి పూర్తిగా అర్థమైంది. తమ కులాల నుంచి శాసనసభ్యులను గెలిపించుకోకపోతే పరిస్థితి ఇంకా దిగజారుతుందని వారు గ్రహించారు. ఈ నేపథ్యంలో చేనేత కుల సంఘాలు పునరేకీకరణ అవసరాన్ని గుర్తించాయి. గతంలో క్రియాశీలకంగా ఉన్న వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్‌తోపాటు ఇతర చేనేత కుల సంఘాలను బలోపేతం చేయడం ద్వారా రాజకీయంగా ఎదగడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. రాజకీయాలకు అతీతంగా కలసి పనిచేయాలని తీర్మానించారు. అన్నిచేనేత కులాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి రాజకీయ అధికారంలో భాగం చేజిక్కించుకోవడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారు. రాష్ట్రంలోని దాదాపు 35 చేనేత సంఘాలను కలిపే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దానికి తోడు రాష్ట్రంలోని ప్రధాన రాజకీయపార్టీలు వైసీపీ, టిడిపి కూడా చేనేత వర్గాలను, వారి ఓట్ల శాతాన్ని గుర్తించాయి. దాంతో గత ఎన్నికల్లో వైసిపి టికెట్ కేటాయించడంతో డాక్టర్ శింగరి సంజీవ్ కుమార్ కర్నూలు నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. మురుగుడు హనుమంతరావు, పోతుల సునీతలను వైసీపీ శాసనమండలి సభ్యులుగా చేసింది. అలాగే చిల్లపల్లి మోహనరావుని, ఆ తర్వాత గంజి చిరంజీవిని ఆప్కో ఛైర్మన్లుగా చేసింది.మరోపక్క పంచుమర్తి అనురాధను శాసనమండలి సభ్యురాలిగా టిడిపి గెలిపించుకుంది. రాష్ట్రంలో 45 శాసనసభ నియోజకవర్గాల్లో గెలుపు, ఓటములు నిర్ణయించగల స్థితిలో చేనేత కులాల వారు ఉన్నారు. ఈ పరిస్థితులను గమనించి 2024 ఎన్నికల్లో ఇరుపార్టీలు పోటీపడి మరీ చేనేత వర్గాలకు టికెట్లు ఇచ్చే అవకాశంఉంది. ఎవరికి వారు చేనేత వర్గాలను తమవైపునకు తిప్పుకునే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. దీనిని సద్వినియోగం చేసుకొని రాజకీయంగా ఎదగాలన్న ప్రయత్నంలో చేనేత కులాలవారు ఉన్నారు. కాగా 15 శాసనసభ, 5 లోక్‌సభ స్థానాలను కేటాయించాలని వారు రాజకీయపార్టీలను డిమాండ్ చేయాలని నిర్ణయించుకుంటున్నట్లు తెలుస్తోంది. చేనేత వర్గాలు, కులాలు, సంఘాల ఐక్యతను కొనసాగిస్తూ, ఎన్నికలలో పోటీ చేసే చేనేత కులాల వారికి పార్టీలతో సంబంధం లేకుండా సంపూర్ణ మద్దతు పలకడానికి, ఆర్థికసహాయం అందించడానికి కూడా ఆయా సంఘాలు సిద్ధంగా ఉన్నాయి. ●

# భారత్ నేవీ మరో ఘనత



## నీటిలోని లక్ష్యాన్ని ఛేదించిన స్వదేశీ టార్పెడో

**న్యూఢిల్లీ, జూన్ 6:** భారత నౌకాదళం అమ్ములపొదిలోకి మరో కొత్త అస్త్రం చేరబోతోంది. స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన భారీ టార్పిడోనే నేవీ మంగళవారం పరీక్షించింది. నీటిలోపల ఉన్న లక్ష్యాన్ని ఈ టార్పిడో విజయవంతంగా ఛేదించింది. ఇందుకు సంబంధించిన విడియోను నేవీ ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది. 'నీటి అడుగున ఉండే లక్ష్యాలను కచ్చితంగా ఛేదించగల ఆయుధాల కోసం నేవీ, డిఆర్‌డివో సాగిస్తున్న అన్వేషణలో ఇదో కీలక మైలురాయి. స్వదేశీ సాంకేతికతతో రూపొందించిన హెవీ వెయిట్ టార్పిడోతో నీటిలోని లక్ష్యాన్ని ధ్వంసం చేశాం. ఆత్మనిర్భరతలో భాగంగా భవిష్యత్తులో మా పోరాట సంసిద్ధతకు ఇది నిదర్శనం' అని నేవీ రాసుకొచ్చింది. అయితే ఈ టార్పిడో పేరును గానీ, ఇతర ఫీచర్లను గానీ నౌకాదళం ఇప్పుడే బయటపెట్టలేదు. హిందూ మహా సముద్రంలో చైనా కారణంగా ముప్పు పెరుగుతున్న వేళ, నేవీ ఈ ప్రయోగం చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా ఇప్పటికే భారత నౌకాదళానికి వరుణాస్త్ర అనే అధిక బరువు గల టార్పిడో ఉంది. ఇది స్వయం చోదిత, నీటి అడుగు నుంచి ప్రయోగించే క్షిపణి. 30 కిలోమీటర్ల దూరంలో ఉండే లక్ష్యాలను ఛేదించేందుకు జలాంతర్గామి నుంచి శత్రునౌకల పైకి దీన్ని ప్రయోగిస్తారు.

# కాంగ్రెస్‌కు షాకివ్వబోతున్న సచిన్ పైలట్

## 11న కొత్త పార్టీ?



**జైపూర్, జూన్6:** మరో నాలుగైదు నెలల్లో ఎన్నికలుజరగనుండగా రాజస్థాన్ కాంగ్రెస్‌లో అసమ్మతి సెగలు రగులుతూనే ఉన్నాయి. ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్, మాజీ డిప్యూటీ సిఎం సచిన్‌పైలట్ మధ్య గత నాలుగేళ్లుగా జరుగుతున్న ఆధిపత్యపోరు చల్లార్చడానికి అధిష్టానం చేస్తున్న ప్రయత్నాలు అంతగా ఫలించడంలేదు. ఈ నేపథ్యంలో సచిన్‌పైలట్ సొంత కుంపటి పెట్టుకోవడానికి సిద్ధమైనట్లు ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఆయన కాంగ్రెస్‌తో తెగదెంపులు చేసుకుని, కొత్త పార్టీని ప్రకటించబోతున్నట్లు తెలుస్తోంది. ఇందుకు ముహూర్తం జూన్11గా నిర్ణయించినట్లు సమాచారం. గత ఎన్నికల సమయంలో రాజస్థాన్ కాంగ్రెస్ పిసిసి చీఫ్‌గా ఉన్న సచిన్‌పైలట్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించారు. తనకు సిఎం పదవి దక్కుతుందని భారీగా ఆశలు పెట్టుకున్న సచిన్‌కు హైకమాండ్ మొండిచేయి చూపింది. అశోక్ గెహ్లాట్‌కు కట్టబెట్టడంతో అప్పటి నుంచి అసంతృప్తితో రగిలిపోతున్నారు. 2020లో తిరుగుబావుటా ఎగురవేసి తన వర్గం ఎమ్మెల్యేలు 17 మందితో క్యాంపు రాజకీయాలకు తెరతీశారు. కానీ, అధిష్టానం నచ్చచెప్పడంతో అలక వీడారు. అప్పటి నుంచి అశోక్ గెహ్లాట్, సచిన్ మధ్య ప్రచ్ఛన్న యుద్ధం సాగుతోంది. వీలుచిక్కినప్పుడల్లా సిఎంను టార్గెట్‌గా చేసుకుని విమర్శలు గుప్పిస్తున్నారు. ఇద్దరి మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఇటీవల సొంత ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాదయాత్ర సైతం చేసి వార్తల్లో నిలిచారు. ఈ నేపథ్యంలో అధిష్టానం ఇద్దరిని పిలిచి సయోధ్య చేసింది. అంతా సర్దుకుటుందని కాంగ్రెస్ ఊపిరి పీల్చుకునే లోపు సచిన్‌పైలట్ బాంబు పేల్చేందుకు సిద్ధమయ్యారు. ఈ యేడాది డిసెంబర్‌లో రాజస్థాన్ శాసనసభకు ఎన్నికలు జరుగనుండగా సచిన్‌పైలట్ వ్యవహారం చర్చ నీయాంశమయింది. సిఎం పదవి కోసం ఇప్పటిదాకా ఆయన ప్రయత్నిలు ఫలించక పోవడంతో చివరకు కొత్త పార్టీ పెట్టుకోవాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఆయన పెట్టబోయే పార్టీ పేర్లు ప్రచారం ఊపందుకున్నాయి. ప్రోగ్రెసివ్ కాంగ్రెస్, లేదా రాజ్‌జనసంఘర్ష పార్టీ అనే పేర్లను పరిశీలిస్తున్నారని ఇప్పటికే ఇసి వద్ద రిజిస్టర్ చేయించారని సమాచారం. జూన్ 11న తన తండ్రి రాజేశ్‌పైలట్ వర్ధంతి కావడంతో ఆ రోజునే పార్టీ పేరు ప్రకటించడం ఏ కారణం అని అంటున్నారు. యేటా ఆ రోజు తన అభిమానులతో భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు సచిన్‌పైలట్ నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగానే కొత్త పార్టీ ప్రకటించబోతున్నట్లు సచిన్ మద్దతుదారులు సమాచారం వస్తోంది.



# అఫ్ఘానిస్థాన్‌లో బాంబుపేలుడు

## డిప్యూటీ గవర్నర్ మృతి

**కాబూల్, జూన్6:** ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్లకు గట్టి దెబ్బ తగిలింది. ఆ దేశంలోని బదాక్షన్ ప్రావిన్స్ డిప్యూటీ గవర్నర్ నాసిర్ అహ్మద్ అహ్మది కారుబాంబు పేలుడులో మృతి చెందారు. ఈ ఘటన విషయాన్ని ప్రావిన్షియల్ అధికారి వెల్లడించారు. ప్రావిన్షియల్ ఇన్ఫర్మేషన్ ఆఫీస్ అధిపతి ముజాహిదీన్ అహ్మది మాట్లాడుతూ కారు బాంబు పేలుడులో నాసిర్ అహ్మద్ అహ్మది, ఆయన డ్రైవర్ సహా మరణించగా మరో ఆరుగురు పౌరులు ఈ దాడిలో గాయపడ్డారు అని తెలిపారు. ఈ బాంబుపేలుడు వెనుక ఎవరున్నారన్న విషయం మాత్రం ఇప్పటి వరకు స్పష్టంగా తెలియరాలేదు. చాలా వారాల తర్వాత తాలిబన్ పాలనలో చోటు చేసుకున్న అతిపెద్ద పేలుడు ఇదే. ఆత్మాహుతి దాడికి పాల్పడిన వ్యక్తి ఓ కారులో పేలుడు పదార్థాలను నింపుకుని అహ్మది ప్రయాణిస్తున్న వాహనం సమీపంలోకి దూసుకొచ్చి పేల్చేసుకున్నాడు. ఈ ప్రావిన్స్‌లో సాంస్కృతిక, సమాచార విభాగానికి అహ్మది అధిపతిగా కూడా వ్యవహరిస్తున్నారు. ఐసిస్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా తాలిబన్ ప్రభుత్వం ఇప్పటికే దాడులు మొదలుపెట్టింది. మరోవైపు ఐసిస్ ఉగ్రవాదులు పలునగరాల్లో తీవ్రమైన దాడులు చేశారు. మార్చిలో బల్ఖ ప్రావిన్స్ గవర్నర్‌ను చంపినట్లు ప్రకటించుకొంది. గనులశాఖ అధిపతిని కూడా బాంబు పేలుడులో హత్య చేసింది.

# కుక్క మాంసం ఎగుమతుల నిషేధం కొట్టివేసిన హైకోర్టు

**గువాహతి, జూన్ 6:** కుక్క మాంసం ఎగుమతులు విక్రయాలపై నిషేధం విధిస్తూ నాగాలాండ్ సర్కారు తీసుకున్న నిర్ణయాన్ని గువాహతి హైకోర్టుచెందిన కోహిమా బెంచ్ కొట్టివేసింది. వాణిజ్య అవసరాలకోసం కుక్కల దిగుమతి వాటితో వర్తకం, రెస్టారెంట్లలో వాణిజ్య ప్రతి పదికన అమ్మకాలు, వాటి మాంసం విక్రయాలను నిషేధిస్తూ నాగాలాండ్‌కేబినెట్ నిర్ణయించింది. నిషేధ ఉత్తర్వులు జారీచేసేందుకు ప్రధాన కార్యదర్శి తగిన వ్యక్తి కాదని హైకోర్టు వెల్లడించింది. నిజానికి ఈనిషేధం 2020 నవంబరులోనే సింగిల్‌బెంచ్ ధర్మాసనం తాత్కాలికంగా నిలిపివేసింది. దీనిపై ఇపుడు హైకోర్టు కోహిమా బెంచ్ జస్టిస్ మర్లిసంకుర్ ఆధ్వర్యంలోని ధర్మాసనం తీర్పువెల్లడించింది. కోహిమా మున్సిపల్ కౌన్సిల్‌పరిధిలో శునకాలతో వ్యాపారం నిర్వహించే లైసెన్స్‌డ్ వర్తకులు ఈ పిటిషన్‌దాఖలుచేసి రాష్ట్రప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్‌చేసారు. ఆహారభద్రత చట్టాన్ని తప్పుగా అన్వయిస్తూ రాష్ట్రప్రభుత్వం నోటిఫికేషన్ విడుదలచేసిందని ఆరోపించారు. జంతు వులు అనే నిర్వచనం కింద శునకాలను పేర్కొనని విషయాన్ని జడ్జి లేవనెత్తారు. శునకాల వర్తకంతో పిటిషనర్లు ఆదాయం ఆర్జిస్తున్న విషయాన్ని గుర్తుచేస్తూ వారికి అనుకూలంగా ఆదేశాలు జారీచేసారు.

# ఒడిశా ఘటనలో విద్యుత్ షాక్‌తోనే 40 మంది మృతి!



**భువనేశ్వర్, జూన్ 6:** ఒడిశాలో గతవారం మూడు రైళ్లు ఢీకొన్న ఘోర ప్రమాదంలో మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ ఘటనలో ఇప్పటి వరకు 278 మంది దుర్మరణం చెందిన విషయం విదితమే. అయితే ఇందులో కనీసం 40 మంది విద్యుత్ షాక్ వల్లే ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ఈ మేరకు రెస్క్యూ ఆపరేషన్‌ను పర్యవేక్షించిన ఓ పోలీసు అధికారి వెల్లడించారు. ప్రమాదం తర్వాత ఘటనాస్థలంలో సహాయక చర్యలు చేపట్టిన రెస్క్యూ సిబ్బంది పట్టాలు తప్పిన బోగీల నుంచి మృతదేహాలను బయటకు తీశారు. అయితే ఇందులో కనీసం 40 మృతదేహాలపై ఎలాంటి గాయాలైన ఆనవాళ్లు కనిపించలేదని సదరు పోలీసు అధికారి తెలిపారు. ఇదే విషయాన్ని ప్రభుత్వ రైల్వే పోలీసులు కూడా తమ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో లైవ్ ఓవర్‌హెడ్ కేబుల్ తెగి బోగీలపై పడిందని, దీంతో విద్యుత్ షాక్ జరిగిందని రైల్వే పోలీసులు తెలిపారు. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ గూడ్స్ రైలును ఢీకొట్టిన తర్వాత ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలు పట్టాలు తప్పాయి. ఇందులో కొన్ని పక్కనున్న ట్రాక్‌పై పడ్డాయి. అదే సమయంలో ఆ మార్గంలో బెంగళూరు- హావ్‌డా ఎక్స్‌ప్రెస్ రావడంతో, ఆ రైలు పట్టాలు తప్పిన కోరమాండల్ బోగీలను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు ఓవర్‌హెడ్ లోటెన్షన్ లైన్ విద్యుత్ తీగలు తెగి బోగీలపై పడ్డాయి. దీంతో విద్యుదాఘాతం కూడా చోటు చేసుకుంది. బోగీల మధ్య నలిగిపోవడంతో చాలా మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా ఛిద్రమయ్యాయి. అయితే దాదాపు 40 మృతదేహాలపై ఎలాంటి గాయాలు కనిపించలేదు. రక్తస్రావం జరిగిన ఆనవాళ్లూ లేవు. బోగీలపై లోటెన్షన్ వైర్ పడి విద్యుత్ ప్రసరించడంతో వీరు కరెంట్ షాక్‌కు గురై చనిపోయి ఉండొచ్చని భావిస్తున్నాం అని ఆ పోలీసు అధికారి వెల్లడించారు. ఈ ప్రమాదంపై ఒడిశా పోలీసులు కేసు నమోదు చేశారు. నిర్లక్ష్యంతో ప్రాణాలకు హాని కలిగించడం, మరణాలకు కారణమవ్వడం వంటి అభియోగాలతో ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ దుర్ఘటన వెనుక కుట్ర కోణం ఉందన్న ఆరోపణలు రావడంతో సిబిఐ రంగంలోకి దిగింది.

# ఉక్రెయిన్‌లో నోవా కఖోవ్కా డ్యామ్ పేల్చివేత!

## ముంచుకొచ్చిన వరద



**కీవ్, జూన్ 6:** ఉక్రెయిన్ భయపడినంతా జరిగింది. మంగళవారం తెల్లవారుజామున నీపర్ నదిపై ఉన్న నోవా కఖోవ్కా డ్యామ్‌ను పేల్చివేయడంతో నీటి వరద ముంచుకురావడం మొదలైంది. దక్షిణ ఉక్రెయిన్‌లోని ఖెర్సాన్‌కు 30 కిలోమీటర్ల దూరంలోని ఈ డ్యామ్ వ్యూహాత్మకంగా చాలా కీలకమైంది. గత కొన్ని నెలలుగా ఈ డ్యామ్ సమీపంలో భారీగా దాడులు జరుగుతున్నాయి. తాజాగా దక్షిణ ఉక్రెయిన్ మిలటరీ కమాండ్ ఈ ఘటనపై స్పందిస్తూ రష్యా దళాలే దీనిని పేల్చివేశాయని ఆరోపించింది. మరోవైపు ఆక్రమిత ఉక్రెయిన్‌లోని రష్యా అధికారులు మాత్రం ఇది ఉగ్రదాడి అని చెబుతున్నట్లు పేర్కొంది. దీనిపై స్థానిక రష్యా మేయర్ వ్లాదిమిర్ లియోంటీవ్ మాట్లాడుతూ అర్ధరాత్రి రెండు గంటల నుంచి కఖోవ్కా డ్యామ్‌పై వరుసగా దాడులు జరుగుతున్నాయి. ఆ దాడులకు గేటు వాల్వులు దెబ్బతిన్నాయి. ఫలితంగా నీటి లీకులు మొదలయ్యాయి. కొద్దిసేపటికే నియంత్రించలేని విధంగా నీరు కిందకు ప్రవహించడం మొదలైంది' అని వెల్లడించారు. ఖెర్సాన్‌లో లోతట్టు ప్రాంతాలను ఖాళీ చేయాలని అధికారులు సూచించారు. ఐదుగంటల్లో వరద అక్కడకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. ఈ డ్యామ్ పేల్చివేతతో స్థానికంగా ఉన్న ప్రజలు ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. వేల మంది ప్రజలు ప్రమాదంలో పడ్డారని రష్యా అధికారిక మీడియా పేర్కొంది. మరోవైపు నీపర్ నదికి తూర్పు తీరాన ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నవారు వెంటనే ఖాళీ చేయాలని ఉక్రెయిన్ అధికారులు విజ్ఞప్తి చేశారు. ఎలక్ట్రానిక్ వస్తువులు, అత్యవసరమైన పత్రాలు, నిత్యావసరాలు తీసుకొని ప్రజలు అక్కడి నుంచి వెళ్లిపోవాలని కోరారు. మైఖోలావిక, ఓల్హివ్కా, లివో, టియాగింకా, పోనియాటివ్కా, ఇవానివ్కా, టోకరివ్కా వంటి గ్రామాలను ఖాళీచేయాలని సూచించారు. డ్యామ్ పేల్చివేతను ఉక్రెయిన్ అధికారులు పర్యావరణ విధ్వంసంగా అభివర్ణించారు. డ్యామ్ విధ్వంసంపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ అత్యవసర భేటీ నిర్వహించనున్నారు. దీనిలో నేషనల్ సెక్యూరిటీ, డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు పాల్గొననున్నారు. ఈ డ్యామ్ 30 మీటర్ల ఎత్తు, కొన్ని వందల మీటర్ల పొడవు ఉంది. 1956లో కఖోవ్కా జలవిద్యుత్ కేంద్రంలో భాగంగా దీని నిర్మాణం. ఈ రిజర్వాయర్‌లో 18 క్యూబిక్ కిలోమీటర్ల నీటిని నిల్వ ఉంచే సామర్థ్యం ఉంది. ఇది గ్రేట్ సాల్ట్ లేక్‌లోని నీటికి సమానం. ఈ డ్యామ్ వరద ఖెర్సాన్ వైపు ప్రవహించి నష్టం సృష్టించగలదు. గతేడాది అక్టోబర్‌లో ఈ డ్యామ్‌ను ఉక్రెయిన్ దళాలు తిరిగి స్వాధీనం చేసుకొన్నాయి. నాటి నుంచి ఆనకట్టను పేల్చివేస్తారనే భయాలు నెలకొన్నాయి. తాజాగా ఈ డ్యామ్ పేల్చివేతతో ఉక్రెయిన్ కరెంటు కష్టాలు మరింత పెరగనున్నాయి.

# ప్రపంచదేశాల్లో 68.99 కోట్లకు చేరిన వైరస్ కేసులు

## 68.87 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, జూన్ 6:** ప్రపంచదేశాల్లో కరోనా కొత్తకేసులు మరింతగా నమోదవుతున్నాయి. చిన్నచిన్నదేశాల్లో అయితే ఈ వైరస్ తాకిడి మరింతగా ఉంది. మంగళవారం నాటిక ఇప్రపంచ దేశాల్లో మొత్తం 68.99 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.87 లక్షలమందిచనిపోయారు. మరో 37,749 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.24కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో 24.94 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.63 లక్షలమందిచనిపోయారు. మరో 5708 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.54కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.24 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.67 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.34 లక్షలమందిచనిపోయారు. మరో 6025 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.21 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.77 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.47 లక్షలమంది చనిపోయారు. మరో 15,261 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.13 కోట్లకుపైగా ఉంటే మరో 1.48 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.56 లక్షలమంది చనిపోయారు. మరో 10,108 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 6.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9,05,668 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,778 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,79,469 మందిపరిస్థితి మరింతగా ఆందోళనకరంగా మారిందని తెలుస్తోంది. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో 1.44కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 28,314 మంది చనిపోయారు. రికవరీలు 1.42 కోట్లకుపైగా ఉంటే మరో 1,43,709 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు ప్రకటించాయి.

# ఉక్రెయిన్‌పై రష్యా దాడి ఉగ్రవాదమే

## అంతర్జాతీయ కోర్టులో వాదనలు వినిపించిన ఉక్రెయిన్

**హేగ్(నెదర్లాండ్స్), జూన్ 6:** ఐక్యరాజ్య సమితిపరిదిలోని అత్యున్నత న్యాయస్థానం ఇంటర్నేషనల్‌కోర్టులో ఉక్రెయిన్ తన వాదనలను ప్రారంభించింది. రష్యాను ఉగ్రవాద దేశంగా పోలుస్తూ ఉక్రెయిన్‌లోని ఉన్నతస్థాయి దౌత్య అధికారి తన వాదనలు కోర్టులో వినిపించారు. ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ (ఐసిజె)లో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రకు సంబంధించి నమోదుచేసిన కేసులో తన దేశం తరపున న్యాయ మూర్తుల ముందు తన వాదనలు వినిపించారు. 2014లో రష్యా క్రిమియాపై దండయాత్రను



కూడా ఈ కేసుకు లింక్ చేసారు. తూర్పు ఉక్రెయిన్‌లోని క్రిమియా ప్రాంతాలని సాయుధ తిరుగుబాటు దారులు ఆక్రమించారని గత ఏడాది ఫిబ్రవరిలో రష్యా దండయాత్రకు ముందే ఉక్రెయిన్ ప్రాంతాన్ని రష్యా ఆక్రమించిందని వాదించారు. రష్యా దండ యాత్రలో నష్టపోయిన ప్రాంతాలకు పరిహారం చెల్లించాలని ఆదేశించాలని క్యీవ్ రాయబారి అంతర్జాతీయ కోర్టు న్యాయ మూర్తులకు విజ్ఞప్తిచేసారు. మలేసియా విమానం ఎంఎహెచ్17 నాటి సంఘటనకు సంబంధించి కూడా పరిహారం చెల్లించాలని వాదించింది. 2014లో రష్యా మద్దతున్న తిరుగుబాటుదారులు ఈ విమానాన్ని గాలిలోనే పేల్చివేయడంవల్ల 298 మంది ప్రయాణికులు, క్రూసిబ్బంది మృతి చెందారు. ఉక్రెయిన్ దౌత్యవేత్త కోరోనెవిచ్ మాట్లాడుతూ యుద్ధభూమిలో ఉక్రెయిన్‌ను గెలిచే స్థితిలో రష్యాలేదని పౌరుల మౌలిక వనరులను లక్ష్యంగాచేసుకుని దాడులు చేస్తోందని, ప్రజల్లో అలజడిని రేకెత్తించే లక్ష్యంతో యుద్ధ నిబంధనలు సైతం విస్మరిస్తోందని తెలిపారు. రష్యా నోవాకకోవ్‌కాలోని భారీ డ్యామ్‌ను పేల్చివేయడంద్వారా పౌరులను అక్కడినుంచి ఖాళీచేయించే కుట్రలు చేసిందని, అలాగే పర్యావరణాన్ని కూడా రష్యా దెబ్బతీస్తోందని ఝుపోరిఝియా అణు విద్యుత్‌ప్లాంట్‌బ ద్రత పేరిట వాతావరణ సమతుల్యతను కూడా దెబ్బతీస్తోందని వాదించారు. రష్యా చర్యలు అన్నీ కూడా ఉగ్రవాద చర్యలుగా ఉన్నాయని వాదించారు. నాలుగురోజుల పాటు అంతర్జాతీయ కోర్టులో ఉక్రెయిన్ తరపున వాదనలు విన్నారు. డ్యామ్ కూల్చివేతకు సంబంధించి రష్యా పరిహారం చెల్లించాలని హైడ్రో ఎలక్ట్రిక్‌స్టేషన్‌ను కూడా పేల్చివేసిందని, మాస్కో ఆక్రమించుకున్న ప్రాంతంలోనే ఈ ప్లాంట్లు ఉన్నాయని వాదించింది. ఉక్రెయిన్ తరపున హేగ్ కోర్టులోని న్యాయవాదులు తమప్రభుత్వ తరపున వాదనలు వినిపించారు. ఇక రష్యా వంతుగా గురువారం నుంచి వాదనలు ఉంటాయి. ఇరువైపులా మరో వారం రోజులపాటు సాక్ష్యాధారాలు చూపించేందుకు అవకాశం ఇస్తారు. తర్వాత ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం నెలలపరిధిలోనే తీర్పు వెలువరిస్తుంది. అంతర్జాతీయ చట్టాలను రష్యాసమాఖ్య ఉల్లంఘించిందని రకోనినేవిచ్ తెలిపారు. గడచిన 16 నెలల్లో ప్రపంచం ఈ అంథకారంలో ఉన్న నిజాలపై మేలుకొందని, ఉక్రెయిన్‌తో లింక్ ఉన్న అనేక కేసులతో ఈ కేసు విచారణ కూడా ముడిపడి ఉందని క్యీవ్‌దౌత్యవేత్త తెలిపారు

# ఖలిస్థాన్ 'టైగర్ ఫోర్స్'పై ఎన్ఐఎ దృష్టి

## ఏకకాలంలో10 చోట్ల దాడులు

**ఖలిస్థాన్, జూన్ 6:** ఉగ్ర గ్రూప్ ఖలీస్థాన్ టైగర్‌ఫోర్స్ (కెటిఎఫ్)కు చెందిన 10 స్థావరాలపై మంగళవారం ఉదయం నుంచి జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) దాడులు చేస్తోంది. పంజాబ్‌లోని తొమ్మిది చోట్ల, హారియాణాలో ఒక చోట ఈ దాడులు జరుగుతున్నాయి. ఉగ్ర సంస్థలకు నిధుల సేకరణ, పాక్ నుంచి ఆయుధాలు, పేలుడు పదార్థాలను రప్పించడం వంటి తీవ్రమైన ఆరోపణలపై ఈ తనిఖీలు జరుగుతున్నాయి. గతేడాది ఆగస్టు 20వ తేదీన పలువురిపై సుమోటోగా కేసులు నమోదు చేసింది. మే 19న కెనడాకు చెందిన ఉగ్రవాది అర్ష్ దల్లా సన్నిహితులు అమృత్‌పాల్‌సింగ్, అమ్రిత్‌క్ సింగ్‌లను అరెస్టు చేసింది. వీరు మనీలా నుంచి భారత్‌లో అడుగు పెట్టగానే అదుపులోకి తీసుకొంది. వీనిపై అప్పటికే ఢిల్లీ కోర్టు జారీచేసిన నాన్‌బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయి. వీరిద్దరూ అర్ష్ దల్లా తరపున ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ కార్యకలాపాలను భారత్‌లో విస్తరించేందుకు పనిచేస్తున్నట్లు తేలింది. ఈ క్రమంలో మరో మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాది మన్‌ప్రీత్‌సింగ్‌తో కలిసి పనిచేస్తున్నట్లు గుర్తించారు. ఈ ఇద్దరు నిందితులు పాక్ నుంచి ఆయుధ స్మగ్లింగ్, ఉగ్రసంస్థల్లోకి యువతను ఆకర్షించడం వంటివి చేస్తున్నట్లు తెలిసింది.

# బ్రిజ్ భూషణ్ ఇంటికి ఢిల్లీ పోలీసులు

**లక్నో, జూన్ 6:** లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటోన్న బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ ఇంటికి మంగళవారం ఢిల్లీ పోలీసులు చేరుకున్నారు. విచారణ



నిమిత్తం ఉత్తర ప్రదేశ్‌లోని ఆయన ఇంటివద్దకు వెళ్లారని తెలిసింది. రెజ్లర్లు చేసిన ఆరోపణలకు సంబంధించి 12 మంది వాంగ్మూలం రికార్డు చేశారు. అంతేకాకుండా బ్రిజ్‌భూషణ్ మద్దతు దారులను కొందరిని ప్రశ్నించారు. ఇందులో భాగంగా ఎంపీని ప్రశ్నించారో లేదో తెలియాల్సి ఉంది. ఇక ఈ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం ఇప్పటివరకూ 137 మంది వాంగ్మూలాలను రికార్డు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడిగా పనిచేసిన బ్రిజ్‌భూషణ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన రెజ్లర్లు కొద్ది నెలలుగా ఢిల్లీలో నిరసన వ్యక్తం చేశారు.

# ఆపరేషన్ బ్లూ స్టార్ చర్యకు 39 యేళ్లు !

**న్యూఢిల్లీ, జూన్6:** పంజాబ్‌లోని స్వర్ణదేవాలయంలో 1984లో జరిపిన సైనికచర్యకు నేటితో 39 యేళ్లు పూర్తయ్యాయి. ఆలయంలో దాక్కున్న మిలిటెంట్లను పట్టుకునేందుకు భారత సైన్యం చేపట్టిన చర్య అది. అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఆదేశాల మేరకు చేపట్టిన సైనిక చర్యలో 83 మంది భారత సైనికులు అమరులయ్యారు. అందులో వేర్పాటువాద నేతలు హతమయ్యారు. అనంతరం



చోటుచేసుకున్న పరిణామాలు దేశచరిత్రలో ఓ మారణహోమానికి దారితీశాయి. పంజాబ్‌లో కొందరు స్వతంత్ర దేశం కావాలంటూ చేపట్టిన ఆందోళన ఖలిస్తాన్ ఉద్యమానికి దారి తీసింది. ఈ ఉద్యమం వివాదాస్పద నేత జర్నయిల్ సింగ్ భింద్రన్‌వాలే సారథ్యంలో నడిచింది. ఇదే సమయంలో సిక్కుల పవిత్ర స్థలమైన అమృత్‌సర్‌లోని స్వర్ణదేవాలయాన్ని భింద్రన్‌వాలే స్థావరంగా మార్చుకోవడం ఆందోళనకు కారణమయింది. తన అనుచరుల సహాయంతో అక్కడి నుండే పోలీసులపై దాడులు చేయిస్తుండటంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. దేవాలయం వద్ద డిఐజి స్థాయి అధికారిని దుండగులు కాల్చి చంపడంతో పరిస్థితులు చేయిజారిపోయాయి. దీంతో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ భారత సైన్యంతో సంప్రదించి ఖలిస్తాన్ వేర్పాటువాదులను నిర్బంధించాలని ఆదేశించారు. వారు చేపట్టిన ఆపరేషన్ బ్లూ స్టార్ అతిపెద్ద సైనిక చర్యల్లో ఒకటిగా నిలిచింది. భారత సైన్యం భింద్రన్‌వాలేతో పాటు ఇతర ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఈ ఆపరేషన్‌లో 83 మంది భారత సైనికులు అమరులు కాగా, 236 మంది గాయపడ్డారు. 493 మంది వేర్పాటువాదులు, పౌరులు మరణించగా, 500 మందిని సైన్యం అదుపులోకి తీసుకుంది. అయితే ఈ ఆపరేషన్ జరిగిన నాలుగు నెలకే సిక్కు బాడీగార్డుల చేతిలో ప్రధాని ఇందిరాగాంధీ హత్యకు గురయ్యారు. ఈ ఘటన జరిగి 39 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఇటీవల అమృతపాల్‌సింగ్ నేతృత్వంలో జరిగిన ఆందోళన దృష్ట్యా అక్కడ భారీ స్థాయిలో పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు.

# హోంమంత్రి అమిత్‌షాతో డీల్ అన్నది అవాస్తవం

## చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ

## బజరంగ్‌పూనియా వెల్లడి



**న్యూఢిల్లీ, జూన్ 6:** కేంద్రహోంమంత్రితో తాము జరిపిన చర్చల సారాంశాన్ని బయటికిలీక్‌చేయవద్దని చెప్పిన ప్రభుత్వ ప్రతినిధులవైపునుంచే ఇపుడు సమాచారం లీక్ అవుతోందని నిరసన శిబిరంలోని రెజ్లర్ భజరంగ్‌పూనియా ఆరోపించారు. రెజ్లింగ్‌సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్ లైంగిక వేధింపులపై ఆయన్ను అరెస్టుచేయాలని, చీఫ్ పదవినుంచి తొలగించి మళ్లీ ఎన్నికలు నిర్వహించి కొత్త కార్యవర్గం ఎన్నికచేయాలని డిమాండ్‌చేస్తూ నిరసన చేస్తున్న రెజ్లర్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిసి చర్చలుజరిపిన సంగతి తెలిసిందే. హోంమంత్రితో ఒక డీల్‌కుదిరిందన్న వార్తలను భజరంగ్ పూనియా ఖండించారు. అయితే అమిత్‌షా తమకు ప్రస్తుతం దర్యాప్తుజరుగుతున్నందున పూర్తికానీయండి, చట్టం అందరికీ సమానమేనని హామీ ఇచ్చారని చెప్పారు. అయితే అమిత్‌షాహామీలతో తాము నిరసనను విరమించలేమని, వ్యూహాత్మక విధానంలో నిరసన దీక్షలు కొనసాగుతాయని అన్నారు. అమిత్‌షాతో కలిసి చర్చలుజరిపినందున ఒక నిర్ణయానికివచ్చారని, ఇక నిరసన దీక్షలవల్ల ఫలితంలేదన్న పుకార్లను పూనియా కొట్టివేసారు. అథ్లెట్లుప్రభుత్వ స్పందనపై ఎంతమాత్రం సంతోషంగా లేరని, ప్రభుత్వం తమ డిమాండ్లను అంగీకరించినట్లు ఎక్కడ స్పష్టతలేదని పూనియా అన్నారు. రాత్రి 11 గంటలకు సమావేశం ప్రారంభం అయిందని, పూనియాతోపాటే సాక్షిమాలిక్, సంగీతా ఫొగట్, సత్యవర్త్ కాడియన్‌లు ఈ చర్చల్లో పాల్గొన్నారు. నిష్పాక్షిక దర్యాప్తుజరిపి రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఏడుగురు మహిళా రెజ్లర్లు తమపై జరిపిన లైంగిక వేధింపులను వివరించారని వారిలో ఒక మైనర్‌కూడా ఉందన్నారు. చట్టం అందరికీ సమానమేనని, చట్టాన్ని తన పని తాను చేయనీయాలని కోరారని పూనియా అన్నారు. ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని మాత్రం మామీ ఇచ్చారని పూనియా చెప్పాడు.

# రూ.58.6 లక్షలకోట్ల రుణభారంతో పాకిస్థాన్

**ఇస్లామాబాద్, జూన్ 6:** పాకిస్థాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకునిపోయింది. ఆదేశం రుణభారం వచ్చే మూడేళ్లకు 77.5 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా. షెహబాజ్‌షరీఫ్ నేతృత్వంలోని ప్రభుత్వం వచ్చే మూడేళ్లలో విదేశీ రుణాలు 77.5 బిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. 2026 నాటికి ఈమొత్తాలను పాకిస్థాన్ షరీఫ్‌ప్రభుత్వం చెల్లించాలి. ఈ మొత్తంలో మూడొంతులభాగం చైనాకే చెల్లించాల్సి ఉంటుంది. జూన్‌నెలలోనే వందకోట్ల డాలర్లు చైనాసేఫ్ డిపాజిట్‌లకు చెల్లించాలి. అలాగే చైనా ఇచ్చిన 1.4 బిలియన్ డాలర్ల రుణం కూడా చెల్లించాల్సి ఉంటుంది. ఏటికేడాది పాకిస్థాన్ రుణాలు 34.1శాతం చొప్పున పెరుగుతున్నాయి. గత ఏప్రిల్ చివరినాటికి 58.6 లక్షలకోట్ల పాకిస్థానీ రూపాయలు రుణభారంతో ఉన్నట్లు తేలింది. నెలవారీగాచూస్తే 2.6శాతంచొప్పున రుణభారం పెరుగుతోంది. దేశీయ రుణాలు 36.5 లక్షలకోట్లుగా ఉన్నాయి. విదేశీ రుణాలు కూడా 37.6శాతంపెరిగి 22 లక్షలకోట్ల పాకిస్థానీ రూపాయలుగా ఉన్నట్లు తేలింది. వార్షిక పద్ధతిలోచూస్తే విదేశీ రుణాలు 49.1శాతం చొప్పున వృద్ధిచెందాయి. పాకిస్థాన్ స్టేట్‌బ్యాంకు గణాంకాలే ఈ రుణభారం పెరుగుదలను సూచిస్తున్నట్లు తేలింది. దేశీయ రుణభారంలో ఫెడరల్ ప్రభుత్వం జారీచేసిన బాండ్లే అధికంగా ఉన్నాయి. ఇవన్నీ కాలపరిమితి ముగియడంతో చెల్లించాల్సి ఉంటుంది. ఈ బాండ్లు సుమారు 25 లక్షలకోట్ల పాక్‌రూపాయల విలువైన రుణాలతో సమానం.



దేశీ రుణాల్లో స్వల్పకాలిక రుణాలు 7.2 లక్షలకోట్లు ఉంటే అరక్షిత రుణాలు 2.9 లక్షలకోట్లు రూపాయలుగా ఉన్నట్లు తేలింది. నేషనల్ సేవింగ్స్ స్కీంలద్వారా పొందిన మొత్తాలని పాక్ ఆర్థిక గణాంకాలే చెపుతున్నాయి. పాక్‌ప్రభుత్వం గడచిన కొంతకాలంగా చెల్లింపుల్లో సమతుల్యత లేని స్థితిలో ఉంది. ఒక్కనెలరోజులకు మాత్రమే దిగుమతి బిల్లుల చెల్లింపులకు సరిపోతుందని విదేశీ కరెన్సీ ఖజానా మొత్తం కరిగిపోతున్నట్లు వెల్లడి అవుతోంది. ఇక రుణాలపై తీసుకున్న వడ్డీలు రానున్న రెండేళ్లలో రెట్టింపు అయ్యే ప్రమాదం ఉందని ఆర్థికరంగ నిపుణులు చెపుతున్నారు. ఇకద్రవ్యోల్బణం అయితే 36.4శాతానికి చేరింది. దక్షిణాసియాలోనే అత్యంత గరిష్టస్థాయిలో పాక్‌ద్రవ్యోల్బణం ఉంది. మార్చినెలలో 35.4శాతం ఉంటే ఏప్రిల్‌నాటికి 36.4శాతానికి పెరిగిందని అర్థగణాంక బ్యూరో స్వయంగాప్రకటించింది. ఇక విదేశీ జమలపరంగా కూడా 13శాతం తగ్గాయి. ఇంటర్‌బ్యాంక్, ఓపెన్, గ్రేమార్కెట్లనుంచి డాలర్‌రేట్లు పెరగడంవల్లకూడా పాక్‌రూపాయి భారీ క్షీణతను ఎదుర్కొంది. డాలరుతో పాక్‌రూపాయి చెలామణి 285నుంచి 286 రూపాయలుగా చెలామణీ అవుతోంది. ఓపెన్ మార్కెట్‌లో అయితే 310 నుంచి 314 రూపాయలవరకూ డాలర్ కరెన్సీతో పాక్‌రూపాయి చెలామణి ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్థికరంగ సంస్థలు, పెట్టుబడుల కంపెనీలు ఇతర విదేశీ సంస్థలు పాక్ పెట్టుబడులపరంగా కేవలం 253 మిలియన్ డాలర్లుగా మాత్రమే లాభాలతో ఉన్నాయి. గత ఏడాది ఇదే కాలంలో 1.3 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర జలశక్తి అభియాన్ అధికారి వేద్‌వీర్ ఆర్య

# సిద్ధిపేట జిల్లాలో నీటి సంరక్షణ చర్యలు భేష్

## కేంద్ర జలశక్తి అభియాన్ అధికారి వేద్‌వీర్ ఆర్య

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో నీటి సంరక్షణ చర్యలు సమర్థవంతంగా ఉన్నాయని కేంద్ర జలశక్తి అభియాన్ అధికారి వేద్‌వీర్ ఆర్య అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలో నీటి సంరక్షణపై కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ అండ్ అడిషనల్ ఫైనాన్స్ సలహాదారు వేద్‌వీర్ ఆర్య నేతృత్వంలోని కేంద్ర జలశక్తి అభియాన్ బృందం సభ్యులు సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో నీటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. కేంద్ర జలశక్తి అధికారి వేద్‌వీర్ ఆర్యా మాట్లాడుతూ జిల్లాలో వర్షం నీటిని ఒడిసి పట్టడం, నీటి సంరక్షణకు జిల్లాలో చేపట్టిన పనులు చాలా బాగా ఉన్నాయని అభినందించారు. భూగర్భ జల సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు చేపట్టిన ఫలితాలు కనబడుతున్నాయన్నారు. నీరు అనేది మానవ జీవితంలో అతి ముఖ్యమైందన్నారు. మానవ శరీరంలో సైతం 75 శాతం నీరు ఉంటుందన్నారు. నీటి సంరక్షణపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. అంతకు ముందు నీటి సంరక్షణ కోసం నీటి సంరక్షణ, వర్షం నీరును ఒడిసి పట్టేందుకు చెక్ డ్యాములు, ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్ల నిర్మాణం, అటవీ ప్రాంతాల్లో రాక్ ఫిల్ డ్యామ్స్, చెక్ డ్యాములు, వాటర్ సాసర్ల నిర్మాణం, స్ట్రెంచుల నిర్మాణం, వ్యవసాయ రంగంలో వరికి బదులు తక్కువ సాగునీటితో సాగయ్యే అయిల్‌ఫామ్ తదితర ప్రత్యామ్నాయ పంటల సాగు, బిందు సేద్యం, గ్రామలు, మున్సిపాలిటీలలోనీటి సంరక్షణ కార్యక్రమాలపై సంబంధితశాఖ అధికారులు ప్రాజెక్టర్ ద్వారా వివరించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ముజా మిల్‌ఖాన్, అటవీశాఖ అధికారి శ్రీనివాస్, డిఆర్డీఓ చంద్రమోహన్‌రెడ్డి, ఎడిఓ శివ ప్రసాద్, జిల్లా హార్టికల్చర్ అధికారి కవిత, మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్ అధికారులు తదిరతులు పాల్గొన్నారు.

# హోంలో ఉంటున్న బాలికపై అత్యాచారం

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), జూన్ 6, ప్రభాతవార్త:** సంరక్షకుడే రాక్షసుడయ్యాడు. హోంలో ఆశ్రయం పొందుతున్న బాలికపై అత్యాచారానికి పాల్పడిన చిన్నాన్న ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన ఇది. తల్లిదండ్రులు లేని బాలికను సంరక్షించాల్సిన వాడే రాక్షసుడిగా ప్రవర్తించాడు. హోంలో ఆశ్రయం పొందుతున్న బాలికను తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. తల్లిదండ్రులులేని 15 యేళ్ల బాలికను ఏప్రిల్‌లో అమ్మమ్మతోపాటు చిన్నాన్న(28) వరుసయ్యే ఓ వ్యక్తి హోంలో చేర్పించారు. ఇటీవల పరీక్షలు ఉండటంతో వాటికి హాజరయ్యేందుకు ఆ బాలికను నిందితుడు తీసుకువెళ్లాడు. ఉన్నత చదువులు చదివిస్తానని, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం బాధిత బాలికకు ఓ సెల్‌ఫోన్ ఇచ్చి తిరిగి హోంలో దించి వెళ్లాడు. ఆ తర్వాత బాలిక సెల్‌ఫోన్‌ను రహస్యంగా భద్రపరుచుకుని అప్పుడపుడు నిందితుడితో మాట్లాడింది. ఇది గమనించిన హోంలోని ఇతర బాలికలు విషయాన్ని నిర్వా హకులకు తెలిపారు. బాలిక వద్ద నుంచి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్న నిర్వా హకులు ఆమెను ప్రశ్నించారు. దీనితో బాధిత బాలిక అసలు విషయం చెప్పింది. నిర్వాహకులు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో బంగారం స్వాధీనం

## ఇద్దరు నిందితుల అరెస్టు



నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న బంగారం

**శంషాబాద్ జూన్ 6, ప్రభాతవార్త :** ఇద్దరు స్మగ్లర్లు శరీర అంతర్భాగంలో బంగారాన్ని దాచుకొని తీసుకువస్తుండగా శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు పసికట్టి పట్టుకున్నారు. ఈ సంఘటన మంగళవారం తెల్లవారుజామున రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటు చేసుకున్నది. దుబాయ్ నుండి హైదరాబాద్ వచ్చిన ఇద్దరు ప్రయాణికులు అనుమానాస్పదంగా తిరుగుతుండగా కస్టమ్స్ అధికారులు వారిని అనుమానించి తనిఖీలు నిర్వహించారు. ఇద్దరు వ్యక్తులు పేస్టు రూపంలో తయారు చేసిన బంగారాన్ని తమ శరీర అంతర్భాగంలో దాచుకొని తీసుకువస్తున్నట్లు గుర్తించారు. వారి వద్ద నుండి ఒక్క వెయ్యి 705 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ కోటి రూపాయలకు పైగా ఉంటుందని కస్టమ్స్ అధికారులు తెలియజేశారు. స్మగ్లర్లు అనేక పద్దతుల ద్వారా బంగారాన్ని స్మగ్లింగ్ చేయడానికి ప్రయత్నిస్తున్నప్పటికి ఎప్పటికప్పుడు కస్టమ్స్ అధికారులు వారి ఆట కట్టిస్తున్నారు. అయినప్పటికి నిందితులు బంగారాన్ని అక్రమంగా తీసుకువచ్చి పోలీసులకు పట్టుబడుతున్నారు.

# ఆంధ్ర వారికే చేపపిల్లల కాంట్రాక్టులు!

- మత్స్యకారులను నిండా ముంచిన బిఆర్ఎస్ పార్టీ
- టిపిసిసి ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయికుమార్

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎవరూ కాంట్రాక్టర్లు లేరని, ఆంధ్రకు చెందిన కాంట్రాక్టర్లకే చేప పిల్లల కాంట్రాక్టులు ఇస్తున్నారని టిపిసిసి ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆరోపించారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల పేరుతో అధికార పార్టీ కొత్త డ్రామాకు తెరలేపిందన్నారు. అధికార పార్టీ మత్స్యకారులను నిండా ముంచిందన్నారు. చేప పిల్లల పంపిణీలో 30శాతం కమిషన్‌లు తీసుకున్నారన్నారు. కమీషన్ తీసుకోకుండా ఏ పనిచేయడం లేదన్నారు. జూన్ 8న ప్రభుత్వ నిర్వహించే చెరువుల పండగను బహిష్కరిద్దాం అని పిలుపునిచ్చారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 8న చెరువుల పండగ చేయాలని అని ప్రజలను మరో విధంగా మభ్యపెట్టాలని ప్రభుత్వం యోచిస్తుందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా మత్స్యకారులను మోసం చేస్తూ ఇప్పుడు ఇప్పుడు చెరువుల పండగ అని ఎట్లా నిర్వహిస్తారన్నారు. నాసి రకమైన చేప పిల్లలను పంపిణీ చేయటంతోటి 60శాతం ఉత్పత్తి అవ్వకుండానే చనిపోతున్నాయన్నారు. నాసిరకమైన ఎదిగిన చేపలను తింటున్న ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతింటుందన్నారు. ఆంధ్రా కంపెనీ పేర్లు మారుతాయి, కానీ సేమ్ కాంట్రాక్టర్లకు కాంట్రాక్టులు ఇస్తున్నారన్నారు. పరోక్షంగా, ప్రత్యక్షంగా బిఆర్ఎస్ నేతలు వారి లబ్ది కోసం దళారీ దారులను దోచి పెడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజలనుమోసం చేస్తున్నారన్నారు. మత్యకారులు అందరు చెరువుల పండా చేయాలి, లేకపోతే సభ్యత్వం కాదని ప్రభుత్వం అంటుని, నాసిరకం చేప పిల్లలను పంపిణీచేస్తూ ప్రజల జీవితాల ఆరోగ్యాలతో ఆటలాడుతున్న వీళ్లకు సభ్యత, సంస్కారం ఉందా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న మత్యకారులు తమ హక్కులను కాపాడుకోవాలి అంటేప్రభుత్వం చేపడుతున్న జూన్ 8న చేపడుతున్న చెరువుల పండగను బహిష్కరిద్దామని పిలుపునిద్దామన్నారు. మత్యకారులందరూ ఒక్క తాటిపై రావాల్సిన అవసరం ఉందన్నారు.



మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయికుమార్

# హోమిబాబా ఒలింపియాడ్స్ క్యాంప్ సెలక్షన్స్‌లో నారాయణ విద్యాసంస్థల జైత్రయాత్ర

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 6:** హోమిబాబా సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎడ్యుకేషన్ జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఒలింపియాడ్స్‌లో నారాయణ విద్యార్థులు అదరగొట్టారు. ఓరియంటేషన్ కమ్ సెలక్షన్ క్యాంపర్‌లో కఠినమైన ఎంపిక ప్రక్రియను పూర్తి చేసిన తర్వాత, 6 మంది సభ్యుల బృందంలో ఇద్దరు నారాయణ విద్యార్థులు సోహం పెడ్నేకర్, కనిష్క జైన్‌లు ఎంపికయ్యారు. ఫైనల్స్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తారు. 2023 డిసెంబర్ 1 నుంచి 10వ తేదీ వరకు థాయ్‌లాండ్‌లో జరగనున్న 20వ ఐజెఎస్‌ఓ ఫైనల్స్‌లో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించే జట్టులో 6 స్థానాలకు 2 స్థానాలను కైవసం చేసుకోవడం





ద్వారా నారాయణ స్కూల్స్‌కి చెందిన విద్యార్థులు అర్హత సాధించి తమదైన ముద్ర వేశారు. ఐజెఎస్‌ఓ అనేది సైన్స్ పట్ల మక్కువతో పాటు 16 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న విద్యార్థుల కోసం ఒక అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే పోటీ. ఐజెఎస్‌ఓ ప్రధాన లక్ష్యం యువ విద్యార్థులలో శాస్త్రీయ జ్ఞానం, అవగాహనను ప్రోత్సహించటం, సైన్స్ పట్ల వారి ఆసక్తని పెంపొందించటం. ఈ ప్లాట్‌ఫారమ్ వివిధ దేశాల నుంచి ప్రతిభావంతులైన యువకులను సవాలు చేసే శాస్త్రీయ పరీక్షల్లో పోటీ పడేలా చేస్తుంది.

పోటీలో పాల్గొనేవారు వారి సైద్ధాంతిక పరిజ్ఞానం, సమస్య పరిష్కార నైపుణ్యాలు, శాస్త్రీయ భావనలపై ఆచరనాత్మక అవగాహనపై పరీక్షించబడతారు. ఈ సందర్భంగా డైరెక్టర్స్ డాక్టర్ పి.సింధూర నారాయణ, పి. శరణి నారాయణ మీడియాతో మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచానికి ధీటుగా నారాయణ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. సబ్జెక్టు బేసిక్స్‌పై స్ట్రాంగ్ ఫౌండేషన్‌తో పాటు ఫండమెంటల్స్‌లో కూడా సమగ్ర అవగాహన కలిగి ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్కూల్ విద్యకు ఆధునిక విద్యావిధానాలు జోడించి విద్యనందిస్తున్నామన్నారు. నేటి పోటీ ప్రపంచం విసిరే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ నిరంతరం విజేతగా నిలిచేలా ఆత్మవిశ్వాసాన్ని విద్యార్థుల్లో నింపుతున్నామన్నారు. ఘన విజయం సాధించిన విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కె.పునీత్ ప్రత్యేకంగా అభినందించారు.

### ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఆన్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో పిజిక్స్ ఒలింపియాడ్‌లో అపూర్వ ప్రతిభ చూపిన నారాయణ విద్యార్థులు

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియమ్స్, భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఆన్ అస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ జూనియర్ విభాగంలో అద్భుత ప్రతిభతో నారాయణ విద్యార్థులు అకట్టుకున్నారు. 2023 సెప్టెంబర్ 24 నుంచి 30 వరకు గ్రీస్‌లో జరగనున్న ఐఓఏఏ జూనియర్ విభాగంలో భారత దేశానికి ప్రాతనిధ్యం వహించే జట్టులో 3 స్థానాల్లో 2 స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు అద్భుతమైన విజయాన్ని సాధించారు. ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఆన్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ ఒలింపియాడ్‌లో భారత దేశం తరఫున ప్రాతినిధ్యం వహించడానికి ముగ్గురు విద్యార్థుల్ని కౌన్సిల్ ఎంపిక చేసింది.

ఇది ఇండియన్ నేషనల్ ఆస్ట్రానమీ(జూనియర్) ఒలింపియాడ్(ఐఎన్ఏఓ జూనియర్) ఆధ్వర్యంలో కార్యక్రమం ద్వారా నిర్వహించబడినది. కఠినమైన ఎంపిక ప్రక్రియ ద్వారా పదో తరగతి విద్యార్థి నారాయణ సిద్దార్థ్ గోపాల్ ఓరియంటేషన్-కమ్-సెలక్షన్ క్యాంప్(ఓసిఎస్‌సి)లో థియరీ, ప్రాక్టికల్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న మరో నారాయణుడు సాత్విక్ పట్నాయక్, అతనితో ఎంపికైన జట్టులో సభ్యునిగా చేరాడు. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు సింధూర, పి.శరాణిమ మాట్లాడుతూ ఈ గర్వించదగ్గ క్షణాన్ని పంచుకుంటూ, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. అవిశ్రాంతంగా మద్దతు ఇచ్చిన అధ్యాపకులు, మార్గదర్శలకు కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

## బాధిత కుటుంబాలకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పరామర్శ

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్ 6, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని రేగడిగడ్డ తండా శివారులో సోమవారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మరణించారు. వివరాల్లోకి వెళ్తే.. అభంగపట్నం, మల్కాపూర్ గ్రామాలకు చెందిన వడ్డె పెద్దరాజు, కుమారస్వామిలు ఇద్దరు బైక్, టీవీఎస్ చాంప్‌పై బయలుదేరారు. రేగడిగడ్డ తండా వద్ద ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. అభంగపట్నం గ్రామానికి చెందిన వ్యక్తి హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్నాడు. మరోవ్యక్తి మల్కాపూర్‌కు చెందిన రోజూకూలీ. బైక్‌పై అతని భార్య కూడా ఉండడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా ఉండడంతో మహబూబ్‌నగర్ జిల్లా జనరల్ దవాఖానకు తరలించారు. విషయం తెలుసుకున్న ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సోమవారం రాత్రి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని బాధితులకు భరోసానిచ్చారు.



మంత్రి గంగుల కమలాకర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

# 130 బిసి కులాలకు రూ. లక్ష రుణానికి చర్యలు తీసుకోండి

## మంత్రి గంగుల కమలాకర్‌కు ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** గతంలో సిఎం కెసిఆర్ ప్రకటించిన విధంగా బిసిబంధు పథకం ప్రవేశపెట్టి ఒక్కో కుటుంబానికి రూ.10లక్షలు మంజూరు చేయాలని అలాగే ఇటీవల ప్రకటించిన లక్ష రూపాయల రుణం పథకాన్ని బిసి జాబితాలోని 130కులాలకు వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఎంపి. ఆర్.కృష్ణయ్య బిసి సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్‌ను కోరారు. ఈమేరకు మంగళవారం సెక్రటేరియట్‌లోని మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రం వ్యాప్తంగా బిసిలలో ఉన్న 16 ప్రధాన డిమాండ్లపై చర్చించి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బిసిబంధు, లక్షరుణంతోపాటు పెండింగ్‌లో ఉన్న 5లక్షల 47వేల దరఖాస్తులకు రుణాలు మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. అలాగే విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు పూర్తి ఫీజులు చెల్లించాలని కోరామన్నారు. మంత్రి స్పందిస్తూ తమ డిమాండ్లను ముఖ్యమంత్రితో చర్చించి బిసిలలోని అన్నికులాలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కృష్ణయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, జిల్లపల్లి అంజి, వేముల రామకృష్ణ, అల్లంపల్లి రాంకోటి తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై సర్కారు కక్ష పూరితచర్యలు

## కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఒక వైపు దశాబ్ది ఉత్సవాలు ఘనంగా ప్రభుత్వం నిర్వహిస్తుందని, మరోవైపు రైతుల పట్ల కక్ష పూరిత చర్యలకు పాల్పడుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిపిసిసి ఫిషర్‌మెన్ చైర్మన్ మెట్టుసాయికుమార్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాష్ట్రకు వెళ్లి కిసాన్ సర్కార్ అని ప్రగల్భాలు పలకడం కాదు, రాష్ట్రంలో బాధ పడుతున్న రైతుల కన్నీళ్లు తుడవాలి. రూ.2లక్షల తీసుకున్న డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదా? రూ.3లక్షల కమిషన్ తీసుకుని దళిత బంధు ఇవ్వలేదా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ నెంబర్ వన్ అంటున్నావు, నేను చేప్తున్న ఆరోపణలపై స్పెషల్ సిట్ వేయాలని డిమాండ్ చేయాలన్నారు. దళిత బంధులో కమిషన్ తీసుకోవటం లేదని నిరూపిస్తే, నేను రాజకీయ సన్యాసం తీసుకోవటానికి కూడా రెడీ అన్నారు. నూతన సచివాలయం వద్దకు సాధారణ ప్రజలకు కాదు, ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కూడా ఆంక్షలు అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రజలకు అడుగడుగునా అన్యాయం జరుగుతుందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు తెలంగాణలో అధికారంలోకి వస్తాయని అనుకుంటున్నాయి, అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ కాదు అన్నారు. సూర్యాపేటలో పెద్ద ఎత్తున బిసి గర్జన సభ పెట్టాలని ఆలోచిస్తున్నామన్నారు.



మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు

# గ్రూప్-1పేపర్ లీకేజీపై రాష్ట్రపతి, ప్రధానికి లేఖ రాశాం

## ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** గ్రూప్-1 పేపర్ లీకేజీపై రాష్ట్రపతి, ప్రధానికి లేఖ రాసినట్లు ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ తెలిపారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నేరస్థులతో మళ్లీ పరీక్షలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. గ్రూప్ 1 పేపర్ లీకేజీలో ఎ1లో ఉన్న ప్రవీణ్‌కి గ్రూప్ 1 పరీక్ష రాయడానికి బోర్డు సెక్రటరీ అనితా రామచంద్రరణన అనుమతి ఎలా ఇస్తారనిప్రశ్నించారు. గత సంవత్సరం ఆగస్టు 26న జూనియర్ లైన్‌మెన్ పరీక్షల్లో మాస్ కాపియింగ్ జరిగిందని పోరాటం చేస్తే దాని రద్దు చేస్తామన్నారు. మళ్లీ ఫిబ్రవరి 2న జూనియర్ లైన్‌మెన్ పరీక్ష నిర్వహించారన్నారు. అసిస్టెంట్ ఇంజనీరింగ్ పరీక్ష రెండు బోర్డులు నిర్వహించాయి.

అందులో రమేష్ లీక్ చేసిన పేపర్ ఏంటో బయటపెట్టాలి. రమేష్‌పేరు బయటకు రాగానే రిజల్ట్ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కీసరలో గీతాంజలి ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ మాస్ కాపియింగ్ జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని బోర్డుల పేపర్లు లీక్ చేసిందన్నారు. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్లు కూడా ప్రభుత్వ తప్పుని కప్పి పుచ్చుతున్నారన్నారు.

# సామ్రాజ్యవాదులకు తలొగ్గుతున్న నయా ఫాసిస్టు ప్రధాని మోడీ

- ప్రముఖ ఆర్థిక, రాజకీయ విశ్లేషకుడు ప్రొ. ప్రభాత్‌పట్నాయక్





ప్రసంగిస్తున్న ప్రముఖ ఆర్థిక, రాజకీయ విశ్లేషకుడు ప్రొ. ప్రభాత్ పట్నాయక్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 6, ప్రభాతవార్త:** అంతర్జాతీయ సామ్రాజ్యవాదులకు తలొగ్గుతున్న నయా ఫాసిస్టు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అని ప్రముఖ ఆర్థిక, రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ అన్నారు. వ్యవసాయాన్ని సరుకుగా మార్చడమే లక్ష్యంగా సామ్రాజ్యవాదులు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ అందుకు అనుగుణంగా మూడు వ్యవసాయ చట్టాలు తీసుకొచ్చిందని గుర్తు చేశారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో అరిబండి ఫౌండేషన్, తెలంగాణ రైతు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మారుతున్న సంబంధాలు, వాతావరణం, వ్యవసాయ జాతీయ విధానం-వానాకాలం పంటల సాగుపై రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సందర్భంగా అరిబండి లక్ష్మీనారాయణ స్మారకోపన్యాసంలో ప్రభాత్ పట్నాయక్ మాట్లాడుతూ సామ్రాజ్యవాదులు వ్యవసాయ రంగంలోకి చొచ్చుకొస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుపండిస్తున్న పంటల్లో వాణిజ్యం లేదని, మొఘల్ సామ్రాజ్యంలోనూ ఆ పరిస్థితులు లేవని అన్నారు. పెట్టుబడిదారల మార్కెట్‌కకు వ్యవసాయ ఉత్పత్తులను సరుకుగా మార్చేందుకు పెట్టుబడిదారులు అన్నిరకాలుగా ప్రయత్నాలు చేసిందని, అందుకు రైతుల భూములను తమ ఆధీనంలోకి తెచ్చుకోవాలనేది వారి కుట్రగా ఉందన్నారు.

సాగు విస్తీర్ణంతో పాటు ఉత్పాదకత పెరిగింది కానీ, పెట్టుబడిదారి విధానానికి అనుకూలంగా మారలేదని, అందుకనే వ్యవసాయంలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమయ్యారని అన్నారు. దేశ ప్రజల అవసరాలు తీర్చుకుంటూనే విదేశాలకు వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతి చేసేస్థాయికి చేరుకున్నాయని అన్నారు. ఈ క్రమంలో నయా ఉదారవాద విధానాలు అమల్లోకి వచ్చాయని అన్నారు. భిన్నమైన పద్ధతులతో పేద దేశాలను దోచుకునేందుకు సామ్రాజ్యవాదులు ఉదారవదా విధానాలను ప్రారంభించారని విమర్శించారు. వేతనాలు కత్తిరించడం, వడ్డీరేట్లు పెంచడం, సబ్సిడీలు తగ్గించడం, అంతర్జాతీయ మారకం రేటులో మార్పులు చేయడం వంటి చర్యలకు పాల్పడుతుందన్నారు. అఃలభారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణణ్ మాట్లాడుతూ రైతుల ఆదాయం రెట్టింపు చేస్తాయని, వ్యవసాయ ఉత్పత్తులకు 50శాతం కలిపి మద్దతు ధర నిర్ణయిస్తామంటూ మోడీ హామీ ఇచ్చారని అన్నారు. వ్యవసాయరంగం సంక్షోభ ఫలితంగా దేశంలో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

వ్యవసాయం కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్తే వారిచే పెత్తనం అవుతుందన్నారు. వ్యవసాయ రంగ నిపుణులు డాక్టర్ అల్దఫ్ జానయ్య మాట్లాడుతూ ఆహారభద్రత కల్పించడానికి గత ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకున్నాయన్నారు. మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నరసింహారెడ్డి, రైతు సంఘం నేతలు బొంతల చంద్రారెడ్డి, పి.జంగారెడ్డి, అరబండి ఫౌండేషన్ డాక్టర్ అరిబండి మనోహర్, డాక్టర్ అరిబండి అనీల్‌కుమార్, వ్యవసాయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ రాజిరెడ్డి, ఎఐకెఎస్ జాతీయ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్, టి.సాగర్, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, ప్రొఫెసర్ జలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించండి

## తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొ.కోదండరాం అన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 17,282 మంది రేషన్ డీలర్లు చేస్తున్న సమ్మెకు టిజెఎస్ పార్టీ తరుపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు. రేషన్ డీలర్లు తమ న్యాయమైన 22 డిమాండ్ల సాధన కోసం సమ్మెకు దిగారన్నారు. గత కొన్ని నెలలుగా డీలర్లు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకునిపోయినా పట్టించుకోలేదన్నారు. గత మూడు నెలల నుంచి రేషన్ డీలర్లకు రావాల్సిన కమిన్‌ను ప్రభుత్వం ఇంత వరకు చెల్లించలేదన్నారు.

వీటిని వెంటనే చెల్లించాలన్నారు. గతంలో రేషన్ షాపుల ద్వారా తొమ్మిది రకాల వస్తువులను పంపిణీ చేసేవారని, దీంతో కొంత ఎక్కువగా కమిషన్ వచ్చేదని తెలిపారు. నేడు ఒక బియ్యం మాత్రమే పంపిణీ చేస్తున్నారని, దీంతో రూ.8000కు మించి కమిషన్ రావడం లేదన్నారు. ఈ వచ్చే అరకొర కమిషన్‌లోనే డీలర్లు హమాలీల ఖర్చు, గోనె సంచుల ఖర్చులు భరించాల్సి వస్తుందన్నారు. ఇకనైనా డీలర్ల న్యాయపరమైన డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# రేషన్ డీలర్ల సమ్మె విరమణ

### కమీషన్ పెంపు ప్రతిపాదన

### సిఎం దృష్టికి: మంత్రి గంగుల

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** రేషన్ డీలర్ల సంక్షేమం విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. తమ డిమాండ్‌ల సాధన కోసం సమ్మె చేస్తామన్న రేషన్ డీలర్లతో మంత్రి గంగుల కమలాకర్ సచివాలయంలో భేటి అయ్యారు. మంత్రి ఇచ్చిన హామి మేరకు తక్షణమే సమ్మె విరమించి రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ పంపిణీ తక్షణమే పంపిణీచేస్తున్నామని రేషనల్ డీలర్ల జేఏసి చైర్మన్ నాయికోటి రాజు, ఇతర నేతలు మంత్రి సమక్షంలో ప్రకటించారు. గతంలో ఇచ్చిన హామి మేరకు రేషన్ డీలర్ల సంక్షేమం విషయంలోనప్రభుత్వం కట్టుబడి ఉందన్న మంత్రి గంగుల, 2 కోట్ల 83లక్షల పేదల ప్రయోజనాల పరిరక్షణ ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమైందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ ఒక్కరూ ఆకలితో ఉండకూడదన్న ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందుకోసం రేషన్ డీలర్లు సహకరించాలని సూచించారు. ఇప్పటికే గత సమావేశంలో ప్రధాన సమస్యలపై స్పష్టత ఇచ్చామన్నారు. వాటి పరిష్కారంలో ప్రభుత్వం అన్ని కార్యక్రమాలను పూర్తిచేస్తుందన్నారు. కమిషన్ పెంపు ప్రతిపాదనను ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళతానని మంత్రి గంగుల కమలాకర్ ఇచ్చిన హామిపై రేషన్ డీలర్ల జెఏసి సంతోషం వ్యక్తం చేసింది. తక్షణమే సమ్మె విరమించి రేషన్ పంపిణీని ప్రారంభిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అనిల్‌కుమార్, సిఆర్‌ఓ బలమాయాదేవి, జాయింట్ కమిషనర్‌న ఉషారాణి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రేషన్ డీలర్ల జేఏసి చైర్మన్ నాయికోటి రాజు, కన్వీనర్ రవీందర్ కో కన్వీనర్ మల్లిఖార్జునగౌడ్, గౌరవ అధ్యక్షులు అనంతయ్య, హైదరాబాద్ జిల్లా ప్రసిడెంట్ శ్రీకాంత్ రేషన్ డీలర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.



# 9న కుల, చేతివృత్తులకు రూ.లక్ష ఆర్థిక సాయం

### వెబ్‌సైట్‌ను ప్రారంభించిన మంత్రి గంగుల కమలాకర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 6:** రాష్ట్ర ప్రభుత్వం విశ్వబ్రాహ్మణ, నాయీ బ్రాహ్మణ, రజక,కుమ్మరి,మేదరి వంటి కులవృత్తులు, చేతి వృత్తులనే నమ్ముకని జీవిస్తున్న వారికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయాన్ని అందించనుంది. దీనికి సంబంధించి విధివిధానాలను వేగంగా రూపొందించి, లబ్దిదారులను ఎంపిక చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. ఈ నేపథ్యంలో వెనుకబడిన వర్గాల కులవృత్తులు,చేతివృత్తులకు రూ. లక్ష ఆర్థిక సాయం అందించే ప్రక్రియ మొదలైంది. దరఖాస్తుల ప్రక్రియ మంగళవారం నుండి అందుబాటులోకి వచ్చింది. దీని కోసం రూపొందించిన వెబ్ సైట్‌లో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ వెబ్ సైట్‌ను బిసి సంక్షేమ శాఖ మంత్రి జి కమలాకర్ ప్రారంభించారు. ఫొటో, ఆధార్, కుల ధృవీకరణ పత్రంతో సహా 38 కాలమ్‌లతో దరఖాస్తును రూపొందించింది. ఈ వెబ్ సైట్ ద్వారా తక్షణమే దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ నెల 6 నుండి 20వ తేదీ వరకూ దరఖాస్తు చేసుకోవాలని మంత్రి తెలిపారు. కాగా, ఈ కార్యక్రమాన్ని ఈనెల 9వ తేదీన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మంచిర్యాల జిల్లాలో లాంఛనంగా ప్రారంభించనున్నారు. అదే రోజు అన్ని నియోజకవర్గాల్లో మంత్రులు,ఎమ్మెల్యేలు లబ్దిదారులకు రూ.లక్ష పంపిణీ చేయనున్నారు.

# తెలంగాణలో టిడిపికి పూర్వవైభవం

- రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం పనిచేస్తున్న టిడిపి
- టిఎస్‌టిడిపి నేతల సమావేశంలో చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 6:** తెలంగాణ దేశంలోనే నంబర్‌వన్ రాష్ట్రంగా నిలుస్తోందంటే అందుకు కారణం తెలుగుదేశం పార్టీ వేసిన పునాదే కారణమని టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో అడుగడుగునా తెలుగుదేశం ముద్ర ఉంటుందని తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడుగా నియమితులైనందుకు చంద్రబాబును మంగళవారంనాడు ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించి... శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన ప్రసంగించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని తెలుగువారి కోసం తెలుగుదేశం పార్టీ పనిచేస్తోందని వివరించారు. ప్రతి తెలుగువాడిని సంపన్నుడిగా చేయడమే టిడిపి లక్ష్యమని పేర్కొన్నారు. తెలుగు జాతి ఎక్కడ ఉంటే అక్కడ తెలుగుదేశం పార్టీ ఉంటుందన్నారు. టిడిపి వచ్చిన తర్వాతనే తెలుగువారి ప్రతిభ... ప్రపంచానికి చాటి చెప్పే పరిస్థితి వచ్చిందని అభిప్రాయపడ్డారు. మరోసారి తనకు పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని వివరించారు. తెలుగువారైన ఎన్టీఆర్, పీవీ నరసింహారావులు దేశానికి దశ దిశను చూపించారని కొనియాడారు. ప్రస్తుతం తెలంగాణ అభివృద్ధితో ముందుకు దూసుకెళ్లోందని అందుకు నాడు వేసిన బాటనే కారణమని గుర్తు చేసుకున్నారు. మళ్లీ తెలంగాణలో టిడిపిని బలమైన పార్టీగా తయారు చేసేందుకు కార్యకర్తలు అందరూ సహకరించాలని కోరారు. మొన్నటి మహా నాడుకుమ తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ మహేం ద్రానికి భారీగానే పార్టీ శ్రేణులు, కార్యకర్తలు హాజరయ్యారని ఈ సందర్భంగా టిడిపి అధినేత తెలియజేశారు. ఆంధ్ర ప్రదేశ్‌లో మళ్లీ నూటికి నూరు శాతం తెలుగుదేశం పార్టీనే అధికారంలోకి వస్తోందని, అందులో ఎలాంటి సందేహం లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. ఏపీలో ఉన్నట్లే తెలంగాణలో కూడా మళ్లీ... పార్టీకి పూర్వవైభవం వస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో అధికారంలో లేకపోయినా మీ ఉత్సాహం బాగుందని కొనియాడారు. ఇలానే ఉంటే భవిష్యత్ మనదే అని జోస్యం చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ క్యాడర్ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలుగువాళ్లు ప్రపంచం నలుమూలలా ఉన్నారంటే అది తెలుగుదేశం పార్టీ ఘనేత అని, ఆనాడు ఐటీ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. హైదరాబాద్‌ను ప్రతి అంగుళం అభివృద్ధి చేశానన్న సంతృప్తి ఉందన్నారు. తన తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు అభివృద్ధిని కొనసాగించారని పేర్కొన్నారు. ఏపీ సిఎం అభివృద్ధిని ఆపేసి విధ్వంసాన్ని కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం టిడిపి పనిచేస్తోందని,తెలంగాణ గడ్డ మీదనే టిడిపి పుట్టిన విషయం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని చెప్పారు. ఐటీ అన్నం పెడుతుందానని అప్పట్లో అందరూ ఎగతాళి చేశారని ఆయన గుర్తు చేశారు.



మంగళవారం ఎన్టీఆర్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న చంద్రబాబు

టిటిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ పార్టీ బలోపేతం కోసం బాగా పనిచేస్తున్నారని కితాబు ఇచ్చారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం, టిటిడిపి కమిటీలు పూర్తి చేయటం అభినందనీయమని పేర్కొన్నారు. ఇటీవల ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరుపుకున్నామని... వందన ప్రధాన నగరాల్లో వేడుకలు ఘనంగా జరిగాయని చంద్రబాబునాయుడు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా ఆయన ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ పూలమాలతో సత్కరించారు. అనంతరం పార్టీ శ్రేణులు, కార్యకర్తలతో చంద్రబాబు ఫోటోలు దిగారు.

# రైతన్న కన్నీరు కనిపించడం లేదా?

- గడీల పాలనకు స్వస్తి పలుకుదాం
- భూ నిర్వాసితుల పరిహారానికి జాప్యమెందుకు?: సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

**అచ్చంపేట, జూన్ 6, ప్రభాతవార్త:** ప్రాజెక్టుల నిర్మాణం పేరిట భూమిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న రైతుల వద్ద బలవంతంగా భూములను లాక్కొని కాలువలు తీసి పరిహారం అందిస్తామని రైతులను నమ్మబలికి పరిహారమివ్వకుండా జాప్యం చేయడంతో రైతన్నలు కన్నీరు మున్నీరై విలపిస్తున్నారు, భూమిపై పరిహారం అందక బతుకు భారమై వలసలు వెళ్లలేక, చావలేక, బ్రతకలేక అంటూ ఉన్న కాస్త భూమిలో గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తూ కాలం వెల్లదీస్తున్న రైతన్నల అర్ధనాధాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రశ్నించారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా మంగళవారం అచ్చంపేట నియోజకవర్గంలోని సిద్దాపూర్ మండలంలో పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్కను పాదయాత్రలో మర్లపాడు గ్రామానికి చెందిన రెడ్యానాయక్, రైతులు హన్మంత్‌నాయక్, భోజ్యానాయక్, జగన్‌నాయక్, సత్యనాయక్, రామ్లీనాయక్, రమేష్ భూములు కోల్పోయి అవస్థలు పడుతున్న గోడును బోరున విలపిస్తూ మమ్మల్ని ఆదుకోవాలంటూ కన్నీరు మున్నీరై వేడుకున్నారు. నక్కలగండి రిజర్వాయర్ ప్రాజెక్టు క్రింద భూములు కోల్పోతే అక్కడి నుంచి పొట్ట చేతపట్టుకొని గుడిసెలు వేసుకొని బ్రతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ధరణి వెబ్‌సైట్ ద్వారా 105 సంవత్సరాలుగా కాస్తులో ఉన్న వంశోద్ధారకుల పేర్లు లేకుండా మాయం చేసి రైతు నోట్లో మట్టికొట్టారని పేర్కొన్నారు. కాయకష్టం చేసుకొని బ్రతికేవాళ్లకు కేసులంటే ఏమిటో తెలియని, మా భూములకు మాకు ఇప్పించాలంటూ భట్టి ముందు బోరున విలపించారు.



సిద్ధాపూర్‌లో కొనసాగుతున్న పీపుల్స్‌మార్చ్ పాదయాత్రంలో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

### గడీల పాలనకు స్వస్తి పలుకుదాం..

అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కబంధ హస్తాలలో బంది చేసి నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దొరల దాసోహానికి బలి చేస్తున్న కేసీఆర్ అధికార అహంకారాన్ని బద్దలు కొట్టి తెలంగాణ తల్లిని దొరల గడిల నుంచి విముక్తి పర్చేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు, తెలంగాణ ప్రజలు ముక్తకంఠంతో ఏకమవుతున్నారని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క హెచ్చరించారు. ఆంధ్రా వలస పాలకుల పాలనలో తెలంగాణ ఆగమైందని, ప్రగల్బాలు పలికి తెలంగాణ ప్రజలను రెచ్చగొట్టి బలిదానాలు చేసుకునే విధంగా ప్రేరేపించి ఎందరో ప్రాణాలను బలిగొన్న కేసీఆర్‌కు అమరుల కుటుంబాలపై చిత్తశుద్ధి లేకుండా నేటికి కూడా పట్టించుకున్న పాపన పోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తే నీళ్లు, నిధులు, నియామకాలు మనమే చేసుకోవచ్చునని, ఎవరో పెట్టిన భిక్షకు తెలంగాణ ప్రజలు ఎదురు చూడాల్సిన అవసరం లేదని మాట్లాడిన అనాటి మాటలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, మాజీ ఎంపీ మల్లురవి, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మైసూర్ ఎక్స్‌ప్రెస్‌లో మంటలు

### తప్పిన పెనుప్రమాదం

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 6, ప్రభాతవార్త :** కాచిగూడ నుంచి మైసూర్ వెళ్లే ట్రైన్ మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ రైల్వే స్టేషన్ పరిధిలో రాగానే మంటలు చెలరేగడంతో ఒక్కసారిగా అందరూ ఉలిక్కిపడ్డారు. బాలానగర్ ప్రాంతానికి రాగానే రైలులో పొగలు రావడంతో గమనించిన పైలెట్ ట్రైన్ ఆపాడు. గమనించగా చక్రాల వద్ద బ్రేక్ రాయడం కారణంగా మంటలు చెలరేగుతున్నట్లు గుర్తించారు. రైల్వే సిబ్బంది, అధికారుల అప్రమత్తత ముంద స్తుగానే గుర్తించడంతో పెనుప్రమాదం తప్పిందని ప్రయాణికులు చెప్పారు. రెండు చోట్ల చక్రాల వద్ద మంటలు వ్యాపించడంతో అధికారులు వెంటనే ట్రైన్ ఆపి రైల్వే ఇంజినీర్లతో సాయంతో సమస్యను పరిష్కరించడంతో ప్రయాణికులంతా ఊపిరి పీల్చుకున్నారు.



రైలు చక్రాల వద్ద మంటలు చెలరేగుతున్న దృశ్యం

# సాగునీటి రంగంలో నవశకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 6:** మండే వేసవిలో చెరువులు మత్తళ్లు, చివరి ఆయకట్టుకూ సాగు నీళ్లు..9 ఏండ్లలోనే తెలంగాణ... మాగాణం అయ్యింది. అందుకు కారణం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు



కార్యదక్షత,దూరదృష్టి,ప్రాజెక్టుల రీ ఇంజనీరింగ్, రీ డిజైన్‌తో తెలంగాణ సాగునీటి రంగంలో నవశకం ప్రారంభమైందని రాష్ట్ర సమాచార శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ జల విజయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ మానసపుత్రిక కాళేశ్వరం ప్రాజెక్టుది కీలక భూమిక. రికార్డు సమయంలో భారీ ప్రాజెక్టును పూర్తి చేయడం ఒక విశేషమైతే, దాని ఫలాలు తెలంగాణ అంతటికీ అందించటం మరో విశేషం. కాళేశ్వరం ప్రాజెక్టుకు 2016 మే 2న శంకుస్థాపన జరగ్గా, మూడేండ్లలోనే పూర్తి అయి 2019 జూన్ 21న ప్రారంభవమైంది. అప్పటి వరకు గోదావరి నుంచి 90 టిఎంసీలను కూడా పూర్తి స్థాయిలో వాడుకోలేని దుస్థితి. నేడు గరిష్టంగా 400 టిఎంసీలకు పైగా నీటిని వినియోగించుకునే స్థాయికి ఎదిగామంటే సాధించిన ప్రగతి ఎంతో అర్థం చేసుకోవచ్చు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు చరిత్రలో తొలిసారిగా కాకతీయ కాల్వ చివరి భూముల వరకు గోదావరి నీళ్లు అందుతున్నాయి. మరోవైపు కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను సైతం ప్రాధాన్యత క్రమంలో ప్రభుత్వం పూర్తి చేస్తున్నది. పాలమూరు జిల్లాను తీసుకుంటే ఇక్కడ ఏకంగా 4 ప్రాజెక్టులు అందుబాటులోకి రావడంతో 8లక్షల ఎకరాలకు పైగా అయకట్టుకు సాగునీరు అందుతున్నది. కోయిల్సాగర్ ద్వారా 50,250 ఎకరాలకు సాగునీరు అందుతున్నది. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా 3,85లక్షల ఎకరాలకు జీవం వచ్చింది. రాజీవ్ భీమా ద్వారా రూ.2.03 లక్షల ఎకరాలు,నెట్టెంపాడు కింద మరో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతున్నది. కాళేశ్వరంతో కరువు ప్రాంతం నీళ్లతో కళకళలాడుతున్నది. బీడు భూముల్లో పసిడి పంటలు పండుతున్నాయి. సాగు విస్తీర్ణం అమాంతం రెట్టింపు అయ్యింది. 2014-15లో యాసంగి, వానాకాలం కలిపి 1.31 కోట్ల ఎకరాలు ఉన్న సాగు విస్తీర్ణం, 2022-23లో 2.09 కోట్ల ఎకరాలకు పెరిగింది. అదనంగా ఏటా 15-20 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవుతున్నాయి.

### వానాకాలం,యాసంగి కలిపి మొత్తం సాగు విస్తీర్ణం (కోట్ల ఎకరాలు)

2014-15లో 1.31 కోట్ల ఎకరాలు, 2015-16లో 1.21 కోట్ల ఎకరాలు, 2016-17లో 1.48 కోట్ల ఎకరాలు, 2017-18లో 1.50 కోట్ల ఎకరాలు, 2018-19లో 1.43 కోట్ల ఎకరాలు, 2019-20లో 1.88 కోట్ల ఎకరాలు, 2021-22లో 2.04 కోట్ల ఎకరాలు, 2021-22లో 1.95 కోట్ల ఎకరాలు, 2022-23లో 2.09 కోట్ల ఎకరాలకు పెరిగింది. 2004 నుంచి 2014 వరకు పదేండ్లలో తెలంగాణ ప్రాజెక్టులపై ఉమ్మడి సర్కారు పెట్టిన ఖరచ్చు రూ.38,405.2 కోట్లు, కాగా 9 ఏండ్లలో అనగా 2014 నుంచి 2023 వరకు ప్రాజెక్టులపై తెలంగాణ సర్కారు వెచ్చించిన మొత్తం రూ.1.69 లక్షల కోట్లు, 75 ఏండ్లలో దేశవ్యాప్తంగా పెరిగిన సాగు విస్తీర్ణం 7.7 శాతం, కాగా 9 ఏండ్లలో తెలంగాణలో పెరిగిన సాగు విస్తీర్ణం 117శాతం, 9 ఏండ్లలో పెరిగిన సగటు భూగర్భ జల మట్టం 4.14 మీటర్లు.

### ఏడేళ్లలో తెలంగాణ సర్కారు పూర్తి చేసిన పెండింగ్ ప్రాజెక్టులు

కల్వకుర్తి,రాజీవ్ భీమా, నెట్టెంపాడు,కోయిల్సాగర్, మిడ్ మానేర్,సింగూరు కెనాల్స్, ఎల్లంపల్లి,కిన్నెరసాని, పాలెంవాగు, కుమ్రంభీం మత్తడి వాగు, నీల్వాయి, జగన్నాథ్‌పూర్. ఇక ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం టెక్నాలజీ వినియోగిస్తున్నది. ప్రాజెక్టు నిర్వహణకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్,మొబైల్ యాప్‌లను రూపొందించింది. పంప్‌హౌజ్‌లు,జలాశయాలు,కాలువలు, చెరువులు, వర్షపాతం వివరాలు,నదుల ఇన్‌ఫ్లో,భూగర్భ జలాల పరిస్థితి, తదితర సమస్త సమాచారం అంతా ఒకే చోట లభ్యం కానున్నది. నదుల్లోకి వచ్చే నీటిని,కిందికి విడుదల చేసే నీటి పరిమాణాన్ని అంచనా వేయడానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇందులో పొందుపరిచారు. జలాశయాలు,చెరువుల్లో ఎంత నీరు ఉన్నది? ఎంత ఖాళీ ఉన్నది అన్న సమాచారాన్ని తెలుసుకునే అవకాశం కలగనున్నది. తెలంగాణ సాగునీటి రంగంలో సాధించిన విజయాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. కరువు పరిస్థితులు తలెత్తకుండా నిత్యం జలధారలతో భూములు తడిసేలా ప్రభుత్వం చేసిన కృషి ఫలించింది. సాగువెతలు తీరాయి. నీటి కరువు ఆగిపోయింది. భవిష్యత్తులో తెలంగాణ సాగు నీటి రంగం మరింత విస్తృతమై నీటి నిలువులు సమృద్ధిగా ఉండగలవని ఆశించవచ్చునని ప్రభుత్వ సమాచార శాఖ తెలియజేసింది.

# మైక్రో ఇరిగేషన్‌తో రూ.9,455 కోట్ల ప్రయోజనం

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** తెలంగాణలో మైక్రో ఇరిగేషన్ సత్ ఫలితాలు ఇస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా భారీ సబ్సిడీ కింద మైక్రో ఇరిగేషన్ పరికరాలను అందించడంతో ఉద్యానవన రైతులకు కలిసొచ్చింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మైక్రో ఇరిగేషన్ (బిందు సేద్యం) ప్రాజెక్టు కింద ఇప్పటి వరకూ 7.78 లక్షల ఎకరాల్లో అమలు చేయడం జరిగింది. ఇందులో 5.42 లక్షల ఎకరాల్లో బిందు సేద్యం, 2.36 లక్షల ఎకరాల్లో స్ప్రింక్లర్లను ఏర్పాట్లు చేశారు. ఈ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా మొత్తంగా 19.78 లక్షల ఎకరాల్లో వీటి పరికరాలను ఉపయోగించి సాగు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టును అమలు చేయడం ద్వారా 2.94 లక్షల మంది రైతులు లబ్దిపొందారు. డ్రిప్ విధానం, స్ప్రింక్లర్లతో సహా మైక్రో ఇరిగేషన్ పరికరాల నిమిత్తం సబ్సిడీ కోసం ఇప్పటి వరకూ 2,048 కోట్ల రూపాయలను తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేసింది. ఫలితంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 9,455 కోట్ల రూపాయల మేర రైతులు ప్రయోజనం పొందినట్లు ఉద్యాన శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ విధంగా ప్రయోజనం పొందిన వారిలో షెడ్యూలు కులాలు, తెగలు, చిన్న, సన్నకారు రైతులే ఎక్కువ మంది ఉన్నారు.

మరోపక్క సంప్రదాయ వ్యవసాయ పద్ధతులతో పోలిస్తే మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టులను అమలు చేయడం వల్ల తెలంగాణలో మొత్తం 1,703 యూనిట్ల మేర విద్యుత్ వినియోగం తగ్గినట్లు అధికవర్గాలు అంచనా వేశాయి. దీంతో 76.67 కోట్ల రూపాయల చొప్పున విద్యుత్ బిల్లులు ఆదా అయ్యాయి. అలాగే 25.54 టిఎంసిల నీటిని ఆదాచేయం జరిగింది. కాగా వీటితో పాటు, బిందు సేద్య విధానం ద్వారా వివిధ పంటల ఉత్పత్తి 52.30 శాతం పెరుగుద నమోదైంది. ఇందువల్ల రైతాంగానికి 2,049 కోట్ల రూపాయల మేర అదనపు ప్రయోజనాలు లభించాయి. ఇదే సమయంలో లేబర్ కాంపొనెంట్ ఖర్చు కూడా 94 కోట్ల రూపాయలు తగ్గింది.

కాగా 2016-17, 2017-18 సంవత్సరాల్లో 1.38 లక్షల మంది రైతులు నాబార్డ్ సాహాయం కింద మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు నిమిత్తం లబ్ది పొందినట్లు అధికారిక వివరాలు వెల్లడించాయి. వీరిలో దాదాపు 1.14 లక్షల మంది చిన్న, సన్నకారు రైతులు ఉండగా, వీరిలో 27,535 మంది ఎసీస, ఎస్టీలకు చెందిన రైతులతో సహా 2.74 లక్షల ఎకరాల్లో డ్రిప్, స్ప్రింకల్లర్లను ఏర్పాటు చేశారు. ఇక మైక్రో ఇరిగేషన్ ద్వారా వివిధ పంటలకు సంబంధించిన దిగుబడి విషయానికి వస్తే రాష్ట్రంలో 2.14 కోట్ల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతుండగా, వీటిలో 5.39 శాతం చొప్పున 11.57 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారు. ఈ ఉద్యాన పంటల మొత్తం దిగుబడి 59 లక్షల టన్నులుగా ఉంది. 2.23 లక్షల ఎకరాల్లో కూరగాయల దిగుబడి 22.03 లక్షల టన్నులు, 4.24 లక్షల ఎకరాల్లో 24.07 లక్షల టన్నులు, 3.56 లక్షల ఎకరాల్లో సుగంధ నూనెలతో 8.61 లక్షల టన్నుల దిగుబడి వచ్చినట్లు ఉద్యాన శాఖ అధికారులు వెల్లడించారు.

> 25.54 టిఎంసిల నీరు ఆదా
>
> తగ్గిన 1,703 యూనిట్ల విద్యుత్ వినియోగం
>
> 52.30 శాతం పెరిగిన పంటల ఉత్పత్తి



# జమ్మూలోని వెంకన్న ఆలయంలో మహాసంప్రోక్షణకు ఏర్పాట్లు

## శాస్త్రోక్తంగా బింబస్థాపన

**తిరుమల, జూన్ 6, ప్రభాతవార్తప్రతినిధి:** మంచుకొండ జమ్మూకాశ్మీర్‌ప్రాంతంలో మజీన్ గ్రామంలో నిర్మాణంపూర్తిచేసుకుని, మహాసంప్రోక్షణ కార్యక్రమాలకు సిద్ధమైన ఆలయంలో శాస్త్రోక్తంగా మంగళవారం వైదిక కార్యక్రమాలు జరిపించారు. మంగళవారం ఉదయం ఆలయంలోని యాగశాలలో కార్యక్రమాలు, జలాధివాసం, రత్నన్యాసం, ధాతున్యాసం, విమానకలశస్థాపన, బింబస్థాపన(విగ్రహప్రతిష్ట) వేదోక్తంగా జరిపించారు. అనంతరం సాయంత్రం మహాశాంతి తిరుమంజనం, రాత్రి శయనాధివాసం నిర్వహించారు. మహాసంప్రోక్షణ ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం టిటిడి జెఇఒ వీరబ్రహ్మాం, తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగో పాలదీక్షితులు, కంకణభట్టార్ రామకృష్ణదీక్షితులు, డిప్యూటీ ఇఒలు గుణ భూషణ్‌రెడ్డి, శివప్రసాద్, ఇఇ సుధాకర్, డిప్యూటీ ఇఇ రఘువర్మ, ఇఇ ఎలక్ట్రికల్ చెంగల్రాయలు, ఎఇఒ కృష్ణారావు, ఎఇ సీతారామరాజు, సూపరింటెండెంట్ సుబ్రమణ్యాం, ఆలయ ఇన్‌స్పెక్టర్ సాయికృష్ణ అర్చకులు పాల్గొన్నారు. కాగా రేపు 8వతేదీ గురువారం ఉదయం 7.30గంటల నుండి 8.15గంటల వరకు మిధున లగ్నంలో మహాసంప్రోక్షణ నిర్వహిస్తారు. ఉదయం 9.30గంటల నుండి భక్తులకు స్వామివారి దర్శనం ప్రారంమవుతుంది .అదేరోజు సాయంత్రం 5గంటలకు దేవదేవుని కల్యాణోత్సవం వేడుకగా నిర్వహిస్తారు.

# రూ. వందకోట్లతో గోవిందుని ఆలయం

### నేడు నవీముంబైలో భూమిపూజకు సిద్ధం

**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని మహారాష్ట్రలోని నవీముంబై ప్రాంత భక్తులకు చేరువగా తీసుకెళ్లడంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణానికి భూమిపూజ జరగనుంది. సుమారు 600కోట్ల రూపాయలు విలువైన 10 ఎకరాల భూమిని మహారాష్ట్ర ప్రభుత్వం టిటిడికి అప్పగించింది. ఈ స్థలంలో దాదాపు ఆరునెలలక్రిందటే టిటిడి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అయితే కొన్ని సాంకేతిక కారణాల వల్ల నవీముంబైలోని ఉల్వే ప్రాంతంలో కేటాయించిన స్థలానికి అనుమతులు రాలేదు. దీంతో ఎట్టకేలకు నవీముంబైలోని ఉల్వేప్రాంతంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ నిర్మాణానికి బుధవారం(నేడు) ముహూర్తం నిర్ణయించారు. నేటి ఉదయం 6.30గంటల నుండి 7.30గంటల మధ్య జరిగే భూమిపూజకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి హాజరవుతున్నారు. వేదమంత్రోచ్చరణల మధ్య ఆలయ అర్చకులు భూమిపూజ నిర్వహించనున్నారు. సుమారు 100కోట్ల రూపాయలతో రేమాండ్స్ కంపెనీ అధినేత గౌతమ్‌సింఘానియా ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చారు. బుధవారం ఉదయం భూమిపూజ అనంతరం వీలైనంత త్వరగా మహారాష్ట్ర భక్తులకు గోవిందుని ఆలయం నిర్మించి నిత్యసేవలు, పూజలను నిర్వహించేందుకు చూడనున్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో రైతు మృతి

**చిన్నశంకరంపేట, జూన్ 6, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో రైతు మృతి చెందిన సంఘటన చిన్నశంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ సుభాష్‌గౌడ్ కథనం ప్రకారం గ్రామనికి చెందిన లక్ష్మీ, ముచ్చర్ల సత్యనారాయణ(45) దంపతులు వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. గత కోన్ని రోజులుగా సత్యనారాయణ ఆర్థిక ఇబ్బందులతో బాదపడుతూ మనోవేదనకు లోనయ్యాడు. ఆదివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచనల మేరకు సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. మంగళవారం చికిత్స పోందుతు ముచ్చర్ల సత్యనారాయణ మృతి చెందాడు. మృతుని కుమారుడు రోహిత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపారు.

# పేద నోటికాడ ముద్ద లాక్కుంటారా?

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** పేదల నోటికాడ మద్దను అందకుండా చేస్తారా? కేంద్రం బియ్యం పంపినా పేదలకు పంచరా అంటూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ మండిపడ్డారు.ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

రాష్ట్రంలో ఉన్న రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించడంలో సిఎం కెఆర్ ఫెయిల్ అయ్యారన్నారు. కేంద్రం సకాలంలో కమిషన్ చెల్లిస్తున్న రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వానికి సొంతానికి వాడుకుంటుందన్నారు. వారికి ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్లే రేషన్ డీలర్లు సమ్మె చేసే దుస్థితి తలెత్తిందన్నారు. తక్షణమే రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# ‘ఉస్తాద్ భగత్‌సింగ్’ కోసం భారీ సెట్

గబ్బర్‌సింగ్ వంటి భారీ బ్లాక్‌బస్టర్ తర్వాత పవన్‌కల్యాణ్, బ్లాక్‌బస్టర్ దర్శకుడు హరీశ్‌శంకర్ రెండోసారి చేతులు కలిపారు.. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై రవిశంకర్, నవీన్ యెర్నేని భారీ బడ్జెట్‌తో ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ డెడ్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఉస్తాద్ భగత్‌సింగ్ నెక్ట్స్ షూటింగ్ షెడ్యూల్ త్వరలో హైదరాబాద్‌లో ప్రారంభం కానుంది.. ప్రస్తుతం ప్రొడక్షన్ డిజైనర్ ఆనంద్ సాయి పర్యవేక్షణలో ఉస్తాద్ భతగ్‌సింగ్ కీలక షెడ్యూల్ కోసం భారీ సెట్‌ను నిర్మిస్తున్నారు. ఈ కీలక షెడ్యూల్‌లో పవన్‌తోపాటు సినిమాలో ఇతర ప్రముఖ తారాగణం



పాల్గొననుంది.. ఈచిత్రం ఫస్ట్‌లుక్, మొదటి ఫస్ట్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. పవన్‌కల్యాణ్ పోలీసు ఆఫీసర్‌గా, మాస్, ఎనర్జిటిక్, డైనమిక్ క్యారెక్టర్‌లో కన్పించనున్నారు. ఈచిత్రంలో మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ శ్రీలీల, హీరోయిన్‌గా నటిస్తోంది.. అశుతోష్ రానా, నవాబ్‌షా, కెజిఎఫ్ ఫేమ్ అవినాష్, గౌతమి , నర్రా శ్రీను, నాగమహేష్, టెంపర్ వంశీ సపోర్టింగ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈచిత్రం కోసం అగ్రశ్రేణి సాంకేతిక బృందం పనిచేస్తోంది.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు..

# శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ‘ఓహ్’

జీవిత బడుగు సమర్పణలో ఏకరీ ఫిలిమ్స్ పతాకంపై రఘురామ్ హీరోగా, కృతిశెట్టి, నైనా పాఠక్ హీరోయిన్స్‌గా ఇదివరకే పలు చిత్రాలకు దర్శకత్వం వహించిన సత్యనారాయణ ఏకరీ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రం ఓహ్... కుటుమనాలి వంటి అందమైన ప్రదేశంలో మొదటి, రెండో షెడ్యూల్‌ను ఆగ్రాలో, మూడవ షద్యూల్ హైదరాబాద్‌లో విజయవంతంగా షూటింగ్ పూర్తిచేసుకుంది. ఈనెల 10 నుంచి రెండు ఫైట్స్ వరంగల్‌లో, 17 నుంచి గోవాలో మరోపాట చిత్రీకరించనున్నారు.. చిత్ర దర్శక, నిర్మాత సత్యనారాయణ మాట్లాడుతూ, కులుమనాలి బ్యాక్‌డ్రాప్ లో వస్తున్న ప్యూర్ లవ్‌స్టోరీ అన్నారు. మన భూమికి గ్రీనరీ ఎంత అవసరమో అలాగే మనం ఒక తెలుపును చూస్తే ఎలా ప్యూరిటీగా ఫీల్ అవుతామో ఈసినిమాకు అలాంటి ఫీల్ అయ్యే నేచర్ ఎంతో అవసరం అయినందున అక్కడున్న మంచుకొండలు, సెల యేర్లు ప్రకృతి అందాలతో ప్రేక్షకులకు కొత్త అనుభూతి నివ్వాలనే ఉద్దేశ్యంతో మనాలికి వెళ్లి షూట్ చేయటం జరిగింద న్నారు. ఇప్పటివరకు కులుమనాలి, ఆగ్రా, హైదరాబాద్ వంటి ప్రదేశాల్లోషూటింగ్ జరిగిందన్నారు. ఐదు పాటలు, మూడు ఫైట్లతో ప్రేక్షకులు మెచ్చేలా ఒక కొత్త ప్రేమకథను తెరకెక్కిస్తున్నామని తెలిపారు. అన్నికార్యక్రమాలు పూర్తి చేసుకుని సెప్టెంబర్ 29న థియేటర్లలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. హీరో రఘురామ్ మాట్లాడుతూ, మంచి కాన్సెప్ట్‌తో వస్తున్న అందమైన లొకేషన్స్‌లో తెరకెక్కుతోందన్నారు. ప్రేక్షకులు కొత్త అనుభూతికి గురవుతారని తెలిపారు. అవకాశం కల్పించిన మేకర్స్‌కు థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ కృతిశెట్టి, నైనా పాఠక్ తదితరులు మాట్లాడారు.



# ‘అన్‌స్టాపబుల్’ నాన్ స్టాప్ ఫన్‌రైడర్

**డైమండ్ రత్నబాబు దర్శకత్వంలో రూపొందిన హిలేరియస్ ఎంటర్‌టైనర్ అన్‌స్టాపబుల్.. బిగ్‌బాస్ విన్నర్ విజె సన్నీ , సప్తగిరి హీరోలుగానటిస్తున్నారు. ఈచిత్రంలో నక్షత్ర, అక్సాఖాన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఏ2బి ఇండియా ప్రొడక్షన్‌లో రజిత్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది. జూన్ 9న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానున్న నేపథ్యంలో హీరో విజె సన్నీ మీడియాతో మాట్లాడారు.**

**బిగ్‌బాస్ తర్వాత ఎలాంటి అవకాశాలు వచ్చాయి?**
బిగ్‌బాస్ తర్వాత కొత్త నిర్మాణ సంస్థల నుంచి చాలా మంది సంప్రదించారు. అయితే కథలన్నీ ఎక్కువగా మాస్‌కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్నవే వచ్చాయి.. నాకు కామెడీ థ్రిల్లర్, హారర్ కామెడీ కథలు చేయాలని ఉండేది.. పక్కింటి కుర్రాడిలా అన్పించే పాత్రలు చేయాలని ఉంది.. ఇలాంటి సమయంలో అన్‌స్టాపబుల్‌లాంటి అన్ లిమిటెడ్ ఫన్ కథ విన్నాను. బాగా నచ్చింది. కథ విన్నంతసేపు నవ్వుతూనే ఉన్నాను. కథనినమ్మి చేసిన చిత్రమిది..

**ఇందులో చాలా మంది సీనియర్ నటీనటులు ఉన్నారు కదా.. వాళ్లతో పనిచేయటం ఎలా అన్పించింది?**
చాలా ఫ్రెండ్లీగా చేశ్శాం. అందరూ చాలా మంది కంఫర్ట్‌జోన్ కల్పించారు. పృధ్వీగారితో మంచి స్నేహం ఏర్పడింది.. అలాగే పోసాని, రాజారవీంద్ర, రఘుగార్లు ఇలా అందరితోపనిచేయటం మంచి అనుభూతి. నన్నుఎపుడూ కత్తివాడిలా ట్రీట్ చేయలేదు. నేను నాటకరంగం నుంచి రావటం కూడ ప్లస్ అయ్యింది.



**సప్తగిరితో పనిచేయటం ఎలా అన్పించింది?**
సప్తగిరి చాలా ఎనర్జిటిక్. సీన్‌లో ఆయన ఉండే ఇన్వాల్వ్‌మెంట్ నెక్స్ లెవ్ ఉంటుంది. సీన్ ఇచ్చిన వెంటనే ఆయన ఒక ప్లాన్‌లో ఉంటాడు.. ఆ ప్లాన్‌ని మనం క్యాచ్‌చేసుకోవాలి.. తనని పరిశీలించాను కాబట్టి అతనికి తగట్టు నేను వెళ్లాలని డిసైడ్ అయిపోయాను.. చాలా స్పోర్టివ్ స్పిరిట్‌తోవర్క్‌చేశాం.

**కామెడీ ఎంటర్‌టైనర్ చేయటం ఇదే తొలిసారి కదా.. సవాల్‌గా అన్పించిందా?**
లేదు.. చాలా ఎంజాయ్ చేస్తూ సినిమా చేశా. నాకు కెమెరా కొత్తకాదు. కెమెరా నటన అలవాటే కాబట్టి చాలా ఎంజాయ్ చేశా.. కెమెరా ముందుకు వెళితే తెలియని ఎనర్జీ వచ్చింది.

**అన్‌స్టాపబుల్ టైటిల్ పెట్టటానికి కారణం?**
నేను బాలకృష్ణగారికి పెద్ద అభిమానిని.. అలాగే ఆ షోకి కూడ. ఈ టైటిల్ పెట్టాక డైరెక్టర్ రత్నబాబు గారిని అడిగాను. మన టైటిల్ అన్‌స్టాపబుల్ అన్ లిమిటెడ్ ఫన్‌ని రిప్రజెంట్ చేస్తుంది..అలాగే టైటిల్ జనాల్లో ఉంది కాబట్టి అన్‌స్టాపబుల్ యాప్ట్‌గా ఉంటుందని చెప్పారు.

**ఎలాంటి సినిమాలు, పాత్రలు చేయాలని అనుకుంటున్నారు?**
ఎటిఎం చూసి దర్శకడు హరీశ్‌శంకర్‌గారు ప్రశంసించారు. ఆయన ప్రశంస నాలోఇంకా ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ఏపాత్రనూనా చేయగలననే నమ్మకం ఉంది.. నేను ఏ పాత్ర చేయటానికైనా సిద్దంగా ఉన్నాను.. ఒక ఆర్టిస్టుగా ముందుకు వెళ్లాలని ఉంది. హీరోగా ఓ పెద్ద హీరో సినిమాలో చిన్న క్యారెక్టర్ చేయటానికి కూడ రెడీగా ఉన్నాను.

**కొత్త ప్రాజెక్టుల గురించి?**
రెండు సినిమాలు జరుగుతున్నాయి. ఒకటి ఫన్, మరొకటి సస్పెన్స్‌థ్రిల్లర్.

# ప్రభాస్ తనలోని రాముడిని బయటకు తీసుకొచ్చారు : చినజీయర్



మానవునిలందరిలో రాముడున్నాడని అయితే ఆ రాముడిని బయటికి తేవటం అవసరం అని, మా నటుడు ప్రభాస్ తనలోని రాముడిని బయటకి తీసుకొచ్చాడని చినజీయర్‌స్వామి అన్నారు.. ఇలాంటి మహోన్నత కార్యక్రమాలు చేస్తున్న హీరో ప్రభాస్‌కు ఏడుకొండలపైన ఉన్న వెంకటేశ్వరుని ఆశీస్సులు పరిపూర్ణంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.. పాన్‌ఇండియా స్టార్ హీరో ప్రభాస్ నటించిన తాజా చిత్రం ఆదిపురుష్ చిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను మంగళవారం రాత్రి తిరుపతిలో ఘనంగా నిర్వహించారు.. ఇక్కడి వెంకటేశ్వర విశ్వవిద్యాలయం మైదానంలో జరిగిన ప్రీరిలీజ్ కార్యక్రమంలో త్రిదండి రామానుజ చినజీయర్‌స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జీయర్‌స్వామి శ్రీరాముని చరిత్రపై ఎన్నో ఆసక్తికరమైన విశేషాలను పంచుకున్నారు. యువతరం తమలోని మంచివాడైన రాముడుని బయటకు తేవాలని జీయర్ పిలుపునిచ్చారు. దర్శకుడు ఓంరౌత్ .. చరిత్రను సామాన్య మానవుడికి చూపించేందుకు ఈ దేశం ప్రపంచంలోని యువతకు చూపించేందుకు ప్రయత్నిస్తున్నందుకు భగవంతుడి ఆశీస్సులు అందుకుంటున్నారని అన్నారు. రాముడు మహాపురుషుడు అని, మానవజాతికి ఆదర్శనీయుడు అన్నారు. శ్రీరాముడుపూ చాలా సినిమాలు వచ్చాయని, కానీ ఆ తరం దాటిందని, ఇప్పటి తరానికి మళ్లీ రాముడు కావాలి అన్నారు. ఈ తరానికి సంబంధించిన టెక్నాలజీతో రాముడు కావాలన్నారు. అందుకు అనుగుణంగా విజువల్ టెక్నాలజీతో శ్రీరాముడుని చూపిస్తున్నారని అన్నారు. కేవలం దేశానికి మాత్రమే కాదు ప్రపంచానికే చూపిస్తున్నారని అన్నారు. ఆదిపురుష్ టీంకు నా ఆశీస్సులు అందజేస్తున్నానని జీయర్ స్వామి పేర్కొన్నారు. శ్రీరాముడిపై సినిమా తీశారు కాబట్టి తాను ఇలాంటి సినిమా వేదికపైకి తొలిసారిగా వచ్చానని జీయర్ స్వామి తెలిపారు. హీరో ప్రభాస్ మాట్లాడుతూ, జైశ్రీరామ్ అంటూ ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అభిమానులకు ధన్యవాదాలు అన్నారు. అభిమానుల ఇచ్చిన ఎంకరేజ్‌మెంట్‌టోటీం ఒక యుద్ధం చేసిందన్నారు.. ప్రతిఒక్కరూ 20 గంటలపాటు ఈసినిమా కోసం పనిచేశారన్నారు. చిరంజీవిగారు అన్నారు .రామాయణం చేస్తున్నావాళ్లు అని అన్నారని. అందరికీ ఈ అదృష్టం దొరకదని, నీకు దొరకటం అదృష్టం అన్నారు. టీం మొత్తానికి ధన్యవాదాలు అన్నారు. తిరుపతిలోనే పెళ్లిచేసుకుంటాను ఎపుడైనా అన్నారు. ట్రైలర్ అందరినీ నచ్చిందన్నారు.

## పెళ్లి... తిరుపతిలోనే చేసుకుంటా: ప్రభాస్

ఈసినిమా చేయటం మా అదృష్టం అన్నారు. చినజీయర్‌స్వామిగారు ఈఈవెంట్‌కు రావటం మా అదృష్టమన్నారు.ఈ సినిమా అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు. ఈచిత్రంలో జానకిగా కృతి నటించిందన్నారు. సీతా క్యారెక్టర్‌కు చాలా ఇంపార్టెంట్ అన్నారు. అందుకే ఆమెను ఎంపిక చేశారన్నారు. ఏడాదికి రెండు, మూడు సినిమాలు చేస్తానని అన్నారు. ఈవెంట్ కండక్టర్ ప్రశాంత్‌వర్మకు అభినందలు అన్నారు.

కృతిసనోన్, భూషణ్‌కుమార్, రాజేష్ నాయుడు, దర్శకుడు ప్రవీణ్ సత్తారు, వివక్ కూచిభొట్ల, తలానీ, తిరుపతి ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, టిసిరీస్ తరపున శిరీష్, నీరజ్‌జీ, కల్యాణ్‌జీ, శివాంగ్, యూవీ క్రియేషన్స్ నుంచి ప్రమోద్, విక్రమ్, రాఘవ్‌దూపే, వంశీ, చౌదరి, ఆదాబ్, రాజున్, టీం సభ్యులతోపాటు మనోజ్, గుల్షన్‌కుమార్ సతీమణి,

**జోరున వర్షంలో అభిమానుల కేరింతలు**

మంగళవారం రాత్రి తిరుపతిలో జరిగిన ఈ కార్యక్రమానికి నటీనటులు, సాంకేతిక స్బింది ముంబై నుంచి విచ్చేవారు.. అయితే ఆ తర్వాత కుండపోతగా కురుస్తున్నభారీ వర్షం రాత్రి దాకా కొనసాగింది.. ప్రభాస్ అభిమానులు తన అభిమాన హీరోని తన పూర్తి వైభవంతో శ్రీరాముడిగా చూసి ముందు ఆయన్ని చూడాలని ఉత్సాహంగా విచ్చేశారు.



న్యూ ఈవెంట్ పిక్: భార్య నమ్రతా శిరోద్కర్, కూతురు సితారతో సూపర్‌స్టార్ మహేష్‌బాబు

# నితిన్, రష్మిక చిత్రం మ్యూజిక్ సిట్టింగ్స్

యంగ్ హీరో నితిన్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న, టాలెంటెడ్ మేకర్ వంశీ కుడుముల కాంబినేషన్‌లో ‘విఎన్ఆర్ ట్రిఓ’ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణం లో అత్యతం భారీ బడ్జెట్‌తో రూపొందుతోంది.. ఈచిత్రానికి జాతీయ అవార్డుగ్రహీత జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. చిత్ర బృందం చెన్నైలో మ్యూజిక్ సిట్టింగ్స్‌ను ప్రారంభించింది. ప్రముఖ లిరిక్ రైటర్ శ్యామ్ కాసర్ల కూడ ఇందులో చేరారు.. పనులు శరవేగంగా ప్రారంభ మయ్యాయి.. ఈ కాంబినేషన్ ప్రేక్షకులకు పండుగలా ఉండబో తోంది.. ఈచిత్రంలో నితిన్ స్టైలిష్ అవతార్‌లో కన్పిస్తున్నారు. రష్మిక మందన్న అల్ట్రా మోడ రన్ లుక్‌లో కన్పించ నుంది.. నితిన్, రష్మిక పుట్టినరోజుల సంద ర్భంగా మేకర్స్ విడుదల చేసిన పోస్టర్లకు మంచి స్పందన వచ్చింది. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు.. నటకిరీటి రాజేంద్రప్రసాద్, వెన్నెల కిశోర్ చిత్రంలో కీలకపాత్రల్లో నటిస్తున్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేయనున్నారు.



# ట్రాన్స్‌ఫార్మర్స్: రైజ్ ఆఫ్‌ది బీస్ట్స్

పాత, కొత్త పాత్రల సమ్మేళనాన్ని చూడాలనేది ట్రాన్స్ ఫార్మర్స్ అభిమానులందరికీ ఒక కల.. ది ఫ్రాంచైజీ ఏడవ చిత్రం ట్రాన్స్‌ఫార్మర్స్ రైజ్ ఆఫ్ ది బీస్ట్స్, ఆ కల నిజమైందా. దర్శకుడు స్టీవెన్ కాపుల జూనియర్ చలన చిత్రం అంతటా అనే ఆహ్లాదకరమైన ఈస్టర్ గుడ్లు, మరి స్లీ విజువల్ నోడ్స్‌తో సహా నిర్ధారిస్తుంది. ఆటోబోటోలు, మరియు డిసెప్టికాన్‌ల మధ్య శాశ్వతమైన యుద్ధానికి మించి ట్రాన్స్ ఫార్మర్స్ సాగాను తరలించటం అతని లక్ష్యం.. ఆన్ ట్రాన్స్‌ఫార్మర్స్ రైజ్ ఆఫ్ ది బీస్ట్స్ థియేటర్లలో ఈనెల 9న ఇంగ్లీషు, హిందీ, తమిళ, మరియు యాంప్ 2డి, 3డి, 4డి మరియు ఐమ్యాక్స్‌లో తెలుగులో రాబోతోంది. దర్శకుడు స్టీవెన్ కాపుల్ జూనియర్ మాటా్లడుతూ, మేం ఆటోబోట్‌లతో తొలిసారిగా మృగాలు ఇంటరాక్ట్ అవుతున్నామనాు. లైవ్ యాక్షన్, మరియు కథ 90ల మధ్య జరుగుతుంది.. ఈ ధారాహిక నిజంగా ప్రసారం అవయినపుడు , ఇది చాలా బాగుందన్నారు.. భిన్నమైందన్నారు.. ఇందులో ది ట్రాన్స్‌ఫార్మర్స్ ది మూవీకి కచ్చితంగా కొన్ని గౌరవాలు ఉన్నాయన్నారు.. మాకు ఓజీ ఉందన్నారు, వాయిస్ యాక్టర్ పీటర్ కల్లెన్ ఆప్టిమస్ ప్రైమ్ వాయిస్‌ను చేస్తున్నారన్నారు.. అయితే మా వద్ద ప్రైమ్ ఒరిజినల్ కూడ ఉందన్నారు. గతానికి నివాళులు అర్పిస్తూనే మేం ఈచిత్రంలో బ్రాంచ్ చేస్తున్నామన్నారు.. కాబట్టి అభిమానులు దీన్ని ఆదరిస్తారని భావిస్తున్నామన్నారు. ఈ చిత్రానికి స్టీవెన్ కాపుల్ జూనియర్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఆంథోనీ రామోస్, డొమినిక్ పిష్ బ్యాక్ నటించారు. ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది.



# రామ్ మూవీ మైసూర్ షెడ్యూల్

బ్లాక్‌బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని మోస్ట్ అవైటెడ్ మూవీ బోయపాట ర్యాపో షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. చిత్రబృందం మంగళవారం మైసూరులో చివరి షెడ్యూల్‌ను ప్రారంభించింది.. ఈనెల 15వరకు జరగనున్న ఈషెడ్యూల్‌లో ఓ ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్, ఓపాటను చిత్రీకరించనున్నారు.. ఈ షెడ్యూల్‌తో ఒక్కపాట మినహా సినిమా షూటింగ్ మొత్తం పూర్తవుతుంది.. మైసూరు విమానాశ్రయంలో దిగిన రామ్ పోతినేని, శ్రీలీల కాండీడ్ పిక్చర్స్ పోస్టర్స్ సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. రామ్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన



ఫస్ట్ థండర్ రామ్‌ను రగ్డ్ లుక్‌తోమాస్ క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేసింది. ఫస్ట్ థండర్‌కు మంచి స్పందన వచ్చింది.. తమన్ సంగీతం అందిస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై అత్యుత్తమ సాంకేతిక ప్రమాణాలు నిర్మాణ విలువలతో భారీ బడ్జెట్‌తో శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మ కంగా నిర్మిస్తున్నారు. జీస్టూడియోస్ సౌత్, పవన్ కుమార్ సమర్పిస్తున్నారు.

# ‘భీమదేవరపల్లి బ్రాంచి’

డాక్టర్ బత్తిని కీర్తిలత గౌడ్, రాజా నరేందర్ చెట్లపల్లి నిర్మించిన చిత్రం భీమదేవరపల్లి బ్రాంచి.. ఈచిత్రంలో బలగం ఫేమ్ సుధాకర్‌రెడ్డి, అంజి వల్లమాన్, సాయిప్రసన్న అభిరూప ప్రధాన పాత్రల్లో నటించారు. రమేష్ చెప్పాల రచన, దర్శకత్వంలో గ్రామీణ నేపథ్యంలో అత్యంత సహజమైన పాత్రలతో, నవ్విస్తూనే భావోద్వేగానికి గురిచేసేలా ఈసినిమాను తీర్చిదిద్దారు.. ఈ సినిమాలో రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్, సిబిఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, సీనియర్ నేత అద్దంకి దయాకర్ నటించటం సినిమా పై ఆసక్తి రేకెత్తిస్తోంది.. ఈ మధ్య భీమ దేవ రపల్లి బ్రాంచి ప్రివ్యూషో చూసిన సినీ ప్రముఖులు ఐదురుగు మం త్రులు, ముగ్గురు ఎంపిలు ఈసిని మా ఆద్యంతం ఆకట్టుకుందని, రచయిత, దర్శకుడు రమేష్ చెప్పాలపై ప్రశంసలు కురిపిం చారు. ఈచిత్రం ఒక ఆర్గానిక్ గ్రామీణ చిత్రం. రెండు గంటలపాటు ప్రేక్షకుడిని నవ్వించే చిత్రమని మేకర్స్ తెలిపారు. మార్మూల గ్రామంలో జరిగిన సంఘటన దేశవ్యాప్తంగా సెన్సేషనల్ అయ్యింది. ఆ హాట్ టాపిక్ ఆధారంగా ఈసినిమాను నియో రియలిజం జానర్‌లో చిత్రీకరించారు.. ఈ జానర్‌లో వస్తున్న మొదటి తెలుగు చిత్రం కావ టం విశేషం.. ప్రతిఒక్కరినీ తమ గ్రామానికి తీసుకెళ్తుందని అన్నారు. విడుదలకు సిద్ధమైన ఈచిత్రం నుంచి వచ్చిన పాటలు, ప్రమోషనల్ స్టఫ్ సినిమాపై ఆసక్తి రేకెత్తించింది.. ఈసినిమా కంటెంట్ నచ్చిమైత్రీ మూవీ మేకర్స్ రిలీజ్ చేసేందుకు ముందుకు వచ్చింది. జూన్ 23న ఈచిత్రం రిలీజ్‌కు సన్నాహాలు చేస్తున్నారు.



# వేసవి సమస్యలకు పరిష్కారమిలా !



చెమట, డీహైడ్రేషన్.. వేసవిలో ఈ సమస్యలు తప్పవు. ఇక వీటికి తోడు ట్యాన్, సన్‌బర్న్, చెమట కాయలు.. ఇలాంటి సమస్యల జాబితాకు అంతుండదు. మరి వీటికి పరిష్కారం..! ఇదిగో .. ఇలా !

**కలబందతో...** సమస్య ఉన్న ప్రాంతంలో కలబంద గుజ్జుని నేరుగా అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వాలి. తర్వాత రోజ్‌వాటర్ సహాయంతో చేతివేళ్లతో మృదువుగా కాసేపు రుద్దుకోవాలి. అనంతరం చల్లని నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా రోజుకి రెండుసార్లు చొప్పున వారం రోజుల పాటు క్రమం తప్పకుండా చేయడం ద్వారా చెమటకాయలు, సన్‌బర్న్..వంటివి సునాయాసంగా తగ్గుముఖం పడతాయి. అలాగే ట్యానింగ్ సమస్య నుంచి కూడా విముక్తి లభిస్తుంది.

**టీ ట్రీ ఆయిల్‌తో...** వేసవిలో తలెత్తే చర్మ సంబంధిత సమస్యలు తగ్గుముఖం పట్టేందుకు సమర్థంగా ఉపకరించే వాటిలో టీ ట్రీ ఆయిల్ కూడా ఒకటి. చెమటకాయలు ఎక్కువగా వచ్చి ఎర్రగా మారినప్పుడు, మంట, దురద వంటివి అధికంగా ఉన్నప్పుడు టీ ట్రీ ఆయిల్‌లో ముంచిన దూదితో వాటిపై మృదువుగా అద్దుకోవడం వల్ల కాస్త ఉపశమనం లభించే అవకాశాలుంటాయి. అలాగే దీనిని ఉపయోగించడం ద్వారా సన్‌బర్న్, ట్యానింగ్, వంటి సమస్యల నుంచి కూడా ఉపశమనం పొందచ్చు.



**ఈ ప్యాక్‌లు కూడా...**

- ◆ సమస్య ఉన్న ప్రాంతంలో తేనె రాసి కాసేపు ఆరనిచ్చి శుభ్రం చేసుకోవాలి.
- ◆ గుప్పెడు వేపాకులు తీసుకొని తగినన్ని నీళ్ల జత చేసి మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని సమస్య ఉన్న ప్రాంతంలో అప్లై చేసి కాసేపు ఆరనిచ్చి చల్లని నీటితో శుభ్రం చేయాలి.
- ◆ రోజ్‌వాటర్‌లో ముంచిన దూదితో సమస్య ఉన్న ప్రాంతంలో రోజుకి 2 లేదా సార్లు మృదువుగా రుద్దుకోవాలి.
- ◆ పుచ్చకాయ గుజ్జు లేదా రసాన్ని సమస్య ఉన్న ప్రాంతంలో అప్లై చేసి కాసేపు ఆరనిచ్చి తర్వాత నీటితో శుభ్రం చేసుకోవాలి.
- ◆ కర్పూరిన్ని పౌడర్‌గా చేసి అందులో కాస్తా వేపనూనె వేసి బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని సమస్య ఉన్న ప్రాంతంలో అప్లై చేసి 3 నుంచి 5 నిమిషాల పాటు ఆరనిచ్చి తర్వాత కడిగేసుకోవాలి.



ఈ చిట్కాలన్నీ వేసవిలో ఎదురయ్యే చర్మ సంబంధిత సమస్యలకు సులభంగా చెక్ పెట్టడమే కాదు. చర్మాన్ని తాజాగా, ఆరోగ్యంగా ఉండేలానూ చేస్తాయి. ఎండాకాలంలో ఈ చిట్కాలు పాటించడంతో పాటు వీలైనంత ఎక్కువ మొత్తంలో నీళ్ల తాగడం ద్వారా డీహైడ్రేషన్ సమస్య నుంచి కూడా విముక్తి పొందచ్చు. చర్మం తాజాగా, ఆరోగ్యంగా మెరిసేలా చేయచ్చు. ❑

# సేంద్రియ ఎరువులనే వినియోగిస్తూ..



రసాయనాల్లేని పంట పండించాలనుకున్నారామె. అయితే అప్పటికే భూమి సారవంతాన్ని కోల్పోయి తీవ్ర నష్టాన్నే ఇచ్చింది. రెండో పంటను తెగుళ్లు తినేసినా.. ఆమె మాత్రం తన భగీరథ ప్రయత్నం వీడలేదు. సేంద్రియ ఎరువులనే వినియోగిస్తూ.. చివరకు భూమిని సారవంతం చేయగలిగారు. వేల క్వింటాళ్ల దిగుబడిని పొందుతూ రూ.కోట్లలో లాభాలబాట పట్టారు. వందలాదిమంది రైతులకు సేంద్రియ వ్యవసాయంలో మార్గదర్శకురాలవుతున్నారు. ప్రతిభ తివారీ...

విద్యాబోధన ప్రతిభ కల. బిహార్‌కు చెందిన ఈమె అనుకున్నట్లుగానే పదేళ్లకుపైగా ఉపాధ్యాయురాలిగా కొనసాగారు కూడా. దగ్గరోని హార్దాలో భర్తకు 50 ఎకరాల పొలం ఉండేది. ఓసారి కుటుంబంతో వెళ్లినప్పుడు అక్కడి రైతులంతా రసాయనిక ఎరువులను వినియోగించడం చూశారీమె. ఆ పక్కనే విడిగా చిన్నచోటులో కూరగాయలను పెంచుతుంటే సందేహమొచ్చి అడిగారు. రసాయనాలతో పండించేదంతా మార్కెట్‌కు, సేంద్రియ ఎరువులతో విడిగా పండిస్తున్నది తమ కుటుంబాల కోసమన్నారు.


**ఉద్యోగాన్ని వదిలేసి...** అధిక దిగుబడి కోసమే వారంతా రసాయనాలను వినియోగస్తున్నారని అర్థమైంది. అప్పుడే సేంద్రియ ఎరువులతోనూ అధిక లాభాలు పొందేలా చేస్తే అన్న ఆలోచన వచ్చింది. నా ఆలోచన ఇంట్లో చెబితే.. మావారు ఇద్దరం టీచర్లమే హార్దాకెలా వెళ్లేదంటూ ఒప్పుకోలేదు. సేంద్రియ పంట వల్ల ఉపయోగాలు, ఎవరో ఒకరు మార్గం వేస్తేనే కదా. మరి కొందరు అనుసరించేది అని చెప్పి ఒప్పించా. మా పొలంలో వ్యవసాయం చేయడానికి ఉద్యోగాలను రాజీనామా చేసి, హార్దా చేరుకున్నామం'టారీమె.

**మార్చగలిగా...** సేంద్రియ ఎరువులతోనే కొంచెం భాగంలో మొదట గోధుమను పండించే ప్రయత్నం చేశారు. ప్రతిభ. దీని కంటే ముందు సేంద్రియ వ్యవసాయానికి సంబంధించిన కోర్సు పూర్తి చేశారు. ప్రభుత్వం నిర్వహించే వర్క్ షాపు, సదస్సులకు హాజరయ్యేవారు. అలా కొన్ని నెలల తర్వాత వ్యవసాయానికి దిగారు. అప్పటివరకు వేసిన రసాయన ఎరువులతో భూమి అంతా నిండి ఉంటుందని తెలుసామెకు. అతికష్టంపై ఎకరానికి 10 క్వింటాళ్లు మాత్రమే పండింది. రెండో పంటగా పెసలు వేస్తే తెగుళ్లతో మొత్తం నాశనమైంది. రసాయనాలు నిండి ఉన్న భూమి నిస్సారమవుతుంది. పూర్తిగా సేంద్రియ నేలగా మార్చడానికి నాకు మూడేళ్లు పట్టింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా రసాయనాల వినియోగంతో సాయిల్ ఆర్గానిక్ కార్బన్ (ఎస్ఓసి) శాతం 1 నుంచి 0.3కు పడిపోయిందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎంత నష్టమొచ్చినా. వెనుకడుగు వేయకుండా ఓపిగ్గా ఎదురుచూసి నేను మంచి ఫలితాలందుకున్నా. 2019లో ఆర్గానిక్ భూమిగా ప్రభుత్వం నుంచి ధ్రువపత్రాన్ని తీసుకొన్నా. ఆ తర్వాత నుంచి గోధుమ, పప్పు ధాన్యాలు, కూరగాయలు, ఆకుకూరలతో పాటు మునగ, మందార, కలబంద వంటివన్నీ పండించడం మొదలు పెట్టా'నంటారీమె.

**రైతుల్లో..** ప్రతిభ సాధిస్తున్న అధికదిగుబడి స్థానిక రైతులనూ ఆకట్టుకుంది. తనను సంప్రదించిన రైతుల కోసం పలురకాల శిక్షణా తరగతులు నిర్వహించారామె. తన కృషితో నేడు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన 1400 మందికిపైగా వ్యవసాయంలో ఈమెను అనుసరిస్తున్నారు. అంతేకాదు, వీరు పండించే ఉత్పత్తులు మార్కెట్‌లో విక్రయమవడానికి ఫార్మర్స్ ప్రొడ్యుసర్స్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్‌పిఓ)లతో ప్రతిభ కలిసి పనిచేస్తున్నారు. మార్కెటింగ్‌లో రైతులకు చేయూతనిస్తూ వారిని సేంద్రియ వ్యవసాయంవైపు అడుగులేయిస్తున్నారు. అలాగే మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రకు చెందిన రైతులెందరో ఈమెను సంప్రదిస్తున్నారు. భూమిషా ఆర్గానిక్స్ పేరుతో స్టోర్ ప్రారంభించి70 రకాలకు పైగా గోధుమ, బియ్యం, పప్పులు, మసాలా దినుసులు, పిండిలు, చిరుధాన్యాలను విక్రయిస్తున్నారు ప్రతిభ. 2022 క్రిషికా నేచురల్స్ ప్రైవేటు లిమిటెడ్ ప్రారంభించి చిరుధాన్యాల ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. ఇండోనేసియా ఇంగ్లండ్ తదితర దేశాలకు 11 రకాలకుపైగా ఈ ఉత్పత్తులను ఎగుమతి చేస్తున్నారు. తగేడాది రూ. కోటి రూపాయల టర్నోవర్‌ను పొందారు ప్రతిభ. ❑

# నెట్టింట వెతుకుతున్నారా?

ఇంట్లో వాళ్లకు చిన్న నలత చేసినా వైద్యులను సంప్రదించే ఆడాళ్లు.. వాళ్ల అనారోగ్యాల్ని మాత్రం నిర్లక్ష్యం చేస్తుంటారు. ఇప్పుడు లక్షణాలను గూగుల్‌లో వెతికి నిర్ణయాలు తీసుకుంటున్నవారు పెరిగారు. ఓ అధ్యయనం ప్రకారం ఇలా చేస్తున్న వారిలో మహిళలే ఎక్కువ. ఇది సరి కాదంటున్నారు నిపుణులు.



◆ మానవ శరీరమే ప్రత్యేకం. ఏ ఒక్కరి అనారోగ్యమూ ఒకేలా ఉండదు. ఉదాహరణకు వాంతులు అవుతున్నాయనుకుందాం. అందరూ గర్భవతులే అవ్వాలనేమీ లేదు కదా! అన్నం అరగకపోవడం కడుపులో ఇన్ఫెక్షన్.. ఇలా చాలా కారణాలుంటాయి. కడుపులోది అంతా బయటకు పోతుంది కాబట్టి, నీరసమూ సాధారణమే. వాంతులు, కళ్లు తిరగడం, నీరసం అని వెదికి, ఆ ఫలితాల ఆధారంగా మందులు తీసుకుంటే, పప్పులో కాలేసినట్లేగా!

◆ ఈ నెట్టింట ఆధారపడేన తీరు కొన్నిసార్లు ఒత్తిడినీ పెంచుతోందట. కొలెస్ట్రాల్ ఎక్కువ ఉందని వెతికితే. గుండె జబ్బు ప్రమాదం అని రావొచ్చు. కానీ అందరికీ అది వర్తిస్తుందనేం లేదు. ఇతర అంశాలనూ పరిగణించాలి. ఆ ఫలితం చూసి అనవసరకంగా ఇతర అనారోగ్యాల పాలయ్యే అవకాశం ఉంది. కాబట్టి, శరీరం సహకరించట్లేదు అన్నప్పుడు వైద్యులను సంప్రదించడమే దారి.

◆ తీసుకెళ్లే వాళ్లు లేకపోవడం, ఒంటరిగా వెళ్లడం అయిష్టమా? అప్పుడు ఇంటర్నెట్ సాయం తీసుకోండి. అదెలాగంటే ఇప్పుడు ఎన్నో వేదికలు ఆన్‌లైన్ వైద్య సదుపాయం కల్పిస్తున్నాయి. నామమాత్రపు ఫీజు తీసుకుంటారు. ఇంటికొచ్చి చికిత్స చేస్తున్నవారూ ఉన్నారు. అలా ఉపయోగించుకుంటే పర్లేదు. అంతేకానీ నెట్ ఫలితాలపై ఆధారపడి సొంత వైద్యం చేసుకుంటే శరీరానికీ, మనసుకీ రెంటికీ దెబ్బే ! ❑

## చెలి చిట్కా

పంచదార పాకం పట్టాక అయిదారు చుక్కల నిమ్మరసం కలపండి



# వంట రుచిగా ఉండాలంటే?

కొంతమంది వంట చేస్తే అద్భుతంగా ఉంటుంది. మరికొంతమంది ఎన్ని జాగ్రత్తలు తీసుకుని వంట చేసినా రుచీపచీ ఉండదు. దానికి కారణం చిన్న చిన్న చిట్కాలు తెలియకపోవడమే అంటారు చెఫ్‌లు.



◆ కూరలోకి సెనగపప్పుని నానబెట్టడం మరిచిపోయారా. ఇప్పుడెలా? మరేం ఫర్వాలేదు. వేడినీళ్లలో గంటన్నరాపాటు నానబెట్టండి. రుచికరమైన కూరలు వండుకోవచ్చు. కొబ్బరిపాలని తీసిన తర్వాత ఫ్రిజ్‌లో ఉంచుతున్నారా? దానిపై వచ్చిన నీళ్లలాంటి తేటని పారేయొద్దు. ఆ నీరుని కూరల్లో నూనెకు బదులుగా వాడుకోవచ్చు. కూరలు చాలా రుచిగా ఉంటాయి.

◆ బంగాళాదుంపల్ని ఉడికిస్తున్నారా? ఆ నీటిలో చెంచా వెనిగర్ వేయండి. త్వరగా ఉడికిపోతాయి. ఆకృతి చెడిపోకుండా చూడచక్కగా ఉంటాయి.

◆ క్యాబేజీకానీ, క్యాలీఫ్లవర్‌కానీ ఉడికిస్తుంటే ఆ నీటిలో కొద్దిగా పాలపొడి వేయండి. రంగు మారకుండా ఉడుకుతాయి. రుచీ బాగుంటుంది. ❑

# బాధ్యతారాహిత్యాలకు కారణం..

ఇరుగు పొరుగు ఇల్లాళ్లు ఓచోట కలిశారంటే చాలు. పిల్లల మీద ఎన్ని ఫిర్యాదులో! కూతురు ఒక డ్రెస్సు కోసం బీరువాలో దుస్తులన్నీ తీసి మంచం మీద పడేస్తుందని ఒకరంటే.. కొడుకు అల్మరల్లో వస్తువులన్నీ చిందరవందర చేస్తాడని ఇంకొకరు. వాళ్ల ఆగడాల కబుర్లు.. వినడానికి సరదాగా అనిపించినా.. పడేవారికే చిరాకు.. అయితే పిల్లల్లో ఈ బాధ్యతారాహిత్యాలకు పెద్దలే కారణమంటున్నారు మనస్తత్వ నిపుణులు.



▸ పిల్లలనెందుకు కష్టపెట్టడం అని పనులన్నీ పెద్దలే చేస్తుంటే వాళ్లకిక అదే అలవాటైపోతుంది. అలాంటి పరిస్థితి రాకూడదంటే ముందు నుంచీ చిన్న చిన్న పనులు చేయిస్తుండాలి.

▸ చిన్నారులకు ప్రేమ పంచాల్సిందే.కానీ గారాబం కాదు.ఎక్కడి నుంచి తీసిన వస్తువులు అక్కడే పెట్టడం ఐదారేళ్ల వయసులోనే నేర్పాలి. అదొక అలవాటుగా మారితే ఇల్లు చూడముచ్చటగా ఉంటుంది. దేని కోసమూ వెతనక్కర్లేదు.

▸ దుస్తులు మడిచిపెట్టడం, ఇల్లు ఊడవటం, తుడవటం, అల్మరాలు దులపడం, భోజనాలయ్యాక బల్ల శుభ్రం చేయడం లాంటి పనులు చేయిస్తుండాలి. వీటి వల్ల చదువు నిర్లక్ష్యం చేస్తున్నావనో, అలసిపోతారనో అనుకోవడం పొరపాటు. అదీ వాళ్లకో వ్యాయామమే పైగా ఇంటి పనులన్నీ తెలిసి ఉండటం అందరికీ, అన్ని విధాలా మంచిది.

▸ పిల్లలు స్కూలుకు వెళ్తున్నప్పుడు వండిన పదార్థాలను డబ్బాల్లో సర్దుకోవడం, సీసాలో మంచి నీళ్ల పట్టుకోవడం, షూస్ లాంటి సిద్ధంగా పెట్టుకోవడం లాంటివన్నీ వాళ్లతోనే చేయించాలి. అన్నీ అమ్మానాన్నలే సమకూరుస్తుంటే వాళ్లకి బాధ్యత తెలిసిరాదు. ఇప్పుడంటే సెలవులు కాబట్టి, సైకిల్ కొనిచ్చి, రోజూ సాయంత్రాలు తొక్కమనండి. దాంతోపాటు కూరగాయలు, సరుకు కొనుక్కురావడం, వారానికోసారి వాళ్ల సైకిల్‌ని వాళ్లే తుడుచుకోవడం వంటివి చేయిస్తే ఆరోగ్యంతోపాటు బాధ్యతా అలవాటు అవుతుంది.

▸ మొక్కల పెంపకంలో ఆసక్తి కలిగించండి. రోజూ క్రమం తప్పకుండా నీళ్ల పోయడం, చుట్టూ పిచ్చి మొక్కలు మొలిస్తే తీయించడం లాంటి పనులు వాళ్లతో చేయించండి. క్రమశిక్షణతో పాటు ఒక మంచి పని చేస్తున్నామన్న సంతృప్తి సొంతమవుతుంది. ❑

# రక్తస్రావం అదుపులో ఉండేలా..



సాధారణంగా పీరియడ్స్ 28 రోజులకే అవుతుంది. ఇది మహిళలందరిలో ఒకేలా ఉండదు. శరీర తీరును బట్టి మార్పులుంటాయి. హార్మోన్ల ప్రభావం వల్ల కొంతమందిలో అధిక రక్తస్రావం. ఒళ్లునొప్పులు అధికంగా ఉంటాయి. వీటిని సహజంగా అదుపులో పెట్టొచ్చంటున్నారు నిపుణులు.

● నొప్పులను తగ్గించేందుకు హాట్‌ప్యాక్‌లను వినియోగిస్తూంటాం. హాట్‌ప్యాక్‌ను పొత్తి కడుపుపై 20 నిమిషాల పాటు జరుపుతూ మర్దనా చెయ్యాలి. బ్లీడింగ్ ఎక్కువగా అవుతుంటే రోజులో ఇలా 2,3 సార్లు చేస్తే తగ్గుతుంది.

● శరీరంలో ఐరన్ తగ్గితే కూడా అధిక రక్తస్రావం అవుతుందని అధ్యయనాల్లో తేలింది. నెలసరిలో వైద్యుల సలహాతో ఐరన్ మాత్రలను తీసుకోవచ్చు. దాంతో కొంత వరకూ బ్లీడింగ్‌ను అదుపులో ఉంచొచ్చు.

● ఓ కప్పు నీళ్లల్లో ఓ అంగుళం ముక్క దాల్చిన చెక్కను వేసి కాచుకొని తాగాలి. ఒళ్లు నొప్పులను అదుపులో ఉంచడమే కాక బ్లీడింగ్‌ని కూడా తగ్గిస్తుంది. ఆ సమయంలో వచ్చే ఇన్ఫెక్షన్లనూ నిరోధిస్తుంది.

● విటమిన్ సి అధికంగా ఉండే పండ్లను తీసుకోవాలి. అవి రోగనిరోధక శక్తిని పెంచుతూ, ఇనుముకు గ్రాహకాలుగా పని చేస్తాయి. తగినన్ని నీళ్లుతాగాలి. తేలికపాటి వ్యాయామాలు చేస్తూ, విశ్రాంతి తీసుకోవాలి. ❑

## ఆధ్యాత్మికం

# సరైన మార్గం


బుద్ధుడి కాలంలో కూడా ఇలాంటి భిక్షువులు ఉండేవారు. కొందరు సోమరుల్లా తిని కూర్చొనేవాళ్లు. ఆరామాలు వదిలి వెళ్ళేవారు కాదు. ఇంకొందరు ధర్మాన్ని త్వరత్వరగా అందరికీ చేర్చాలని అహోరాత్రులూ తిరుగుతూ శ్రమించేవారు. ఈ ఇద్దరు చేసేదీ సరైది కాదన్నాడు బుద్ధుడు. అతిగా శ్రమ పడేవాడు అనారోగ్యం పాలై , త్వరలోనే మంచం పడతాడు. పరీక్షల కాలంలో పగలూ రాత్రీ నిద్రమాని చదివేవారు కూడా అనారోగ్యం పాలవుతారు లేదా పరీక్ష హాల్లో కునుకు తీస్తూ ఉంటారు. కాబట్టి తగినంత పరిశ్రమ చెయ్యాలి. తగినంత విశ్రాంతి పాటించాలి. దీన్నే 'మధ్యే మార్గం' అంటాడు బుద్ధుడు. 'ధమ్మం' అనే రథానికి శీలం (మంచి నడవడిక) ఇక ఇరుసు అయితే. 'మధ్యమ మార్గం' అనేది ఆ రథాన్ని నడిపేపోలు (కొయ్య) లాంటిది. ఇదే విషయం మీద ఆ రోజుల్లో.. బుద్ధుడితో రాజగృహ నగరానికి చెందిన సింహుడు అనే ఒక సంగీత విద్వాంసుడు చర్చించాడు. అప్పుడు బుద్ధుడు.. సిహా ః నీవు ఈ నగరంలోనే గొప్ప వైణికుడివి. వీణను వాయిచడంలో మేటివి. నీ వీణకు ఉన్న తీగలు వదులువదులుగా ఉన్నాయనుకో. నాదం పుడుతుందా? అని అడిగాడి. భగవాన్! పుట్టదు అన్నా సింహుడు. మరి ఆ తీగలనే చాలా గట్టిగా బిగించావనుకో.. ఏమవుతుంది? అని ప్రశ్నించాడు. భగవాన్ నాదం పుడుతుంది. కానీ మీటుతూ ఉంటే తీగలు తెగిపోతాయి అని బదులిచ్చాడు. సింహా నాదం పుట్టడానికి తీగలను ఎంత వరకూ బిగించాలో అంతవరకే బిగించావనుకో. అప్పుడు అతి మధురమైన నాదం పుడుతుంది. మనకు కావలసిన రాగం పలుకుతుంది.



వీణ వీణగా ఉంటుంది అన్నాడు సింహుడు. వీణ అయినా అంతే.. మనిషైనా అంతే ఏ విషయంలోనైనా మనం ఆ చివరకో, ఈ చివరకో పోయి.. అక్కడే అంటిపెట్టుకొని ఉండకూడదు. మనం మధ్యలో.. మధ్యమ మార్గంలో ఉండాలి.అదే సరైన మార్గం అని చెప్పాడు బుద్ధుడు. బుద్ధుడి ఈ ఉపదేశం సర్వమానవాళికీ సర్వకాల సర్వావస్థలలో శిరోధార్యం. ❑

# ఏకాగ్రత ఎంతో అవసరం..

విద్యార్థులకే కాదు, ఉద్యోగినులు, గృహిణులకూ ఏకాగ్రత ముఖ్యమంటున్నారు నిపుణులు. చేసే పనిని మధ్యలోనే ఆపేయడం లేదా పూర్తిచేసిన పనిలోనూ నాణ్యత లోపించడానికి కారణం ఏకాగ్రత కొరవడటమే అని చెబుతున్నారు. దీన్ని పునరుద్ధరించుకోవడమెలాగో సూచిస్తున్నారు. ఉద్యోగినులు కెరియర్‌తోపాటు ఇంటిబాధ్యతలు, పిల్లల సంరక్షణను నిర్వర్తించాల్సి ఉంది. శారీరక అలసటతోపాటు బాధ్యతలతో తీవ్ర ఒత్తిడి, ఆందోళనకు గురవుతుంటారు. దీనివల్ల మానసికంగా అలసిపోయి ఏకాగ్రతకు దూరమవుతారు. ఒకపని చేస్తూ దాన్ని పూర్తి చేయకుండానే మరో పనిలో నిమగ్నమవడంతో ఏదీ సంపూర్ణంగా చేయలేకపోతుంటారు. ఆఫీస్ పని పూర్తిచేయడంలో ఆసక్తి తగ్గుతుంటుంది. ఇటువంటి సమస్యలకు దూరంగా ఉండాలంటే రోజూ ఎనిమిది గంటల నిద్ర తప్పనిసరి. అప్పుడే శరీరానికి మెదడుకూ ఒకేసారి పూర్తి విశ్రాంతి దొరుకుతుంది. రెండూ.. తిరిగి ఉత్తేజితమవుతాయి. పనిలో ఏకాగ్రత పెరిగి నైపుణ్యాలను ప్రదర్శించగలరు.



**దూరంగా..** సామాజిక మాధ్యమాలకు వీలైనంత దూరంగా ఉండండి. ధ్యాసంతా ఫోన్‌పైనే ఉంటే పనిపై ఆసక్తి తగ్గుతుంది. ఆఫీస్ లేదా ఇంట్లో వీలైనంత ఫోన్ వాడకాన్ని తగ్గించాలి. ఫోన్ ఫ్రీఅంటూ కొంత సమయాన్ని కేటాయించుకోవాలి. ఏకాగ్రతను మళ్లిస్తున్న సోషల్‌మీడియా వినియోగాన్ని వీలైనంత తగ్గించుకుంటే చాలు.

**పజిల్స్..** శరీరంలోని అవయవాలన్నింటికీ ఇచ్చినట్లే మెదడుకూ వ్యాయామాన్నివ్వాలి. మెదడు చురుకుగా ఉంటేనే ఏకాగ్రత పెరుగుతుంది. పజిల్స్, సుడోకు, రిడిల్స్ పూర్తిచేయండి. ఇంట్లోవాళ్ల లేదా పిల్లలతో కలిసి చేస్తే మనసంతా ఉత్సాహంతో నిండుతుంది. వాళ్లందరితో కలిసి సరదాగా గడిపినట్లుగానూ ఉంటుంది ఏకాగ్రతా పెరుగుతుంది.


**వ్యాయామం..** ఉదయం లేద సాయంత్రం అరగంటసేపు చేసే వ్యాయామంతో మెదడుకు రక్తప్రసరణ జరుగుతుంది. దోపమైన్ హార్మోన్ విడుదలై మనసు ఉత్తేజితం అవుతుంది. ఇది పనిపై ఏకాగ్రతను పెంచుతుంది. వ్యాయామంలో భాగంగానే మెడిటేషన్‌కూ స్థానమివ్వాలి. దారిమళ్లించే రకరకాల వ్యాపకాల నుంచి మనసును ధ్యానం దూరంగా ఉంచుతుంది. మానసిక ఆందోళన ఒత్తిడిని తరిమేసి, ఏకాగ్రతను అందిస్తుంది. ❑



# ఫైనల్‌కోసం కెప్టెన్ల ఫొటోషూట్

**లండన్:** ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిఫ్ ఫైనల్‌కు అంతా సిద్ధం అయింది. బుధవారం ఓవల్ వేదికగా టీమిండియా ఆస్ట్రేలియాలు ఫైనల్ ఆడుతున్నాయి. ఇరుజట్లకు చెందిన కెప్టెన్లు ఫోటో సెషన్‌లో పాల్గొన్న ఫోటోలు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. కెప్టెన్స్ ఫోటో ఈవెంట్‌లో పాల్గొన్న టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ ప్యాట్‌కమిన్స్‌లు తమతమ అభిప్రాయాలు వెల్లడించారు. ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ సూచించే గద (మేస్)తో ఆ ఇద్దరూ ఫోటోలు దిగారు. ఫైనల్ వరకూ చేరేందుకు ఎంతోశ్రమించామని ఇక మేస్‌ను అందుకోవడమే తమ లక్ష్యమని ఆసీస్‌కెప్టెన్ కమిన్స్ అన్నాడు. ఇక్కడకు రావడం సంతోషంగా ఉందని ఎన్నో విజయాలను దక్కించుకోవాల్సి వచ్చిందని, దేశీయంగానే కాకుండా విదేశీ టూర్లలోను సక్సెస్‌సాధించామని కమ్మిన్స్ అన్నాడు. గత కొన్నాళ్లనుంచి తమ బృందం అద్భుతప్రదర్శనతో ఉందని అన్నారు. టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ ఫైనల్‌పై మాట్లాడుతూ గడచిన కొన్నేళ్లనుంచి తమజట్టు నిలకడగా క్రికెట్ ఆడుతున్నట్లు చెప్పాడు. టోర్నమెంట్ చాలా టఫ్‌గా సాగిందని, రెండేళ్లనుంచి నిలకడగా ఆడటంవల్లనే ఈదశకు చేరుకున్నట్లు రోహిత్ అన్నాడు. అన్నిరంగాల్లో రాణించాలన్నారు. మూడుశాఖల్లోను బలంగా ఉన్నట్లు రోహిత్‌చెప్పాడు. ఫైనల్‌కోసం రోహిత్‌సేన కటోరంగా శ్రమిస్తోంది. ఇరుజట్లకు ఓవల్ తటస్థ వేదిక అవుతోంది. రెండు జట్లకు సొంత అభిమానులు మద్దతులేదు. అయినా ఎక్కడ ఆడినా తమకు కొంత మద్దతుంటుందని రోమిత్ అన్నాడు. న్యూట్రల్ వేదికలపై ఆడటం తమకు అలవాటే అని అన్నాడు. ఆస్ట్రేలియా ఇప్పటివరకూ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ గెలవలేదని ట్రోఫీ సొంతంచేసుకుంటామన్న నమ్మకం ఉందని కెప్టెన్ కమిన్స్ తెలిపాడు.

# ప్లేయర్ ఆఫ్‌ది మంత్‌కు ఐసిసి నామినీలు




**దుబాయి:** అంతర్జాతీయ క్రికెట్ మండలి మేనెలకు గాను ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డు నామినీల వివరాలను ప్రకటించింది. గడచిన నెలలో వన్డేల్లోప్రదర్శన ఆధారంగానామినీస్ ఎంపిక జరిగి నట్లు ఐసిసి వెల్లడించింది. పురుషులతోపాటు మహిళల క్రికెట్‌నుంచి చెరోముగ్గురిపేర్లను ఐసిసి ప్రకటించింది. పురుషుల విభాగంలో పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్, బంగ్లాదేశ్ క్రికెటర్ నజ్ముల్ హొస్సేన్‌షాంటో, ఐర్లాండ్ ప్లేయర్ హ్యారీ టెక్టార్ రేసులో ఉన్నారు. మహిలల కేటగిరీనుంచి శ్రీలంక ప్లేయర్స్ చమారి ఆటపట్టు, హర్షిత మాధవి, థాయిలాండ్‌క్రికెటర్ థిపోట్చా పుత్తవాంగ్‌నామినీస్‌గా ఉన్నారు. స్వతంత్ర ఐసిసి అకాడమీతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు ఓట్లువేసి విజేతలనునిర్ణయిస్తారు. వచ్చేవారం విజేతలను ఐసిసి ప్రకటిస్తుంది. బాబర్ ఆజమ్ న్యూజిలాండ్‌తో ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో 3,4,5,వన్డేల్లో వరుసగా 54,107, 117 పరుగులుచేసాడు. నజ్ముల్ షాంటో ఐర్లాండక్షతో మూడు మ్యాచ్‌ల వన్డేల సిరీస్‌లో 44,117, 35 పరుగులుచొప్పున చేసాడు. హ్యారీ టెక్టార్ బంగ్లాదేశ్‌లోమూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో 21,140, 45పరుగుల రికార్డుసాధించాడు.

# డబ్ల్యుటిసి ఫైనల్‌కు ఆ నలుగురే కీలకం!




**లండన్:** ప్రతిష్టాత్మక ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్ మరో 24 గంటల్లో ప్రారంభం కానుంది. ఓవల్‌మైదానంలో ఈబ్లాక్‌బస్టర్‌మ్యాచ్‌కు తెరలేస్తోంది. మేటిజట్లు అయిన ఆస్ట్రేలియా, భారత్ అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధం అవుతున్నాయి. పదేళ్లుగా ఐసిసి టైటిల్‌కోఒసం నిరీక్షిస్తున్న టీమిండియాకు ఇదొక మంచి ఛాన్స్. ఈమెగా ఫైనల్‌లో ఆసీస్‌ను ఓడించడం భారత్‌కు అంత సులువేమీ కాదని క్రికెట్ పండితుల అంచనా. భీకరమైన పేస్‌దళం, అనుకూలించే స్థితులు, ఇవే ఆసీస్‌ను ఫేవరేట్‌గా నిలబెడుతున్నాయి. అందువల్లనే రోహిత్‌కు ఈమ్యాచ్ కఠిన పరీక్షే. ఈమ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించాలంటే నలుగురు ఆటగాళ్ల సత్తాచాటాలి. ఈ నలుగురు చెలరేగితే టీమిండియా విజయం సులువే అవుతుంది. వారిలో మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ చెలరేగితే ఆసీస్‌కు కష్టాలే. భారత్‌జట్టు బ్యాటింగ్‌కు కోహ్లీ బ్యాక్‌బోన్. ఆతడు సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. ఐపిఎల్‌లో రెండుసెంచరీలుచేసాడు. ఆస్ట్రేలియాతోజరిగిన బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలోను విరాట్‌ప్రదర్శన మెరుగుపడింది. నాలుగు మ్యాచ్‌ల్లో 297 పరుగులుచేసాడు. ఆసీస్‌పై కోహ్లీకి మంచి రికార్డు ఉంది. ఇంగ్లండ్ గడ్డపై ఆడిన అనుభవం కూడా ఉంది. ఈ మ్యాచ్‌లోకోహ్లీ మూడంకెల స్కోరు అందుకుంటే టీమిండియా విజేత అవుతుంది. ఇక కెప్టెన్ రోహిత్‌శర్మ మరింతగా రాణించాలి. కొత్తబంతిని ఎదుర్కొనకే రోహిత్‌క్రీజులో నిలిచి శుభారంభం ఇస్తే ఇతర బ్యాటర్లకు సులువవుతుంది. ఐపిఎల్‌లో రాణింపులేని రోహిత్ గవాస్కర్‌ట్రోఫీలో 242 పరుగులుచేసాడు. ఓవల్‌మైదానంలో ఆతడికి ఒక సెంచరీకూడా ఉంది. అదేజోరు కొనసాగించాలి. ఇక టీమిండియా ప్రధానపేసర్ మహ్మద్‌షమీ సత్తా చూపించాలి. ఓవల్‌పిచ్ పేస్‌కు అనుకూలంగా ఉంటుంది. షమీ చెలరేగితే ఆసీస్‌కు కష్టాలు తప్పవు. ఇంగ్లండ్‌లో షమీకి మంచి రికార్డు ఉంది. 13 మ్యాచ్లల్లో ఆతడు 38 వికెట్లుతీసాడు. ఇక రవీంద్రజడేజా రాణించడంపై టీమిండియా ఛాన్స్‌లు ఆధారపడి ఉన్నాయి. ఐపిఎల్‌లో సంచలనప్రదర్శనతో చెన్నై ఛాంపియన్‌గా నిలవడంలో కీలకపాత్రపోషించిన జడేజా అదేజోరు డబ్ల్యుటిసి ఫైనల్‌లో కొనసాగించాలి. లోయరార్డర్ బ్యాట్‌తో, ఇటు బౌలింగ్‌లోనూ సత్తాచాటాలి. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో జడేజా 22 వికెట్లతో సత్తాచూపించాడు.

# ఫ్రెంచ్‌ఓపెన్‌లో సెమీస్‌కు సబలెంక



**ప్యారిస్:** ఫ్రెంచ్ ఓపెన్ 2023 టోర్నీలో బెలారస్ టెన్నిస్ స్టార్‌ప్రపంచ రెండో ర్యాంకర్ ఎరీనా సబలెంక జోరుతో ఉంది. అద్భుత ప్రదర్శనతో సబలెంక సెమీఫైనల్‌కు వెళ్లింది. మంగళవారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్‌లో రెండోసీడ్ సబలెంక 6:4, 6:4 తేడాతో ఉక్రెయిన్‌స్టార్ స్విటోలినాను ఓడించింది. మెరుగైన ఆటతీరుతో చెలరేగిన సబలెంక వరుస సెట్లలో విజయం సాధించి స్విటోలినాను మట్టికరిపించింది. సబలెంక పూర్తి ఆధిపత్యం చెలాయించడంతో స్విటోలినా కనీస పోటీ ఇవ్వలేకపోయింది. ముందురోజు అర్ధరాత్రి జరిగిన ప్రీక్వార్టర్స్‌లో రెండోసీడ్ ఎరీనా సబలెంక 7:6, 7:5, 6:4తో అమెరికా సీడెడ్‌క్రీడాకారిణిస్లోణ్ స్టీఫెన్స్‌ను ఓడించింది. అలాగే మహిళల సింగిల్స్ నాలుగో రౌండ్‌లో ఆమె 6:3, 6:1తో అమెరికాకు చెందిన పెరాను చిత్తుచేసింది. ఆరోసీడ్ కోకోగాఫ్ అమెరికా క్రీడాకారిణి కూడా క్వార్టర్స్‌లో చోటుసాధించింది. నాలుగో రౌండ్‌లో ఆమె 7:5, 6:2తో ష్మిడ్లోవా(స్లోవేకియా)పై విజయంసాధించింది. పురుషుల సింగిల్స్‌లో నాలుగోసీడ్ నార్వేకు చెందిన రూడ్ క్వార్టర్స్‌లోకి వచ్చాడు. నాలుగో రౌండ్‌లో ఆతడు 7:6,7:3, 7:5, 7:5తో చిలీకి చెందిన జారీని ఓడించాడు. మ్యాచ్‌లో పది ఏస్‌లు సంధించిన రూడ్ 30 విన్నర్లుకొట్టాడు. జారీ గట్టిపోటీ ఇచ్చినా 678 అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకున్నాడు. ఆరోసీడ్ డెన్మార్క్ ఆటగాడు సీడ్‌రూన్‌కూడా తది ఎనిమిదిలో చోటు దక్కించుకున్నాడు. హోరాహోరీ మ్యాచ్‌లో ఆతడు 7:6, 7:3, 3:6, 6:4, 7:6, 10:6తో అర్జెంటీనాకు చెందిన సెరుండోలో ను ఓడించాడు. మరోప్రీక్వార్టర్స్‌లో ఐదో సీడ్ గ్రీస్ కు చెందిన సీడ్ సిట్సిపాస్ 7:5, 6:3, 6:0తో ఆస్ట్రియాకు చెందిన ఆఫ్నర్‌ను మట్టికరిపించాడు.

# రోహిత్‌శర్మ కుడివేలికి గాయం

## అయినా మ్యాచ్‌కు వస్తాడని అంచనా

**లండన్:** డబ్ల్యుటిసి ఫైనల్‌మ్యాచ్‌కు ముందే టీమిండియాకు షాక్ తగిలింది. టీమ్‌కెప్టెన్ రోహిత్‌శర్మ వేలికి గాయం అయింది. నెట్స్‌లో రోహిత్ బ్యాటింగ్‌ప్రాక్టీస్‌చేస్తుండగా ఆతని ఎడమచేతి బొటనవేలికి గాయమైనట్లు సమాచారం. బౌలర్‌వేసిన బంతి బలంగా తాకడంతో రోహిత్ నొప్పితో విలవిల్లాడినట్లు తెలుస్తోంది. రోహిత్ తన బొటనవేలికి టేపు చుట్టుకుంటున్న ఫోటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. గాయం వార్తలకు ఇవి బలంచేకూరుస్తున్నాయి. ఈ గాయంతో హిట్‌మ్యాన్ ప్రాక్టీస్‌నుంచి తప్పుకుని విశ్రాంతి తీసకున్నట్లు తెలుస్తోంది. చకీలకఫైనల్‌మ్యాచ్‌కు ముందు రోహిత్‌శర్మ గాయపడినట్లు వస్తున్న వార్తలపై అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. అయితే రోహిత్ గాయం అంత పెద్దదేమీ కాదని మ్యాచ్‌లో పాల్గొంటాడని సిబ్బంది చెప్పారు. బ్యాటర్‌గానే కాకుండా కెప్టెన్‌గా రోహిత్ అవసరం జట్టుకు ఎంతో ఉంది. ఈ ఫైనల్‌కు ఆతడుదూరం అయితే టీమ్ మొత్తం బలహీనంగా మారుతుందని అంచనా. అయితే తుది జట్టు ఎంపికపై బుధవారమే నిర్ణయం తీసుకుంటామని, ఆటగాళ్లందరినీ సిద్ధంగా ఉండాలని చెప్పామని కెప్టెన్ రోహిత్‌శర్మ తెలిపాడు. తన సారథ్యంలో టీమిండియాకు రెండుమూడు ఐసిసి ట్రోఫీలు అందించాలని ఉందని రోహిత్‌శర్మ తెలిపాడు. ఆదిశగానే తాను జట్టును నడిపించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పాడు.

# ఫుట్‌బాలర్ వినియస్‌పై జాతివివక్ష ప్రదర్శనలు

## ఏడుగురు నిరసనకారులకు భారీ జరిమానా



**రియోడిజెనీరో:** బ్రెజిల్‌స్టార్ రియల్‌మాడ్రిడ్ ఫుట్‌బాలర్ వినియస్ జూనియర్‌కు ఫ్యాన్స్‌నుంచి చేదు అనుభవం ఎదురైంది. స్పానిష్ లీగ్‌లోభాగంగా గతనెల 21న జరిగిన మ్యాచ్‌లో వినిషియస్‌కు వ్యతిరేకంగా కొందరు దిష్టిబొమ్మను దగ్ధంచేయడంతోపాటు గోబాక్‌టు యువర్ కంట్రీ అంటూ నినాదాలుచేసారు. ఈసంఘటనపై స్పెయిన్ యాంటి వయలెన్స్ కమిషన్ సీరియస్ అయింది. లైవ్‌మ్యాచ్‌సమయంలో ఒక సాకర్‌ప్లేయర్‌పై జాతివిక్ష వ్యాఖ్యలుచేయడంతోపాటు దిష్టిబొమ్మ దహనంచేసినందుకు 60,001 యూరోలు అంటే భారత కరెన్సీలో సుమారు ఐదు లక్షలజరిమానా, రెండేళ్ల నిషేధం విధించింది. నల్లజాతీయుడైన జూనియర్‌కు ఈ వివక్ష కొత్తేమీకాదు. ఐదేళ్లక్రితం బ్రెజిల్‌నుంచి స్పెయిన్‌కు వచ్చినప్పటినుంచి జాతివిక్షను ఎదుర్కొంటున్నాడు. జనవరిలో రియల్‌మాడ్రిడ్, అట్లెటికో మాడ్రిడ్‌మధ్య మ్యాచ్లఓనూ జూనియర్ వివక్షకు గురయ్యాడు. స్పానిష్ క్లబ్ వెలెన్సియా నినాదాలుచేసిన ముగ్గురు అభిమానులకు జరిమానా విధించారు. ఒకేడాదిస్టేడియంలోకి అడుగుపెట్టకుండా నిషేధించింది.

# లక్ష కోట్ల డాలర్లకు ఇంటర్నెట్ ఆర్థిక వ్యవస్థ

**న్యూఢిల్లీ, జూన్ 6:** భారత ఇంటర్నెట్ ఆర్థిక వ్యవస్థ ఆరు రెట్ల వృద్ధితో 2023 నాటికి ఒక లక్ష కోట్ల డాలర్లకు చేరుకుంటుందని గూగుల్, టెమాసెక్, బైన్ అండ్ కంపెనీ సంయుక్త నివేదిక మంగళవారం ప్రకటనలో తెలిపింది. ప్రధానంగా ఇ-కామర్స్ రంగం మద్దతుతో ఇంటర్నెట్ ఆర్థిక వ్యవస్థ వేగవంతమైన వృద్ధిని సాధిస్తుందని నివేదిక అభిప్రాయపడింది. 2022 నాటికి దేశ ఇంటర్నెట్ ఆర్థిక వ్యవస్థ 155-175 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇంటర్నెట్ వృద్ధి హై-స్పీడ్ ఇంటర్నెట్ యాక్సెస్, పెరిగిన ఆన్‌లైన్ షాపింగ్, డిజిటల్ కంటెంట్ వినియోగం ద్వారా వేగవంతం అయ్యేందుకు అవకాశం ఉందని నివేదిక అంచనా వేస్తున్నట్లు గూగుల్ ఇండియా కంట్రీ మేనేజర్, వైస్ ప్రెసిడెంట్ సంజయ్ గుప్తా అన్నారు. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా చాలా వరకు కొనుగోళ్లు డిజిటల్‌గానే జరుగుతాయి. స్టార్టప్‌లు డిజిటల్ వినియోగాన్ని మరింత పెంచనున్నాయి. కరోనా మహమ్మారి తర్వాత చిన్న, మధ్య తరహా వ్యాపారాలు, పెద్ద సంస్థలు పోటీ పడి మరీ డిజిటల్ టెక్నాలజీని వినియోగించడం ప్రారంభించాయని సంజయ్ గుప్తా తెలిపారు.



నివేదిక ప్రకారం 2022 నాటికి రిటైల్ ఇ-కామర్స్ వ్యాపారం రూ.5.37 లక్షల కోట్ల నుంచి 2030 నాటికి రూ.31.4 లక్షల కోట్లతో 5-6 రెట్లు పెరగనుంది. బి2బి ఇ-కామర్స్ 14 రెట్ల వృద్ధితో రూ.8.8 లక్షల కోట్లకు, సాఫ్ట్‌వేర్ సేవల విభాగం 5-6 రెట్లు పెరిగి రూ.5.37 లక్షల కోట్లకు చేరుకుంటాయని పేర్కొంది.

# న్యూయార్క్ కోర్టుకు స్టార్టప్ బైజూస్

**వాషింగ్టన్, జూన్ 6:** దేశంలోనే అతిపెద్ద ఎడ్‌టెక్ స్టార్టప్ బైజూస్ చట్టపరమైన చిక్కుల్లో చిక్కుకుంది. 1.2 బిలియన్ డాలర్ల టర్మ్ లోన్ బి విషయంలో అమెరికాలోని న్యూయార్క్ కోర్టును ఆశ్రయించింది. రెడ్‌వుడ్ నేతృత్వంలోని రుణదాతలు ఉపయోగించిన దోపిడీ వ్యూహాలను వ్యతిరేకిస్తూ బైజూస్ తాజా చర్యలకు ఉపక్రమించినట్లు బైజూస్ వెల్లడించింది. రుణదాతలు చట్ట విరుద్ధంగా తమ ఖాతాను వేగవంతం చేసినట్లు స్టార్టప్ ఆరోపిస్తోంది. ఈ చర్యల ద్వారా బైజూస్ యాజమాన్యంలోని బైజూస్ ఆల్ఫాను స్వాధీనపరచుకుని తమ సొంత వ్యక్తులను నియమించుకోవాలని కుట్ర చేసినట్లు బైజూస్ పేర్కొంది. ఈ క్రమంలో డెలావేర్‌లో బైజూస్‌కి వ్యతిరేకంగా టిఎల్‌బి రుణదాతలు వ్యాజ్యాన్ని ప్రారంభించారు. అయితే డెలావేర్ ప్రొసీడింగ్స్‌లో రుణదాతలు విజయవంతం కాలేకపోయారు. బైజూస్ ఒప్పంద హక్కులను హరించడానికి ప్రయత్నించారు. టిఎల్‌బి రుణదాతలతో పాటు రెడ్‌వుడ్‌పై బైజూస్ తన మనోవేదనలను కలిగి ఉంది. టిఎల్‌బిలో తన వాటాను స్థిరంగా పెంచుకుంటూ వచ్చిన రెడ్‌వుడ్ పరిస్థితి నుంచి లాభం పొందాలనే లక్ష్యంతో ఉందని స్టార్టప్ చెబుతోంది. రెడ్‌వుడ్ ఎంటిటీలను అనర్హులుగా ప్రకటిస్తూ నోటీసు జారీ చేసినట్లు బైజూస్ పేర్కొంది. ఇది టిఎల్‌బి కింద వారికి ఇష్టమైన హక్కులను వినియోగించడాన్ని పరిమితం చేస్తుంది. ఇదే క్రమంలో బైజూస్ తన టర్మ్ లోన్ బికి వడ్డీ మొత్తంతో సహా తదుపరి చెల్లింపులను నిలిపివేసింది. కొనసాగుతున్న చట్టపరమైన చర్యలు రుణం వివాదాస్పదంగా మారిందని పేర్కొంది.




# డిజిసిఎ అనుమతి కోరిన గోఫస్ట్ ఎయిర్‌వేస్

**న్యూఢిల్లీ, జూన్ 6:** ఆర్థిక ఇబ్బందులతో సేవలను అకస్మాత్తుగా నిలిపివేసిన గోఫస్ట్ తన కార్యకలాపాలను తిరిగి ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో ఇప్పటికే కంపెనీకి ఎన్‌సిఎల్‌టిలో సానుకూలంగా తీర్పు వచ్చింది. రానున్న ఐదు నెలల పాటు అంటే నవంబరు వరకు కార్యకలాపాలను పునరుద్ధరించడానికి వాడియా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్‌లైన్ గో ఫస్ట్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్‌కు వెల్లడించింది. 22 విమానాలతో సేవలను పునఃప్రారంభించేందుకు తమను అనుమతించాలని కోరింది. మిలిటరీ చార్టర్ విమానాలు, వాణిజ్య విమానాలతో కార్యకలాపాలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం కంపెనీ వద్ద 340 మంది పైలట్లు, 680 మంది క్యాబిన్ సిబ్బంది, 530 మంది ఇంజినీర్లు ఉన్నట్లు డిజిసిఎకి తెలిపింది. కంపెనీ రోజువారీ కార్యకలాపాలను నిర్వహించడానికి రూ.12 కోట్లు అవసరమని, ఏప్రిల్ చివరి వారంలో ఎయిర్‌లైన్‌లో రూ.250 కోట్లు పెట్టుబడి పెట్టామని ఎయిర్‌లైన్ తన వ్యాపార ప్రణాళికలో పేర్కొంది. గత నెలలో దివాలా కోసం దాఖలు చేసిన సంస్థ కార్యకలాపాలను తిరిగి ప్రారంభించేందుకు రూ.200 కోట్లు అవసరమని పేర్కొంది. కేంద్రం అందించే ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ కింద రూ.400 కోట్ల నిధులు, అన్‌డ్రాడ్ క్రెడిట్‌కు యాక్సెస్ ఉందని గో ఫస్ట్ తెలిపింది. గోఫస్ట్ కూడా 200 కోట్ల రూపాయలు మధ్యంతర నిధులను ఏర్పాటు చేసేందుకు రుణదాతలతో చర్చలు జరుపుతోంది. తాజాగా సమీకరిస్తున్న నిధులను కంపెనీ ఏప్రిల్, మే నెల జీతాల చెల్లింపులకు, వెండార్ పేమెంట్స్ చేసేందుకు ఉపయోగించాలని చూస్తోంది. ఫ్లయింగ్ కార్యకలాపాలు ప్రారంభమైన తర్వాత స్థిరమైన నగదు ప్రవాహం ఉంటుందని సీనియర్ గోఫస్ట్ ఎగ్జిక్యూటివ్ వెల్లడించింది.




# ఆర్‌బిఐ ద్రవ్యపరపతి సమీక్ష షురూ

**న్యూఢిల్లీ, జూన్ 6:** రిజర్వ్ బ్యాంకు ప్రతి రెండు నెలలకు ఒకసారి ద్రవ్యపరపతి సమావేశాన్ని నిర్వహిస్తుంది. ఈ క్రమంలో జూన్ 6 నుంచి మూడు రోజుల పాటు సమావేశం జరుగుతోంది. అయితే రేట్లపై కీలక ప్రకటన మాత్రం చివరి రోజున ఉంటుంది. నిపుణుల అంచనా ప్రకారం రేట్లపై రిజర్వ్ బ్యాంకు ఈ సారి యథాతథ స్థితిని కొనసాగించవచ్చని తెలుస్తోంది. ఇలాంటి నిర్ణయం ద్వారా ఆర్‌బిఐ ద్రవ్యోల్బణంపై ప్రధానంగా దృష్టి కొనసాగుతున్నట్లు చెప్పుకోవచ్చు. రేట్ల తగ్గింపుకు మరింత కాలం ప్రజలు వేచి ఉండాల్సి ఉంటుందని తెలుస్తోంది. ఒకవేళ రిజర్వ్ బ్యాంకు తన ఎంపిసి సమావేశంలో వడ్డీరేట్లను పెంచకుండా ఇప్పుడు ఉన్న స్థితిని కొనసాగిస్తే హోమ్ లోన్స్, కార్ లోన్స్, పర్సనల్ లోన్స్ వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పులు ఉండకపోవచ్చని తెలుస్తోంది. ఇప్పటికే పెరిగిన ఇఎంఐల భారంతో సతమతమవుతున్న అనేక మంది రుణగ్రహీతలకు ఇది కచ్చితంగా పెద్ద ఉపశమనాన్ని అందించే అంశంగా చెప్పుకోవచ్చు. దేశ జిడిపి గణాంకాలు, జిఎస్‌టి వసూళ్లు, తయారీ రంగం పుంజుకోవడం, ద్రవ్యోల్బణం తరుగుదల వంటి కీలక అంశాలను రిజర్వ్‌బ్యాంకు సభ్యులు మంగళవారం నుంచి ప్రారంభయ్యే సమావేశాల్లో ఎంత మేరకు పరిగణనలోకి తీసుకుంటారనే దానిపై మార్కెట్లుఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.



# వాణిజ్యం


# ఆదిత్య బిర్లా నుంచి 'నవల జ్యుయెల్స్'!

**న్యూఢిల్లీ, జూన్ 6:** ఇండియాలో బంగారం అంటే ఇష్టం లేనివారు ఉండరు. అందుకే గోల్డ్ వ్యాపారంలోకి చిన్న వ్యాపారుల నుంచి పెద్ద వ్యాపార దిగ్గజాల వరకు అనేక సంస్థలు అడుగుపెట్టాయి. ఈ క్రమంలో తాజాగా ఆదిత్య బిర్లా గ్రూప్ కూడా బ్రాండెడ్ జ్యుయెల్లరీ రిటైల్ వ్యాపారంలోకి ప్రవేశిస్తోంది. ఇందుకోసం బిర్లాలు దాదాపు రూ.5వేల కోట్లను పెట్టుబడిగా పెట్టనున్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా ఇందుకోసం ప్రత్యేక రిటైల్ స్టోర్లను ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. ఇప్పటికే టాటాలు, అంబానీలు పసిడి వ్యాపారంలోకి ప్రవేశించిన సంగతి విదితమే. ఇందుకోసం కంపెనీ 'నవల జ్యుయెల్స్' పేరుతో కొత్త వ్యాపారాన్ని ప్రారంభిస్తోంది. ప్రత్యేకమైన డిజైన్-లీడ్, బెస్పోక్, అధిక-నాణ్యత ఆభరణాలు, బలమైన ప్రాంతీయ టచ్ ద్వారా కస్టమర్ అనుభవాన్ని మార్చడమే ఈ వెంచర్ లక్ష్యమని కంపెనీ స్పష్టం చేసింది. తాము చేస్తున్న ఈ ప్రయత్నం వ్యూహాత్మక పోర్ట్‌ఫోలియో ఎంపికలో భాగమని ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార్ మంగళం బిర్లా వెల్లడించారు. ఇది కొత్త గ్రోత్ ఇంజిన్‌లలోకి ప్రవేశించడానికి, తమ ఉనికిని విస్తరించడానికి దోహద పడుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికే ఈ వ్యాపార విభాగంలో టాటా గ్రూప్ తనిష్క్, అంబానీలు రిలయన్స్ జ్యుయెల్లర్స్ పేరుతో తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. భారతదేశంలో ఆభరణాల మార్కెట్ 2025నాటికి సుమారు 90 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేయబడింది. అలాగే రత్నాలు, ఆభరణాల మార్కెట్‌దేశ జిడిపికి దాదాపు 7శాతం కాంట్రిబ్యూచ్‌చేస్తోంది. ప్రస్తుతం బిర్లా గ్రూప్ లోహాల నుంచి ఫ్యాషన్ రిటైల్ వరకు అనేక రంగాల్లో వ్యాపారాలను నిర్వహిస్తోంది.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 6:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం స్తబ్దుగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు ఇంట్రాడేలో భారీనష్టాలతో కనిష్టాలను నమోదు చేశాయి. చివరి అరగంటలో కొనుగోళ్ల అండ లభించినప్పటికీ, బలమైన లాభాలను మాత్రం నమోదుచేయలేకపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. చివరికి సెన్సెక్స్ 5.41 పాయింట్ల పెరిగి 62,792.88 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 5.15 పాయింట్ల లాభపడి 18,599.00పాయింట్ల వద్ద నిలిచింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంకు, మారుతి సుజుకి, బజాజ్‌ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రాఅండ్ మహీంద్రా, టైటాన్ కంపెనీ, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, టిసిఎస్, భారతీఎయిర్‌టెల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఐసిఐసిఐ బ్యాంకు, నెస్లే ఇండియా, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇకియో లైటింగ్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ ప్రక్రియ మంగళవారం ప్రారంభమైంది. ఇష్యూలో ఉన్న షేర్లన్నీ తొలిరోజే పూర్తిగా సబ్‌స్క్రైబ్ అయ్యాయి. మధ్యాహ్నం 3గంటల సమయానికి రిటైల్ పోర్షన్‌లో 1.2రెట్లస్పందన లభించింది. శ్యామ్ మెటాలిక్స్ మేనెల విక్రయాలు 45 శాతం పుంజుకున్నాయి. దీంతో కంపెనీ షేరు ధర 5.89 శాతం పెరిగింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.